


మా కలం - సామాన్యుడి బలం

# నంది పత్రిక

జాతీయ తెలుగు దిన పత్రిక

RNI-APTEL/2023/88162

GSTIN 37AMRPM5719R1ZX


## మహబూబాబాద్ ఘటనలో చికిత్స పొందుతూ ప్రియుడి మృతి



వివాహానికి ఒప్పుకోలేదనే కోపంతో మహబూబాబాద్ జిల్లా కేంద్రం ప్రగతినగర్‌లో ఓ మహిళపై పెట్రోల్ పోసి తానూ నిప్పంటించుకున్న ఘటనలో తీవ్రంగా గాయపడిన కుంట అంజయ్య (45) చికిత్స పొందుతూ మృతి చెందాడు. ప్రగతినగర్ కాలనీలోని ఓ అద్దె ఇంట్లో పాల దుకాణం నిర్వహిస్తున్న అంజయ్యకు అదే కాలనీలో కూరగాయల వ్యాపారం చేసుకుంటున్న బానోతు సంధ్యకు వివాహేతర 2లో


ఎడిటర్: మహేష్ యాదవ్ | తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి : 4 | సంచిక : 50 | గురువారం 19 - 02 -2026 | పేజీలు : 12 | వెల-3


## క్రైస్తవ సోదరులకు శుభాకాంక్షలు తెలిపిన నారా లోకేశ్



క్రైస్తవ సోదర సోదరీమణులకు మంత్రి నారా లోకేశ్ లెంట్ శుభాకాంక్షలు

40 రోజుల ఉపవాస ప్రార్థనల పవిత్ర కాలాన్ని పురస్కరించుకుని సందేశం

యేసు త్యాగాన్ని స్మరించుకునే ఈ కాలం విశ్వాసం, కరుణ నింపాలని ఆకాంక్ష

సామాజిక మాధ్యమాల్లో లోకేశ్ సందేశానికి మంచి స్పందన 2లో





## విశాఖ తీరంలో ఇంటర్నేషనల్ ఫ్లీట్ రివ్యూ

ఐఎన్ఎస్ సుమేధపై ప్రయాణించిన రాష్ట్రపతి ముర్ముతో పాటు పాల్గొన్న గవర్నర్, సిఎం, డిప్యూటి సిఎం 2లో

దేశ తీర ప్రాంత ప్రయోజనాలు కాపాడటంలో నేవీది కీలకపాత్ర అని భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము తెలిపారు. సముద్ర వాణిజ్యంలో సైతం నేవీ సుస్థిరత తీసుకొచ్చిందని పేర్కొన్నారు. విశాఖపట్నం తీరం వేదికగా జరుగుతున్న ఇంటర్నేషనల్ ఫ్లీట్ రివ్యూ (ఐఎఫ్ఆర్) బుధవారం ప్రారంభమయ్యాయి. బుధవారం ఈ కార్యక్రమంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రపతి ముర్ముతోపాటు ఏపీ గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్, సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పాల్గొని.. ఐఎన్ఎస్ సుమేధపై ప్రయాణించారు. నేవీ సిబ్బంది నుంచి రాష్ట్రపతి గౌరవ వందనం

# కల్తీ నెయ్యి అంశంపై చర్చకు సిద్ధం..

### ఆధారాలు ఉంటే అసెంబ్లీలో చర్చకు రండి: అనిత

రసాయనాలతో నెయ్యి తయారు చేశారని సిట్ రిపోర్ట్ ఇచ్చిందన్న అనిత

పింక్ డైమండ్ పేరుతో గతంలో సభా సమయం వృథా చేశారని మండిపాటు

సాక్షిలో రాసే విషయాలనే వైసీపీ నేతలు మాట్లాడుతుంటారని ఎద్దేవా 2లో



తిరుమల లడ్డూలోని కల్తీ నెయ్యి వ్యవహారంపై సభలో చర్చించాలని వైసీపీ పట్టుబడుతున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో హోం మంత్రి అనిత మాట్లాడుతూ

## అంబటి రాంబాబుకు బెయిల్..



సంక్రాంతి లక్కీడ్రా కేసు బెయిల్ రావడంతో జైలు నుంచి విడుదల కానున్న అంబటి

జనవరి 31 నుంచి జైల్లో ఉన్న వైసీపీ మాజీ మంత్రి 2లో

## నగరంలో పారిశుద్ధ్యానికి పెద్దపీట

పటిష్ఠంగా చెత్తసేకరణ పనులు

ప్లాస్టిక్ వ్యర్థాల నియంత్రణకు చర్యలు 2లో

అధికారులతో సమీక్షించిన సిఎస్ రామకృష్ణారావు

గ్రేటర్ హైదరాబాద్, సైబరాబాద్, మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ల పరిధిలో పరిశుభ్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణా రావు అధికారులను ఆదేశించారు.





# ఉపాధిలో ఏపీ టాప్

ఆరేళ్ల తర్వాత మెటీరియల్ పనుల్లో మొదటి స్థానం

ఇప్పటి వరకు రూ.1,884 కోట్ల బిల్లులు అప్‌లోడ్

ఇప్పటికే రాష్ట్రీయ గ్రామ స్వరాజ్ అభియాన్‌లో నం.1.. ఢిల్లీలో తిరిగి పుంజుకుంటున్న రాష్ట్ర ప్రతిష్ఠ

ఉపాధి పథకాన్ని భ్రష్టు పట్టించిన వైసీపీ ప్రభుత్వం.. దొంగ మస్టర్లు, నిధుల దుర్వినియోగంతో తలవంపులు

ఉపాధి హామీ పథకం మెటీరియల్ నిధుల పనుల్లో ఏపీ టాప్‌లో నిలిచింది. ఆరేళ్ల తర్వాత జాతీయ స్థాయిలో రాష్ట్ర ప్రతిష్ఠ మళ్లీ పుంజుకుంది. గత టీడీపీ ప్రభుత్వంలో ఉపాధి పథకానికి సంబంధించి అన్నీ విభాగాల్లోనూ రాష్ట్రమే ముందుండేది. జగన్ సర్కారు వచ్చిన తర్వాత ఈ పథకాన్ని భ్రష్టు పట్టించారు. దొంగ మస్టర్లుకు అవకాశం ఇవ్వడం, పనులు చేయకుండానే వైసీపీ కార్యకర్తలు మెటీరియల్ నిధులు పంచుకోవడం తదితరాలతో ఢిల్లీలో రాష్ట్ర ప్రతిష్ఠ మసకబారింది. కేంద్ర అధికారులు వీడియో కాన్ఫరెన్స్ నిర్వహిస్తే ఇక్కడి అధికారులు సమాధానం చెప్పలేని దుస్థితి ఉండేది. ఒక దశలో రాష్ట్రానికి ఉపాధి పనిదినాలు నిలిపేశారు. ఏ నిధులు విడుదల చేయాలన్నా అనేక తనిఖీలు నిర్వహించి మంజూరు చేసేవారు. అయితే కూటమి సర్కారు వచ్చిన తర్వాత సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ప్రోత్సాహంతో పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి శశిభూషణ్‌కుమార్, కమిషనర్ కృష్ణతేజ గ్రామీణాభివృద్ధి, పీఆర్ శాఖలకు పూర్వ వైభవం తీసుకొచ్చేందుకు కృషి చేశారు. 2లో



# ఆ ఒక్కటీ ఎవరికి?

### తెలంగాణలో 2 రాజ్యసభ ఖాళీలు జీవన్ రెడ్డితో పాటు పోటీలో ఉన్నది వీరే!

వేం నరేందర్ రెడ్డి

సుదర్శన్ రెడ్డి: 2లో

జీవన్ రెడ్డి:

మధుయాష్కి గౌడ్:

కె. కేశవరావు (కేకే):

వి. హనుమంతరావు

తెలంగాణలో ఖాళీ అవుతున్న రెండు రాజ్యసభ స్థానాల భర్తీ ప్రక్రియ అధికార కాంగ్రెస్ పార్టీలో సెగలు పుట్టిస్తోంది. పార్టీలో ఏ పదవిలో లేకుండా ఉన్న సీనియర్ నాయకుల కళ్లన్నీ రాజ్యసభ సీటు మీదనే. ముఖ్యంగా వాటిలో ఒకదానిని జాతీయ నాయకత్వానికి కేటాయించడం ఖాయం కాగా, మిగిలిన స్థానం కోసం రాష్ట్ర స్థాయి నేతల మధ్య తీవ్రమైన పోటీ నెలకొంది. గాంధీ భవన్ వర్గాల్లో వినిపిస్తున్న సమాచారం ప్రకారం, ఈ రేసులో ఆశావహుల జాబితా చాంతాడంత

## 360 డిగ్రీస్ స్కానింగ్!



ప్రజాప్రతినిధులు, అధికారులతో సీఎం వరుస సమీక్షలు

జిల్లా ఎమ్మెల్యేలు, ఇన్‌చార్జి మంత్రి, కలెక్టర్, ఎస్పీతో భేటీలు

రోజూ అసెంబ్లీ అనంతరం క్యాంపు కార్యాలయంలో నిర్వహణ 2లో

సమస్యలపై చర్చ... అప్పటికప్పుడే పరిష్కారం దిశగా చర్యలు

అద్దంలో మా ముఖాన్ని మాకే చూపుతున్నట్లుంది: ఎమ్మెల్యేలు

# ఉపాధిలో ఏపీ టాప్

**స్వర్ణ పంచాయతీతో సరికొత్త రికార్డు** పంచాయతీల్లో పారదర్శకత పెంచి ఆదాయం పెంచేందుకు రూపొందించిన సరికొత్త స్వర్ణ పంచాయతీ పోర్టల్ అద్భుత ఫలితాలు సాధిస్తోంది. పన్ను లు చెల్లిస్తే ఎవరికి చేరతాయో తెలియని స్థితి నుంచి ఆన్‌లైన్ ద్వారా పన్ను చెల్లిస్తే వెంటనే బిల్లు మొబైల్‌కు వచ్చే పరిస్థితి ఏర్పడింది. 88 లక్షల అసెసమెంట్లతో పంచాయతీల ఆదాయం రూ.450 కోట్ల నుంచి రూ.1,000 కోట్లకు చేరింది. ఇప్పటికే రూ.500 కోట్లకు పైగా పన్నులు జమయ్యాయి. ఆర్థిక సంఘం నిధుల వ్యయం, సిబ్బంది డేటాబేస్‌ను పోర్టల్‌లో ఉంచడం ద్వారా పంచాయతీరాజ్ శాఖ సరికొత్త చరిత్రను సృష్టించనుంది. స్వర్ణ పంచాయతీల విధానం ఇప్పుడు దేశానికి ఆదర్శంగా మారింది. మరోవైపు ఘన వ్యర్థాలను సంపదగా మార్చే వినూత్న కార్యక్రమానికి ఈ శాఖ శ్రీకారం చుట్టింది. ప్లాస్టిక్ వ్యర్థాలను సేకరించి ప్రతిఫలంగా కుటుంబానికి నిత్యావసరాలు అందజేసేందుకు గ్రామాల్లో స్వర్ణ రథాలు సంచరిస్తున్నాయి. అడవితల్లి బాట లాంటి పథకాల ద్వారా ఏజెన్సీలో సిమెంట్ రోడ్ల నిర్మాణాలు చేపట్టారు.

**ఆర్‌జీఎస్‌ఏలోనూ టాప్‌లోకి**

గత టీడీపీ హయాంలో ప్రతి శాఖకు సంబంధించి లక్ష్యాలు సాధించడంలో ముందున్న రాష్ట్రాన్ని జగన్ ప్రభుత్వం వెనుక వరుసలో నిలబెట్టింది. రాష్ట్ర వాటా ఇవ్వకుండా పలు కేంద్ర పథకాలను అమలు కానీయకుండా అడ్డుకున్నారు. స్థానిక సంస్థల ప్రజాప్రతినిధుల శిక్షణకు ఉద్దేశించిన రాష్ట్రీయ గ్రామ స్వరాజ్ అభియాన్(ఆర్‌జీఎస్‌ఏ)ను కూడా అటకెక్కించారు. ఒక్క ప్రజాప్రతినిధికి కూడా శిక్షణ ఇవ్వకపోవడంతో అప్పట్లో రాష్ట్రానికి ఈ పథకం కింద కేంద్రం ఒక్క పైసా కూడా విడుదల చేయలేదు. వైసీపీ హయాంలో ఆర్‌జీఎస్‌ఏ అమల్లో ఏపీ 24వ స్థానంలో నిలిచింది. పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖ అధికారుల నిరంతర కృషితో ఇప్పుడు ఈ పథకం కింద శిక్షణ ఇవ్వడంలో రాష్ట్రం టాప్‌లోకి చేరుకుంది.

**మెటీరియల్ నిధుల్లో ముందు వరుసలో..** మొదటినుంచీ ఉపాధి పథకం వినియోగంలో ఏపీ ముందు వరుసలో ఉండేది. 2014–19 మధ్య టీడీపీ ప్రభుత్వంలో మెటీరియల్ కాంపోనెంట్ వినియోగంలో రాష్ట్రం దేశానికే ఆదర్శంగా నిలిచింది. అనేక రకాల వినూత్న కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా ఆ ఐదేళ్లలో సుమారు 120 అవార్డులు కైసవం చేసుకుంది. ఆ తర్వాత వైసీపీ హయాంలో అంతా రివర్స్ అయింది. మెటీరియల్ నిధులు దుర్వినియోగమయ్యాయి.

ఉపాధి పథకంలో అనుమతి లేని పనులు ప్రారంభించడంతో కన్నెర్ర చేసిన కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ సచివాలయాల భవనాలు, జగనన్న కాలనీల్లో లెవలింగ్ పనులను నిలిపివేసింది. ఈ పనుల పేరుతో వైసీపీ కార్యకర్తలకు రూ.1,500 కోట్లు దోచిపెట్టినా అవి ఎక్కడా ఉపయోగపడలేదు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత పల్లెపండుగ 1.0 పేరుతో 4 వేల కి.మీ. సిమెంట్ రోడ్లతో పాటు 25వేల మినీ గోకులాలు నిర్మించారు. పల్లెపండుగ 2.0 కింద ఇప్పటికే 50శాతం సిమెంట్ రోడ్లు, మినీ గోకులాలను పూర్తి చేశారు. బుధవారం నాటికి రూ.1,884 కోట్ల మెటీరియల్ బిల్లులు అప్‌లోడ్ చేసి దేశంలోనే ఏపీ టాప్‌లో నిలిచింది. ఉత్తరప్రదేశ్, కర్ణాటక, మహారాష్ట్ర ఆ తర్వాత స్థానాల్లో ఉన్నాయి.

# 360 డిగ్రీస్ స్కానింగ్!

ఏ ఎమ్మెల్యే ఎన్నిసార్లు సేవా కార్యక్రమాల్లో పాల్గొన్నారు? స్వచ్ఛాంధ్ర కార్యక్రమాలు ఎన్నిసార్లు చేపట్టారు? ఎన్ని ప్రజాదర్బార్లు పెట్టారు? ప్రెస్‌మీట్లు ఎన్ని నిర్వహించారు? సోషల్ మీడియాలో ఎంత యాక్టివ్‌గా ఉన్నారు?.. తదితర అంశాలపై స్పష్టమైన సమాచారం ఉన్న నివేదికలతో ఎమ్మెల్యేల పనితీరును సీఎం చంద్రబాబు సమగ్రంగా సమీక్షిస్తున్నారు. కేవలం ఒక్క నివేదికపైనే ఆధారపడకుండా ఆరేడు నివేదికలు, సర్వే రిపోర్టుల ఆధారంగా తమ పనితీరును ఆయన విశ్లేషిస్తున్న తీరు ఎమ్మెల్యేలనే ఆశ్చర్య పరుస్తోంది. అద్దంలో తమ ముఖాన్ని తమకే చూపుతున్నట్లు ఈ సమీక్షలు ఉంటున్నాయని వారు వ్యాఖ్యానిస్తున్నారు. ఈ నెల 12 నుంచి ఇప్పటివరకు కృష్ణా, చిత్తూరు, కడప, అరకు, రాజంపేట పార్లమెంటు నియోజకవర్గాల పరిధిలోని జిల్లాల ప్రజాప్రతినిధులు, అధికారులతో సీఎం సమీక్షలు నిర్వహించారు. రోజూ అసెంబ్లీ సమావేశాలు ముగిసిన అనంతరం క్యాంపు కార్యాలయంలో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ఎమ్మెల్యేల పనితీరు, నియోజకవర్గ స్థితిగతులు, అధికారుల పనితీరు, జిల్లాలో పరిస్థితులపై నివేదికల ఆధారంగా 360 డిగ్రీల్లో సమగ్రంగా.. సూక్ష్మంగా సీఎం సమీక్షిస్తున్నారు. మండల స్థాయి సమస్యలు, తాగు, సాగునీటి ప్రాజెక్టులు, పెండింగ్‌లో ఉన్న నిర్మాణాలు, రోడ్లు, మున్సిపాలిటీల్లో సమస్యలు తదితరాలపై చర్చ, పరిష్కారం దిశగా ఈ సమావేశాలు జరుగుతున్నాయి.

**ఇన్‌చార్జి మంత్రుల తీరుపైనా..** జిల్లా ఇన్‌చార్జి మంత్రుల పనితీరుపైనా సీఎం విశ్లేషిస్తున్నారు. ఎమ్మెల్యేలు, అధికారులతో ఎన్నిసార్లు సమావేశాలు నిర్వహించారని ఓ ఇన్‌చార్జి మంత్రిని ఆయన ప్రశ్నించగా.. ఆ మంత్రి రెండుసార్లు అని చెప్పడంతో.. మీ పనితీరుకు ఆ సంఖ్యే సమాధానమని చంద్రబాబు వ్యాఖ్యానించారు. ఇన్‌చార్జి మంత్రులు మరింత బాధ్యతతో పనిచేయాలని, సమస్యల పరిష్కారం, పనిచేసిన వారికి గుర్తింపు వంటి విషయాల్లో క్రియాశీలంగా పనిచేయాలని సూచిస్తున్నారు. **వారికి చురకలు.. వీరికి ప్రశంసలు** బాగా పనిచేసే వారిని ప్రశంసిస్తూనే వెనుకబడి వారికి చంద్రబాబు సుతిమెత్తగా చురకలు అంటిస్తున్నారు. వారు ఏయే విభాగాల్లో వెనుకబడి ఉన్నారో వివరంగా చెబుతూ మరింత బాగా పనిచేయాలని సూచిస్తున్నారు. జిల్లా అధికారులనూ ప్రశ్నిస్తున్నారు. ప్రభుత్వ విభాగాల పనితీరు, సిబ్బంది కొరత, సంక్షేమ హాస్టళ్ల నిర్వహణ, బస్సు సౌకర్యం, పారిశుద్ధ్యం వంటి పలు అంశాలపై సర్వేల ఆధారంగా వారి పనితీరుపై సమగ్రంగా సమీక్షిస్తున్నారు. ఎమ్మెల్యేలు, అధికారులతో ఒకేసారి సమావేశం కావడం ద్వారా జిల్లాలో ఉన్న ప్రధాన సమస్యలపై సవివరమైన చర్చ జరగడమే కాకుండా అక్కడికక్కడే వాటి పరిష్కారానికి చర్యలు తీసుకునే వెసులుబాటు కలుగుతోంది. చిన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలంటూ వాటికి అవసరమైన నిధుల విడుదలకు సీఎం అక్కడికక్కడే ఆదేశాలు ఇస్తున్నారు. తక్కువ ఖర్చుతో పూర్తిచేసి అందుబాటులో తెచ్చే ప్రాజెక్టులకు వెంటనే నిధులు విడుదల చేయాలని చెబుతున్నారు. **ఎమ్మెల్యేల్లో సంతోషం** సీఎంతో జరుగుతున్న సమావేశాలపై ఎమ్మెల్యేలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఎంత ఎక్కువగా జనాల్లో ఉంటే అంత ఎక్కువగా నిధులు ఇస్తానని సీఎం చెప్పడంపై ఓ ఎమ్మెల్యే స్పందిస్తూ.. పనిచేసే వారికి ఇలాంటివి మరింత ఉత్తేజాన్ని కలిగిస్తాయని వ్యాఖ్యానించారు. పనిచేయని, సమస్యలు సృష్టిస్తున్న అధికారులను భరించాల్సిన అవసరం లేదని, పనితీరు మార్చుకోకపోతే వారి స్థానంలో వేరే వారిని నియమించాలని ఎమ్మెల్యేల సమక్షంలోనే కలెక్టర్, ఎస్పీని సీఎం స్పష్టంగా ఆదేశిస్తున్నారు. ఇది అధికారులపై చాలా ప్రభావం చూపిస్తుందని, వారు మరింత వేగంగా.. జవాబు దారీతనంతో పనిచేసేందుకు ఉపయోగపడుతుందని ఎమ్మెల్యేలు పేర్కొంటున్నారు.

# గ్రామ, పట్టణాల అభివృద్ధి లక్ష్యం కావాలి !

గ్రామాలు, పట్టణాల ఎన్నికలు పూర్తిక ఆవడంతో ఇక అభివృద్ధిపై దృష్టి పెట్టాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది. రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి సాగించే బాధ్యత సిఎం రేవంత్‌పై ఉంది. ఎన్నికల్లో ఎన్ని రాజకీయాలు చేసినా, అభివృద్ధి విషయంలో సమన్వయంతో అందరినీ కలుపుకుని పోవాల్సి ఉంటుంది. రానున్నది వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకుని ముందుకు సాగాల్సి ఉంది. మంచినీరు, పారిశుద్యం లాంటి సమస్యలు రాజ్యమేలుతున్నాయి. గ్రామస్థాయిలో అవినీతి విపరీతంగా ఉంది. పంచాయితీ వ్యవహారాలను, మున్సిపల్ వ్యవహారాలను పారదర్శకంగా సాగించాలి. పూర్తిస్థాయి కంప్యూటీకరణతో పనులను వేగంగా జరిగేలా చూడాలి. ఎందుకంటే అవినీతిరహిత, పారదర్శక పాలన అన్నది గ్రామాల నుంచే ప్రారంభం కావాలి. మున్సిపాలిటీల్లో కూడా పారదర్శక విధానాలకు పెద్దపీట వేయాలి. మంచినీరు, పారిశుధ్య పనులకు ప్రాధాన్యం ఇవ్వాలి. నిధుల విడుదలలో కూడా రాజకీయాలు లేకుండా చూడాలి. గ్రామాభివృద్ధిలో సర్పంచ్ ల పాత్ర అత్యంత కీలకం. నూతనంగా ఎన్నికైన సర్పంచ్‌లకు, మున్సిపల్ ఛైర్మన్లకు పాలనా పరమైన అవగాహన కల్పించాలి. ఇప్పటికే పంచాయతీల సర్పంచ్‌లకు విడతల వారీగా శిక్షణ అందిస్తున్నారు. మున్సిపల్ ఛైర్మన్లకు, వైఎస్ ఛైర్మన్లకు కూడా శిక్షణ అందించాలని సిఎం నిర్ణయించారు. అందువల్ల పాలనా పరంగా ప్రజలకు సేవ చేసేలా శిక్షణ ఇవ్వాలి. చేయిచాపే విధానాలకు స్వస్తిపలకాలి. ఈ విషయంలో వారికి కఠినమైన ఆదేశాలు ఇవ్వాలి. పంచాయతీరాజ్ చట్టం, గ్రామాభివృద్ధి కార్యక్రమాల అమలు విధానం, ఆర్థిక నిర్వహణ, సామాజిక బాధ్యతలు, పారదర్శక పాలన అంశాలపై సవివరంగా మార్గనిర్దేశం చేస్తున్నారు. సర్పంచ్‌లు గ్రామంలో జరుగుతున్న ప్రతీ అభివృద్ధి కార్యక్రమంలో అన్ని శాఖల అధికారులతో సమన్వయం చేసుకుంటూ ముందుకెళ్లాలని సూచించారు. ఇకపోతే కొత్తగా కొలువుదీరిన మున్సిపల్ పాలకవర్గాలకు సమస్యలు స్వాగతం పలుకుతున్నాయి. ఇచ్చిన హామీలను నెరవేర్చడం సవాల్‌గా మారనుంది. పట్టణాల్లో ముఖ్యంగా పారిశుద్ధ్య నిర్వహణ అధ్వానంగా మారింది. పట్టణాల్లో రోడ్లు, డ్రైనేజీలు కంపుకొడుతున్నాయి. అనేక వార్డుల్లో తాగునీటి సమస్యల నెలకొన్నది. విలీన గ్రామాలు, శివారు పల్లెల్లో కనీస మౌలిక సదుపాయాలు కరువయ్యాయి. మున్సిపాలిటీల్లో పాలన గాడి తప్పింది. మౌలిక సదుపాయాలను కల్పించడంలో అధికార యంత్రాంగం ఘోరంగా విఫలమైంది. మరోపక్క పట్టణాలో విచ్చలవిడిగా అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారు. అనుమతులు లేకుండా నిర్మాణాలను చేపడుతున్నా, పట్టణ ప్రణాళికశాఖ అడ్డుకోలేకపోతున్నది. పట్టణంలో అభివృద్ధి పనులకు నిధులు మంజూరైనా, పనులు ప్రారంభంకాక పోవటంతో అభివృద్ధికి నోచుకోవడంలేదు. మరోపక్క పారిశుద్ధ్య నిర్వహణ పనులు సక్రమంగా చేపట్టడం లేదు. ఇన్ని సమస్యలు, సవాళ్ల మధ్య కొత్త పాలకవర్గం బోధన్ మున్సిపాలిటీలో పాలనా పగ్గాలు చేపట్టింది. వీధి కుక్కల బెడద గ్రామాలు మొదలు, పట్టణ్ణాల వరకు ఉంది. కోతుల సమస్య అత్యంత దారుణంగా ఉంది. వీటి నివారణకు చర్యలు తీసుకోవాల్సి ఉంది. లేకుంటే ఇదో పెద్ద సమస్యలగా పరిణమించడం ఖాయం. దోమలు విజృంభిస్తున్నాయి. దీనికితోడు అంటువ్యాధుల బెడద ఉంది. మిషన్ భగీరథ పేరుతో ఊదరగొట్టినా పాత మంచినీటి పథకాలకే కొత్తగా పేరు పెట్టారు. ఎక్కడా సక్రమంగా మంచినీటి వ్యవస్థ లేకుండా పోయింది. తాగునీటి సమస్య తీవ్రంగా ఉండడంతో పలు పట్టణాల్లో కొత్తగా వెలసిన శివారు కాలనీలకు తాగునీరు అందడంలేదు. తరచుగా తాగునీటి పైప్‌లైన్లు పగిలిపోతున్నాయి. తాగునీటి లీకేజీలను అరికట్టడం మున్సిపాలిటీలకి సమస్యగా మారింది. ఈ దశలో తాగునీటి సమస్య పరిష్కారం కోసం 'అమృత్ 2.0' పథకం కింద పనులు చేపట్టి త్వరితగతిన పూర్తిచేయాల్సి ఉంటుంది. కాంట్రాక్టర్ల నిర్లక్ష్యంతో ఈ పనులు నత్తనడకన జరుగుతున్నాయి. వచ్చే వేసవినాటికి తాగునీటి పైప్‌లైన్ల ఏర్పాటు పూర్తిచేయాల్సిన బాధ్యత కొత్త పాలకవర్గంపై ఉంది. పెద్ద గ్రామాలను మున్సిపాలిటీలుగా మార్చారు. పలు శివారు గ్రామాలను కలిపేసారు. మున్సిపాలిటీలో పదేండ్ల క్రితం చుట్టుపక్కల ఉన్న గ్రామాలు విలీనమయ్యాయి. అక్కడి ప్రజలపై పన్నుల భారం పెరిగిందే తప్ప, అందుకు తగిన అభివృద్ధి పనులు చేపట్టడంలేదు. ముఖ్యంగా పట్టణ శివారుల్లోని కాలనీలు కనీసం రోడ్లు, డ్రైనేజీలకు నోచుకోవడం లేదు. శ్మశాన వాటికల సమస్య తీవ్రంగా ఉంది. పట్టణాల్లో కొన్నిచోట్ల దాతల సహకారంతో పునర్నిర్మించినా వందలవేల సంఖ్యలో శ్మశాన వాటికలు అధ్వాన్నంగా ఉన్నాయి. ఇకపోతే ఇంటింటికీ చెత్త సేకరణ రోజు విడిచి రోజు జరుగు తున్నప్పటికీ, ఈ సేకరణ సక్రమంగా జరగడంలేదు. పారిశుధ్య కార్మికుల కొరత, సరిపడా చెత్త వాహనాలు లేకపోవడం ఇందుకు కారణం. పెద్ద రోడ్లను శుభ్రపరిచే స్వీపింగ్ మెషిన్లను రంగంలోకి దింపాల్సి ఉంది. ఓపెన్ డ్రెయినేజీల కారణంగా అనేక పట్టణాల్లోని వార్డుల్లో దుర్గంధం వ్యాపిస్తున్నది. నీటి సరఫరా వ్యవస్థ సక్రమంగా లేదు. మిషన్ భగీరథ పైప్‌లైన్లు సరైన నిర్వహణలేక తరచూ లీకేజీలు అవుతున్నాయి. వార్డుల్లో పందులు, కుక్కలు స్వైర విహారం చేస్తున్నా పట్టించుకునే నాథుడేలేదు. దోమల బెడద తీవ్రంగా ఉంది. ఫాగింగ్ జాడనే లేదు. ఈ సమస్యలన్నీ ఇప్పటికిప్పుడు వచ్చినవి కావు. ఏళ్లుగా రాజ్యమేలుతున్నాయి. సరైన పద్ధతిలో పరిష్కారం చేయలేదు. వీటిని పరిశీలించి పరిష్కరించడం ద్వారా సిఎం రేవంత్ రెడ్డి మేలైన పాలనకు బాటలు వేయాలి.

## యూట్యూబ్ వీడియో ప్లాట్‌ఫామ్‌లో సాంకేతిక సమస్య
## పలుదేశాల్లో వీడియో ప్లేకు అంతరాయం

ప్రముఖ వీడియో స్ట్రీమింగ్ ప్లాట్‌ఫామ్ యూట్యూబ్ సేవల్లో అంతరాయం నెలకొంది. మంగళవారం రాత్రి నుంచి ప్రపంచవ్యాప్తంగా యూట్యూబ్ సేవలు నిలిచిపోయాయి. మొబైల్, కంప్యూటర్లలో యూట్యూబ్ ఓపెన్ చేస్తుంటే ఎర్రర్ అని చూపిస్తోంది. కొంతమందికి యూట్యూబ్ వీడియోలు లోడ్ కావడం లేదు. దీంతో ప్రపంచవ్యాప్తంగా లక్షలాది మంది యూజర్లు ఫిర్యాదు చేస్తున్నారు. అమెరికాలోనే మూడు లక్షలకు పైగా యూజర్లు డౌన్ డిటెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. అవుట్‌టేజ్ ట్రాకింగ్ సైట్ డౌన్‌డిటెక్టర్ ప్రకారం.. ఈ సమస్య మంగళవారం రాత్రి 8 గంటలకు అమెరికాలో మొదలైంది. తమ వెబ్‌సైట్‌కు అమెరికాలో 3,20,000 కంటే ఎక్కువ మంది ఫిర్యాదు చేశారు. ఇండియా నుంచి కూడా 18 వేలకు పైగా ఫిర్యాదులు వచ్చాయి. వీడియోలు ప్లే కావడం లేదని, సెర్చ్ రిజల్ట్ కనిపించడం లేదని తమ ఫిర్యాదులో పేర్కొన్నారు. యూట్యూబ్ సాంకేతిక సమస్యలపై ఆ సంస్థ యాజమాన్యం స్పందించింది.

## మహబూబాబాద్ ఘటనలో చికిత్స పొందుతూ ప్రియుడి మృతి

సంబంధం ఏర్పడింది. సంధ్య వివాహానికి ఒప్పుకోలేదనే కోపంతో మంగళవారం ఆమెపై అంజయ్య పెట్రోల్ పోసి, హత్తుకొని నిప్పు అంటించుకున్నాడు. ఈ ఘటనలో తీవ్రంగా గాయపడిన ఇరువురిని స్థానికులు వరంగల్ ఎంజీఎం ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతూ అంజయ్య బుధవారం మృతి చెందగా, సంధ్య మృత్యువుతో పోరాడుతోందని సీఐ మహేందర్‌రెడ్డి తెలిపారు. మృతుడికి ఇద్దరు కూతుళ్లు, కుమారుడు ఉన్నారు.

## విశాఖ తీరంలో ఇంటర్నేషనల్ ఫ్లీట్ రివ్యూ

స్వీకరించారు. వివిధ దేశాల నుంచి వచ్చిన 19 విదేశీ నౌకలు, భారత నేవీకి చెందిన 45 నౌకలు, కోస్ట్‌గార్డ్, మర్చంట్ నేవీ, పరిశోధనా నౌకలు 9 ఫ్లీట్ రివ్యూలో పాల్గొన్నారు. ఆరు వరుసల్లో 71 యుద్ధ నౌకలు పరేడ్ నిర్వహించాయి. విశాఖ తీరంలో ఇంటర్నేషనల్ ఫ్లీట్ రివ్యూ కొనసాగుతోంది. ఆరు వరుసల్లో 71 యుద్ధ నౌకలు పరేడ్ నిర్వహించాయి. ఈ కార్యక్రమాన్ని రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము, ఏపీ గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్, సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ నేరుగా వీక్షించారు. నేవీ సిబ్బంది నుంచి రాష్ట్రపతి గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం ఐఎన్ఎస్ సుమేధ నౌకపై రాష్ట్రపతితో పాటు గవర్నర్, సీఎం, డిప్యూటీ సీఎం ప్రయాణించారు. రష్యా, ఆస్ట్రేలియా, యూఏఈ.. తదితర దేశాల నుంచి వచ్చిన 19 విదేశీ నౌకలు, భారత నేవీకి చెందిన 45 నౌకలు, కోస్ట్‌గార్డ్, మర్చంట్ నేవీ, పరిశోధన నౌకలు 7 ఫ్లీట్ రివ్యూలో పాల్గొన్నాయి.

## కల్తీ నెయ్యి అంశంపై చర్చకు సిద్ధం...

కల్తీ నెయ్యి వ్యవహారంపై అసెంబ్లీలో చర్చకు తాము సిద్ధమని అన్నారు. చర్చకు ఆధారాలతో రావాలని వైసీపీకి సవాల్ విసిరారు. ప్రజాహితం కోసం ఎలాంటి చర్చలకైనా తాము సిద్ధమని అన్నారు. అసెంబ్లీ మీడియా పాయింట్‌లో మాట్లాడుతూ ఆమె ఈ మేరకు సవాల్ విసిరారు. అది నెయ్యి కాదు, రసాయనాల మిశ్రమమని సిట్ రిపోర్ట్ తేల్చిందని తెలిపారు. చర్చకు సిద్ధమని సభలోనే మంత్రి అచ్చెన్నాయుడు ప్రకటించారని గుర్తుచేశారు. దేవుడంటే వైసీపీ సభ్యులకు భక్తిభావం లేదని... పాల సేకరణ కూడా లేని సంస్థకు నెయ్యి సరఫరా కాంట్రాక్టును ఇచ్చారని అనిత మండిపడ్డారు. ఆ నెయ్యిలో ఎలాంటి రసాయనాలు కలిపారో కూడా సభలో చర్చిద్దామని అన్నారు. గతంలో పింక్ డైమండ్ పేరుతో సభా సమయాన్ని వృథా చేశారని... అధికారుల విచారణలో అసలు పింక్ డైమండే లేదని తేలిందని చెప్పారు. వేంకటేశ్వరస్వామితో పెట్టుకోవద్దని హెచ్చరించారు. సాక్షి పేపర్ రాసే విషయాలనే వైసీపీ నేతలు మాట్లాడుతుంటారని అనిత దుయ్యబట్టారు. వైసీపీ హయాంలో యాడ్స్ రూపంలో సాక్షికి రూ. 600 కోట్ల ప్రజాధనాన్ని చెల్లించారని విమర్శించారు. మదనపల్లి చిన్నారి హత్య కేసు నిందితుడు కులవర్ధన్ ఆత్మహత్య చేసుకున్నాడని... తప్పు చేశాడు కాబట్టే మనస్తాపంతో ఆత్మహత్య చేసుకున్నాడని అన్నారు.

## నగరంలో పారిశుద్ధ్యానికి పెద్దపీట

ముఖ్యమంత్రి గారి ఆదేశాల మేరకు బుధవారం డాక్టర్ బిఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. అధికారులు నగర పరిశుభ్రతపై ఇప్పటి వరకు తీసుకుంటున్న చర్యలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సి.ఎస్ కు వివరించారు. సమావేశంలో పరిశుభ్రత, చెత్త సేకరణ విధానం, పరిశుభ్రతా చర్యలు, ప్రజా ఆరోగ్య పరిరక్షణపై తీసుకుంటున్న చర్యలను సి.ఎస్ సమగ్రంగా పరిశీలించారు. వివరాలన్నంటిని ఎప్పటికప్పుడు డాష్ బోర్డ్ లో పొందుపరచాలని సి.ఎస్ ఆదేశించారు. జి.హెచ్.యం.సి పరిధిలో 4500 స్వచ్ఛ ఆటోలు ఇంటింటికి తిరిగి చెత్త సేకరిస్తున్నాయని, 2650 స్వయం సహాయక బృందాల సభ్యులు మొత్తం 18 వేల 557 మంది శానిటేషన్ విభాగంలో పనిచేస్తున్నారని జి.హెచ్.యం.సి కమిషనర్ ఆర్.వి.కర్ణన్ తెలిపారు. నగర పరిధిలో రోజు వారిగా 7800 టన్నుల మేరకు గార్బేజ్ సేకరణ జరుగుతుందని అన్నారు. మున్సిపల్ విభాగం ప్రభుత్వంలో కీలకమని, ప్రజల అవసరాలకు తగినట్లుగా బాధ్యతలు నిర్వర్తించాలని, అధికారులు విధులలో నిర్లక్ష్యం వహిస్తే ఉపేక్షించమని సి.ఎస్ అన్నారు. రాష్ట్రంలోని పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో పారిశుధ్య నిర్వహణ మరింత సమర్థవంతంగా ఉండేలా అధికారులు కృషి చేయాలని సూచించారు. చెత్త సేకరణ (డ్రై, వెట్ వేస్ట్), ప్లాస్టిక్ వ్యర్థాల నియంత్రణ, మురుగునీటి శుద్ధి కేంద్రాల నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని సి.ఎస్ ఆదేశించారు. నగరంలో పారిశుధ్య పనుల పురోగతిని పర్యవేక్షించేందుకు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని, సమయానుసారంగా నివేదికలు సమర్పించాలని అధికారులను ఆదేశించారు. వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని డ్రైనేజీ వ్యవస్థలను శుభ్రపరిచే చర్యలు ముందస్తుగా చేపట్టాలని సూచించారు. సమావేశంలో మున్సిపల్ శాఖ కార్యదర్శి టి.కె.శ్రీదేవి, జిహెచ్ఎంసి కమిషనర్ ఆర్.వి.కర్ణన్, సైబరాబాద్ మున్సిపల్ కమిషనర్ శ్రీజన, మల్కాజ్‌గిరి మున్సిపల్ కమిషనర్ వినయ్ కృష్ణా రెడ్డి, జోనల్ కమిషనర్లు, ఇతర సీనియర్ అధికారులు పాల్గొన్నారు.

## క్రైస్తవ సోదరులకు శుభాకాంక్షలు తెలిపిన నారా లోకేశ్

ఆంధ్రప్రదేశ్ మంత్రి, టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ క్రైస్తవ సోదర సోదరీమణులకు లెంట్ సీజన్ శుభాకాంక్షలు తెలిపారు. క్రైస్తవులు అత్యంత పవిత్రంగా భావించే 40 రోజుల ఉపవాస దీక్షల ప్రారంభం సందర్భంగా ఆయన తన సందేశాన్ని విడుదల చేశారు. ఈ మేరకు లోకేశ్ స్పందిస్తూ.. "లెంట్ పవిత్ర కాలాన్ని పాటిస్తున్న క్రైస్తవ సోదర సోదరీమణులందరికీ నా హృదయపూర్వక శుభాకాంక్షలు. యేసు క్రీస్తు జీవితం, త్యాగాలను స్మరించుకుంటూ 40 రోజుల పాటు ఉపవాసం, ప్రార్థన, ధ్యానంతో గడిపే ఈ పవిత్రమైన సమయం ప్రతి ఒక్కరిలో విశ్వాసాన్ని, కరుణను, ఆశను పునరుద్ధరించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను" అని పేర్కొన్నారు. మంత్రి నారా లోకేశ్ తన సందేశాన్ని ఫేస్‌బుక్, ఎక్స్ వంటి సామాజిక మాధ్యమాల ద్వారా పంచుకున్నారు. ఆయన పోస్ట్‌పై క్రైస్తవ సంఘాల నుంచి సానుకూల స్పందన వ్యక్తమవుతోంది. పలువురు నెటిజన్లు ఆయనకు ధన్యవాదాలు తెలుపుతున్నారు.

## అంబటి రాంబాబుకు బెయిల్..

2023 సంక్రాంతి లక్కీ డ్రా కేసులో మాజీ మంత్రి, వైసీపీ సీనియర్ నేత అంబటి రాంబాబుకు గుంటూరు కోర్టు బెయిల్ మంజూరు చేసింది. అంబటిని కస్టడీకి కోరుతూ పోలీసులు దాఖలు చేసిన పిటిషన్‌ను కోర్టు డిస్మిస్ చేసింది. ఈ క్రమంలో, జనవరి 31 నుంచి రాజమండ్రి సెంట్రల్ జైలులో ఉన్న అంబటి ఇప్పుడు బయటకు రావడం ఖాయమైంది. ఇటీవల మరో రెండు కేసుల్లో అంబటికి బెయిల్ మంజూరు అయిన తర్వాత... ఆయనపై సంక్రాంతి లక్కీ డ్రా కేసులో పీటీ వారెంట్ జారీ చేసిన సంగతి తెలిసిందే. తాజాగా ఈ కేసులో కూడా గుంటూరు కోర్టు బెయిల్ మంజూరు చేసింది. దాంతో అంబటి జైలు నుంచి విడుదల కానున్నారు. ఈ నేపథ్యంలో, వైసీపీ శ్రేణుల్లో జోష్ నెలకొంది. అంబటిపై సంక్రాంతి లక్కీ డ్రా కేసును ఒక జనసేన నాయకుడు పెట్టిన సంగతి తెలిసిందే.

## ఆ ఒక్కటీ ఎవరికి?

ఉంది. ఇప్పటికే వారికి ఉన్న లింక్స్‌లో హైకమాండ్ దగ్గర సిఫార్సులు స్టార్ట్ చేశారు. పెద్దల సభకు రాష్ట్రంలో గట్టిగానే పోటీ ఉంది

**సింఘ్వీకి రెన్యువల్?** కాంగ్రెస్ అధిష్టానానికి అత్యంత సన్నిహితుడు, సీనియర్ న్యాయవాది అభిషేక్ మను సింఘ్వీకి మరోసారి రాజ్యసభ అవకాశం ఇవ్వాలని పార్టీ భావిస్తున్నట్లు తెలుస్తోంది. తెలంగాణ కోటా నుండే ఆయన పేరును ఖరారు చేసే దిశగా చర్చలు జరుగుతున్నాయి. అయితే, రాష్ట్ర నేతలు మాత్రం తమకు కూడా అవకాశం కల్పించాలని గట్టిగా పట్టుబడుతున్నారు.

**ఒక్క స్థానం.. ఆరుగురు ఉద్ధండులు!** మరో స్థానం కోసం ఇప్పటికే పలువురు సీనియర్ నేతలు తమ ప్రయత్నాలు ముమ్మరం చేశారు. వారిలో ప్రధానంగా వినిపిస్తున్న పేర్లు ఇవే: సుదర్శన్ రెడ్డి: ఇటీవల 'ఇండియా' కూటమి తరపున ఉప రాష్ట్రపతి అభ్యర్థిగా పోటీ చేసిన సీనియర్ నాయకులు సుదర్శన్ రెడ్డి పేరు ప్రముఖంగా వినిపిస్తోంది. ఆయన అనుభవం పార్టీకి ప్లస్ అవుతుందని భావిస్తున్నారు. వేం నరేందర్ రెడ్డి: ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి అత్యంత సన్నిహితుడు, ప్రస్తుతం సీఎం సలహాదారుగా ఉన్న వేం నరేందర్ రెడ్డి కూడా రాజ్యసభ రేసులో ఉన్నారు. జీవన్ రెడ్డి: పార్టీలో క్రమశిక్షణ గల నాయకుడిగా గుర్తింపు పొందిన సీనియర్ నేత జీవన్ రెడ్డి సైతం ఈసారి పెద్దల సభకు వెళ్లాలని ఆశిస్తున్నారు. మధుయాష్కి గౌడ్: రాహుల్ గాంధీ కోటరీలో సభ్యుడిగా గుర్తింపు ఉన్న మధుయాష్కి గౌడ్, బీసీ కోటాలో తన పేరును పరిశీలించాలని కోరుతున్నారు. కె. కేశవరావు (కేకే): బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరే సమయంలో తన రాజ్యసభ సభ్యత్వానికి రాజీనామా చేసిన కేకే, తిరిగి అదే స్థానాన్ని తనకు కేటాయించాలని కోరుతున్నట్లు సమాచారం. వి. హనుమంతరావు (వీహెచ్): పార్టీ విధేయుడైన సీనియర్ నేత వీహెచ్ కూడా రేసులో ఉన్నారు. అవకాశం ఇస్తే పార్లమెంటులో పార్టీ గొంతుకను వినిపిస్తానని ఆయన ధీమా వ్యక్తం చేస్తున్నారు.

**అధిష్టానం నిర్ణయంపై ఉత్కంఠ** సామాజిక సమీకరణలు, పార్టీ విధేయత, భవిష్యత్తు రాజకీయ అవసరాలను దృష్టిలో ఉంచుకుని హైకమాండ్ ఎవరిని ఎంపిక చేస్తుందనేది ఆసక్తికరంగా మారింది. సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చే నివేదిక ఆధారంగానే తుది నిర్ణయం ఉండే అవకాశం ఉంది.

# ప్రకృతి వ్యవసాయం ద్వారా అటు ఆరోగ్యం.. ఇటు ఆదాయం





## జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి

**కర్నూలు, నంది పత్రిక......**ప్రకృతి వ్యవసాయం ద్వారా ఆరోగ్యంతో పాటు రైతులకు మంచి ఆదాయం లభిస్తుందని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి రైతులకు సూచించారు. బుధవారం కల్లూరు మండలం బస్తిపాడు గ్రామంలోని ఈశ్వరయ్య అనే రైతు పండిస్తున్న శనగ, మొక్కజొన్న పంటలను, షకీర్ బాషా, శామీర్ పండిస్తున్న బెండ, మల్లె పంటను, రవి పండిస్తున్న ఆకుకూరల పంటను, హనీఫ్ పండిస్తున్న బొండు మల్లె పంటలను కలెక్టర్ క పరిశీలించారు. ఈ సందర్భంగా ఈశ్వరయ్య మాట్లాడుతూ శనగ పంటకు ఎకరానికి 7,500 రూపాయల పెట్టుబడి పెట్టానని, ఎకరానికి 20 వేల రూపాయల దాకా, మొక్కజొన్న పంటకు ఎకరానికి 30 వేల రూపాయలు పెట్టానని, 54 వేల రూపాయలు ఆదాయం వచ్చే అవకాశం ఉందని తెలిపారు. జీవామృతం, వేప గింజల కషాయం ద్వారా పంటలు సాగు చేస్తున్నానని కలెక్టర్ కు వివరించారు.ప్రకృతి వ్యవసాయం ద్వారా శనగ, మొక్కజొన్న పంటలను పండిస్తున్న రైతు ఈశ్వరయ్య ను కలెక్టర్ అభినందించారు. ఈశ్వరయ్యను మిగిలిన రైతులందరూ స్ఫూర్తిగా తీసుకొని ప్రకృతి వ్యవసాయం చేయాలని కలెక్టర్ అక్కడే ఉన్న రైతులకు సూచించారు. ప్రకృతి వ్యవసాయం చేయడం ద్వారా తక్కువ పెట్టుబడితో రైతులకు ఆదాయం ఎక్కువగా వచ్చే అవకాశం ఉంటుందన్నారు. ఎరువుల వాడకం తగ్గించడం వల్ల పండే ఆహారం విషరహితంగా ఉంటుందన్నారు. ఇది ప్రజలు దీర్ఘకాలిక వ్యాధుల బారిన పడకుండా కాపాడుతుందన్నారు. ప్రకృతి సిద్ధమైన పద్ధతుల వల్ల భూసారం దెబ్బతినకుండా ఉంటుందని, ఇది భవిష్యత్తు తరాలకు మనం ఇచ్చే గొప్ప ఆస్తి అని తెలిపారు.షకీర్ బాషా, శామీర్, రవి, హనీఫ్ అనే రైతులతో మాట్లాడుతూ రసాయన ఎరువులు, పురుగుమందులపై ఆధారపడకుండా జీవామృతం, ఘనజీవామృతం తదితర కషాయాలను వాడుతూ ప్రకృతి వ్యవసాయం చేయాలని కలెక్టర్ సూచించారు. శనగ కొనుగోలు కేంద్రాలను ప్రారంభించడం జరుగుతోందని, వీటిని వినియోగించుకోవాలని రైతులకు కలెక్టర్ సూచించారు. కార్యక్రమంలో కర్నూలు ఆర్డీఓ సందీప్ కుమార్, జిల్లా వ్యవసాయ అధికారి వరలక్ష్మి, కల్లూరు తహసిల్దార్ ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.



# పదవ తరగతిలో మంచి ఫలితాలు సాధించాలి.

## జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి

**కర్నూలు, నంది పత్రిక.....**పదవ తరగతి విద్యార్థులు రాబోయే పబ్లిక్ పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించాలని కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి సూచించారు. ప్రతి విద్యార్థి లక్ష్యాన్ని నిర్దేశించుకొని క్రమశిక్షణతో చదువుకుంటే మంచి ఉత్తీర్ణత సాధించడం సాధ్యమని పేర్కొన్నారు. బుధవారం కల్లూరు మండలం చిన్న టేకూరు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా సందర్శించిన



కలెక్టర్, ముందుగా పాఠశాలలో అమలు అవుతున్న మధ్యాహ్న భోజన పథకాన్ని తనిఖీ చేశారు. విద్యార్థులకు అందిస్తున్న ఆహారం నాణ్యత, పరిశుభ్రత, మెనూ ప్రకారం భోజనం అందిస్తున్నారా అని పరిశీలించారు. వంటగది నిర్వహణ, నిల్వలు, త్రాగునీటి సదుపాయాలపై అధికారులను ప్రశ్నించారు. విద్యార్థులతో మాట్లాడి భోజనంపై అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం పదవ తరగతి విద్యార్థులతో మాట్లాడుతూ ... విద్యా ప్రగతిపై సమీక్షించారు. ప్రభుత్వం రూపొందించిన వంద రోజుల ప్రణాళిక ను పూర్తిస్థాయిలో అమలు చేసుకుని ప్రతిరోజూ పునశ్చరణ చేయాలని సూచించారు. ముఖ్యంగా గణితం, ఇంగ్లీష్, సైన్స్ వంటి బలహీన సబ్జెక్టులపై ప్రత్యేక దృష్టి పెట్టి ఉపాధ్యాయుల సహకారంతో సందేహాలను వెంటనే నివృత్తి చేసుకోవాలని తెలిపారు. ప్రతి రోజు టైమ్ టేబుల్ రూపొందించుకుని చదువుకు కేటాయించిన సమయాన్ని కచ్చితంగా పాటించాలని, గత సంవత్సరాల ప్రశ్నపత్రాలను సాధన చేయాలని, మోడల్ పరీక్షలను సీరియస్ గా తీసుకోవాలని విద్యార్థులకు సూచించారు. పరీక్షల సమయంలో ఒత్తిడికి లోనుకాకుండా ధైర్యంగా ఎదుర్కొనాలని, ఆరోగ్యంపై కూడా శ్రద్ధ వహించాలని తెలిపారు. ఉపాధ్యాయులు ప్రతి విద్యార్థి ప్రగతిని నిరంతరం పర్యవేక్షిస్తూ, వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని ఆదేశించారు. పాఠశాలల్లో విద్యా వాతావరణాన్ని మెరుగుపరచడంతో పాటు తల్లిదండ్రులతో సమన్వయం పెంచి విద్యార్థుల అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. పదవ తరగతి ఫలితాలు జిల్లాకు గౌరవప్రదంగా ఉండాలని, ప్రతి పాఠశాల మంచి ఫలితాల కోసం కృషి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో విద్యా శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ అసుదుల్లా ఖాన్, సర్వ శిక్ష అభియాన్ ప్రాజెక్ట్ ఆఫీసర్ డాక్టర్ లోక్ రాజు, తహశీల్దార్ ఆంజనేయులు, ఎంపీడీవో నాగశేషాచలారెడ్డి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పిల్లలకు తొలి టీకా తల్లి పాలే,

## డిప్యూటీ హెల్త్ ఏడ్యూకేషన్ ఆఫీసర్ పద్మావతి



**కర్నూలు నంది పత్రిక.....** బుధవారం ఉదయం 10 గంటలకు మేరీడియన్ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రశీలో పరిధిలోని 42 వ సచివాలయములో జరుగుచున్న వ్యాక్సినేషన్ కార్యక్రమాములో డిప్యూటీ హెల్త్ ఏడ్యూకేషన్ ఆఫీసర్ పద్మావతి పాల్గొని గర్భిణీలు, బాలింతలను ఉద్దేశించి మాట్లాడుతూ పిల్లలకు తొలి టీకా తల్లి పాలే,తొలిసారిగా వచ్చే ముర్రుపాలలో యాంటీ బాడీలు,రోగనిరోధక వ్యవస్థ ప్రేరేపకాలు సంసిద్ధంగా ఉంటాయి, కాబట్టి మామూలు కాన్పు అయినా,సిజేరియన్ అయినా బిడ్డ పుట్టిన గంటలోపే త్వరగా పాలు పట్టడం తప్పనిసరి అని తెలిపినారు. పుట్టిన పిల్లలు మొదలు ఐదేళ్ల లోపు వారందరికి సకాలంలో టీకా అందిస్తే ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు,పుట్టిన ప్రతి బిడ్డకూ టీకాలను పొందే అర్వాత ఉందని, వాటిని ఇప్పించాల్సిన బాధ్యత పెద్దలదేనని తెలిపారు,సార్వతిక టీకా కార్యక్రమంలో పేర్కొన్న అన్నీ టీకాలను ఇప్పించాలని,ఎప్పుడైనా టీకా వేయించటం మరచిపోతే ఆలస్యం చేయకుండా వీలైనంత త్వరగా ఇప్పించాలి, పుట్టిన బిడ్డ నుంచి షెడ్యూల్డ్ మేరకు టీకాలు ఇవ్వడము వలన క్షయ,, కంఠసర్పి,అంధత్వంకామెర్లు, అతిసారము,ధనుర్వాతము, పోలియో, నిమోనియా,కోరింతదగ్గు,హెపటైటీస్ బి. వంటి జబ్బులు రాకుండా నియంత్రించవచ్చునని అన్నారు, ఈ కార్యక్రమములో మరియమ్మ ఆరోగ్య కార్యకర్త,ఆశా కార్యకర్త నాగమణి మరియు ప్రొజెక్షనిస్ట్ సయ్యద్ ఖలీల్ పాల్గొన్నారు.



# పొదుపు మహిళలు చైతన్య ప్రతీకలు



## జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి

**కర్నూలు, నంది పత్రిక.....**పొదుపు మహిళలు చైతన్య ప్రతీకలు గా నిలవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ సిరి పేర్కొన్నారు. బుధవారం కల్లూరు మండలం బస్తిపాడు గ్రామంలో నిర్వహించిన స్వయం సహాయక సంఘాల మండల సమాఖ్య సమావేశంలో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ సమాఖ్య సభ్యులతో సంభాషించారు.సంఘాల మహిళలు స్వయం ఉపాధి అవకాశాలను పెంచుకొని ఆర్థికంగా బలపడాలని కలెక్టర్ సూచించారు. మహిళా సంఘాలు కేవలం రుణాలు తీసుకునే వేదికగా కాకుండా, గ్రామాభివృద్ధికి దారితీసే చైతన్య వేదికలుగా మారాలని పేర్కొన్నారు. గ్రామంలోని పొదుపు మహిళలు ఇతరులకు ఆదర్శంగా నిలవాలని, సమాజంలో మంచి మార్పుకు కారకులవ్వాలని పిలుపునిచ్చారు. ప్రతి నెల నిర్వహించే సమీక్ష సమావేశాల్లో వ్యక్తిగత అభివృద్ధి మాత్రమే కాకుండా గ్రామం, సమాజ అభివృద్ధికి సంబంధించిన అంశాలను చర్చించి, తీసుకున్న నిర్ణయాలను కచ్చితంగా ఆచరణలో పెట్టాలని ఆదేశించారు. బాల్య వివాహాల వల్ల కలిగే నష్టాలు, గర్భిణీల ఆరోగ్యం, విద్య ప్రాధాన్యం వంటి అంశాలపై అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. అక్షరాంధ్ర కార్యక్రమంపై ప్రత్యేకంగా చర్చిస్తూ గ్రామంలో ఎంతమంది నమోదు అయ్యారో వివరాలు తెలుసుకున్నారు. చదువురాని ప్రతి ఒక్కరూ సాయంత్రం బడికి హాజరై అక్షరాభ్యాసం నేర్చుకోవాలని సూచించారు. చదువు వల్ల వ్యక్తిగత గౌరవం పెరుగుతుందని, మోసాలకు గురికాకుండా జాగ్రత్తపడగలరని తెలిపారు. ప్రతి ఒక్కరికి అక్షరాస్యత కల్పించడమే లక్ష్యంగా పనిచేయాలని అధికారులను ఆదేశించారు. గ్రామీణ ప్రాంతం కావడంతో ప్రకృతి వ్యవసాయం వైపు దృష్టి సారించాలని సూచించారు. రసాయన రహిత వ్యవసాయం ద్వారా ఆరోగ్యం, ఆదాయం రెండూ మెరుగవుతాయని చెప్పారు. కొన్ని ఇళ్లలో కిచెన్ గార్డెన్లు ఏర్పాటు చేయడం అభినందనీయం అని, మరిన్ని కుటుంబాలు కూడా వాటిని ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. గర్భిణీ స్త్రీల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, రక్తహీనత నివారణకు పౌష్టికాహారం, ఐరన్ మాత్రల వినియోగం వంటి అంశాలపై అవగాహన కల్పించాలని ఆరోగ్య సిబ్బందికి ఆదేశించారు. గ్రామాభివృద్ధి కోసం మహిళల భాగస్వామ్యం అత్యంత ముఖ్యమని, సంఘాల ద్వారా సమాజంలో సానుకూల మార్పులు తీసుకురావాలని కలెక్టర్ మహిళలకు సూచించారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఏ పిడి రమణారెడ్డి, తహశీల్దార్ ఆంజనేయులు, ఎంపీడీవో నాగశేషాచలారెడ్డి, పాల్గొన్నారు.

# విలేకరులు అందరూ కలిసి మెలిసి ఉండాలి.

## డాక్టర్. శంకర్ శర్మ



**కర్నూలు నంది పత్రిక.....** సమాజంలో జర్నలిస్టుల పాత్ర ఎంతో ముఖ్యమైనదని ప్రముఖ గ్యాస్ట్రో ఎంట్రాలజీ వైద్యులు శంకర్ శర్మ తెలిపారు. కర్నూలుజిల్లా సమాచార భవన ఆవరణలో జర్నలిస్టుల ప్రమాద భీమాపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమాన్ని డాక్టర్. శంకర్ శర్మ ముఖ్య అతిథిగా వచ్చి విలేకరులకు ప్రమాద భీమా చేయించారు. ఈసందర్భంగా డాక్టర్. శంకర్ శర్మ మాట్లాడుతూ సమాజంలో జరిగే సంఘటనలు విలేకరుల ద్వారా ప్రజలకు తెలుస్తాయన్నారు. రాజకీయ పార్టీలు సొంతంగా ఛానల్స్ పెట్టుకొని ప్రజలను ప్రభావితం చేస్తున్నారన్నారు. ఇలాంటి తరుణంలో సోషల్ మీడియా వచ్చిందని సోషల్ మీడియాపై నియంత్రణ ఎంతైనా అవసరం అని డాక్టర్. శంకర్ శర్మ తెలిపారు. సోషల్ మీడియా పై ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. విలేకరులు వార్తల కోసం నిరంతరం కష్టపడుతుంటారని తెలిపారు. ప్రభుత్వం ప్రవేశపెట్టే పథకాలు సైతం మీడియా ద్వారానే ప్రజలకు చేరుతాయన్నారు. విలేకరులు విధినిర్వహనలో చాలా జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ఈకార్యక్రమంలో యునైటెడ్ ఇండియా ఇన్సూరెన్స్ ప్రతినిధులు రఘుబాబు, చెన్నయ్య, విలేకరులు రామస్వామి, వలి,రంగ,అవినాష్, జాకీర్, శీను, బాష తదితరులు పాల్గొన్నారు.



# రాయలసీమ పేపర్ మిల్లు లోని ప్రభుత్వ భూమిని పేద ప్రజలకు అందిస్తాం..

## ఎంపీ బస్తిపాటి నాగరాజు



**కర్నూలు నంది పత్రిక.......** కర్నూలు రూరల్ మండలం గొందిపర్ల గ్రామంలోని శ్రీ రాయలసీమ పేపర్ మిల్ లో ఉన్న ప్రభుత్వ భూమిని పేద ప్రజలకు అందించేందుకు ఎంపీ బస్తిపాటి నాగరాజు చర్యలు చేపట్టారు.ఇల్లు లేని పేద ప్రజలకు ఇంటి స్థలాలు కేటాయించాలన్న రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం మేరకు పేపర్ మిల్ లోని ప్రభుత్వ భూమి పై రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రి అనగాని ప్రసాద్, జిల్లా కలెక్టర్ డాక్టర్. సిరి దృష్టికి ఆయన తీసుకెళ్లారు...ఈ మేరకు జిల్లా జాయింట్ కలెక్టర్ నూరుల్ కమర్, ఆర్డివో సందీప్, రూరుల్ మండలం ఎంఆర్ఓ రమేష్ బాబు తో కలిసి ఎంపీ నాగరాజు పేపర్ మిల్ లో ని ప్రభుత్వ భూమిని పరిశీలించారు... ఈ సందర్భంగా గతంలో రాయలసీమ పేపర్ మిల్ కు అప్పటి ప్రభుత్వం 60 ఎకరాల ప్రభుత్వ భూమిని కేటాయించందని, ప్రస్తుతం మిల్ మూతపడిన నేపథ్యంలో ప్రభుత్వం కేటాయించిన భూమిని వెనక్కు తీసుకొని పేద ప్రజలకు కేటాయించాలని ఎంపీ అధికారులను కోరారు..అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రతి ఒక్కరికి సొంత ఇళ్లు ఉండేలా కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు... రాయలసీమ పేపర్ మిల్లు లోని ప్రభుత్వ భూమిని పేద ప్రజల ఇళ్లకు అందిస్తామని తెలిపారు.





# అమరజీవి పొట్టి శ్రీరాములు విగ్రహానికి, స్మృతివణం పూర్తి చేయండి

## కూడా చైర్మన్సోమిశెట్టి వెంకటేశ్వర్లు

**కర్నూలు నంది పత్రిక......** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కోసం ప్రాణత్యాగం చేసిటువంటి అమరజీవి పొట్టి శ్రీరాములు విగ్రహాన్ని ఏర్పాటు చేయడం కోసం, మరియు స్మతిపణం నిర్మాణం నిమిత్తం ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడు అమరావతిలో 6.8 ఎకరముల స్థలాన్ని కేటా యించడం జరిగిందనీ, ఇందుకు సంభందించిన నిర్మాణం పనులను మార్చిలోగా పూర్తిచేయవలసినదిగా ఆదేశించారనీ కుడా చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు తెలిపారు. అనంతరం పత్రిక విలేకరులతో మాట్లాడుతూమాట్లాడుతూ రాష్ట్ర ఆర్య వైశ్య కార్పోరేషన్ ఛైర్మన్ దూండీ రాఖేష్ ఈ విషయమై ప్రత్యేక చొరవతో నిర్మాణం పనులు వేగవంతంగా చేపట్టి పూర్తిచేసేందుకు కృషిచేస్తున్నారనీ, అమరజీవి పొట్టి శ్రీరాములు మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఇచ్చిన 6.8 ఎకరాల స్థలంలో పొట్టి శ్రీరాములు స్మృతివనం నిర్మాణం జరుగుతోంది. ఇందులో భాగంగా, పొట్టి శ్రీరాములు మెమోరియల్ పార్క్ ప్రాంగణానికి 58 అడుగుల విగ్రహ పాదాలు చేరుకున్నాయి. ఎటువంటి ఆటంకాలు రాకూడదని కోరుకుంటూ మహిళలు అందరూ కలిసి హారతులు ఇచ్చి పూజలు నిర్వహించారు. పొట్టి శ్రీరాములు 58 రోజుల నిరాహార దీక్షకు గుర్తుగా 58 అడుగుల విగ్రహం నిర్మిస్తున్నారు. ఈ మంచి పనిలో మీరు కూడా భాగస్వాములు కావాలనీ ఆర్యవైశ్య సోదరులకు విజ్ఞప్తిచేస్తూ ప్రతి 1 అంగుళానికి 35,116 విరాళం ఇచ్చి అమరజీవికి మీ నివాళి అర్పించండి.అదేవిధంగా మిగిలిన సామాజికవర్గాల వారుకూడా ఈ బృహత్తర కార్యక్రమానికి తగిన విధంగా ఆర్థికం గా తోడ్పాటునందించి బాగస్వాములు కావాలని విన్నవించడం జరిగినది.



# రాష్ట్ర బడ్జెట్ లో కర్నూలు జిల్లా పెండింగ్ ప్రాజెక్టులకు నిధులు రాబట్టడంలో పాలకులు వైఫల్యం

**కర్నూలు నంది పత్రిక.....** దేశంలోనే అత్యంత వెనుకబడిన కర్నూలు జిల్లా అభివృద్ధి పథంలో నడవాలన్నా రైతులు రైతు కూలీల వలసల నివారించాలన్న జిల్లాలో వేదవతి, గుండ్రేవుల, ఆర్డీఎస్ కుడి కాలువ ప్రాజెక్టుల నిర్మాణం వెంటనే జరగాలని ఎన్నికలకు ముందు మాట్లాడిన కర్నూలు జిల్లా ప్రజాప్రతినిధులు అధికార చేపట్టి పదవులు అనుభవిస్తూ ప్రాజెక్టుల నిర్మాణానికి నిధులు రాబట్టడంలో జిల్లా ప్రజా ప్రతినిధులు వైఫల్యం చెందారని ఏపీ రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి కె జగన్నాథం, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి ఎస్ మునెప్ప లు విమర్శించారు రాష్ట్ర బడ్జెట్ లో జిల్లా అభివృద్ధికి నిధులు రాబట్టడంలో వైఫల్యం చెందిన పాలకుల నిర్లక్ష్యానికి వ్యతిరేకంగా విద్యార్థి, యువజన, కార్మిక, రైతు సంఘాల ఆధ్వర్యంలో స్థానిక కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ఏఐవైఎఫ్ నగర కార్యదర్శి బిషన్న అధ్యక్షత వహించగా ఈ కార్యక్రమంలో పాల్గొన్న జగన్నాథం మునెప్పలు మాట్లాడుతూ 2024 ఎన్నికలకు ముందు ఎన్నికల ప్రచారంలో జిల్లాకు వచ్చిన అప్పటి ప్రతిపక్ష నాయకుడు నారా చంద్రబాబు నాయుడు గతంలో మన హాయంలో ప్రారంభించిన వేదవతి, గుండ్రేవుల, ఆర్డీఎస్ కుడికాలవలకి నిర్మాణానికి వైసీపీ ప్రభుత్వం కక్ష సాధింపుతో నిధులు కేటాయించలేదని, ప్రాజెక్టుల నిర్లక్ష్యం వల్ల జిల్లాలో కరువు విలయ తాండవం చేస్తుందని వలసలు పెరిగిపోయాయని బాధపడిన చంద్రబాబు నాయుడు మన ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే వీటిని పూర్తి చేసి కర్నూలు జిల్లాను సస్యశ్యామలం చేస్తానని హామీ ఇచ్చి అధికారం చేపట్టి రెండు సంవత్సరాలు గడుస్తా ఉన్న వీటి గురించి మాట్లాడకపోవడం దారుణం అన్నారు జిల్లా ప్రజా ప్రతినిధులు వారి అధికారాన్ని సుస్థిరం చేసుకోవడానికి ప్రాజెక్టులు ఉపయోగపడుతున్నాయి తప్ప వాటిని పూర్తి చేసి జిల్లాను కరువు నుండి కాపాడుదామని ఆలోచన జిల్లా ప్రజా ప్రతినిధులకు లేదని వారు విమర్శించారు 14వ తేదీన రాష్ట్ర అసెంబ్లీలో ఆర్థిక శాఖ మంత్రి ప్రవేశపెట్టిన రాష్ట్ర బడ్జెట్ లో ఈ ప్రాజెక్టులకు నిధుల కేటాయించకపోవడం దారుణం అన్నారు ఇంకా బడ్జెట్ సమావేశాలు జరుగుతా ఉన్నాయి కావున బడ్జెట్ ను సవరించి జిల్లా పెండింగ్ ప్రాజెక్టులకు నిధులు కేటాయించే జిల్లా ప్రజా ప్రతినిధులు గళం విప్పాలని వారు డిమాండ్ చేశారు .ఈ కార్యక్రమంలో జిల్లా డిహెచ్ పిఎస్ కార్యదర్శి సి మహేష్, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు శ్రీరాములు, శ్రీనివాసులు ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు సోమన్న డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి అబ్దుల్లా, ఏఐఎస్ఏ రాష్ట్ర కార్యదర్శి నాగార్జున, ఏపీ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి డి శ్రీనివాసరావు లు మాట్లాడుతూ ప్రస్తుత అసెంబ్లీ సమావేశాల్లో రాష్ట్ర బడ్జెట్ సవరణలు చేసి కర్నూలు జిల్లా పెండింగ్ ప్రాజెక్ట్ ల కోసం నిధులు సాధించే విధంగా జిల్లా ప్రజా ప్రతినిధులు కృషి చేయాలని లేనిపక్షంలో స్థానిక ప్రజా ప్రతినిధులు జిల్లా ద్రోహులుగా మిగులుతారని వారు హెచ్చరించారు, పెండింగ్ ప్రాజెక్టులకు నిధులు రాబట్టడంతోపాటు పారిశ్రామిక హబ్ అయినా ఓర్వకలలో త్వరితగతిన పరిశ్రమలు స్థాపించి స్థానిక యువతకి 80 శాతం ఉద్యోగ అవకాశాలు కల్పించే విధంగా జీవో తేవడం కోసం రాష్ట్ర ప్రభుత్వం పై ఒత్తిడి చేసి సాధించాలని వారు సూచించారు ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నగర అధ్యక్షులు వెంకటేశు కార్యదర్శి టి రామాంజనేయులు, ఏఐవైఎఫ్ నగర అధ్యక్షులు నాగరాజు, ఏఐఎస్ఎఫ్ నగర కార్యదర్శి అశోక్, డివైఎఫ్ఐ నగర నాయకులు హుస్సేన్ భాష, ఏఐవైఎఫ్ నగర నాయకులు అఖిల్, కలాకర్, శ్రీకాంత్, వలి ఆనంద్ రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.




# హెచ్ఎమ్ జ్యూవెలర్స్ షాపులో వెండి పట్టీలు దొంగతనం చేసిన ఇద్దరు మహిళలు అరెస్ట్



**నంద్యాల ప్రతినిధి. నంది పత్రిక. ఫిబ్రవరి 18** :నంద్యాల జిల్లా ఎస్పీ సునీల్ షెరాన్ ఆదేశాల మేరకు నంద్యాల ఎస్డిపిఓ మందా జావళి ఆల్ఫోన్సారి పర్యవేక్షణలో, నంద్యాల జిల్లా, నంద్యాల 1 టౌన్ పోలీస్ స్టేషన్ సిఐ సిబ్బంది కలిసి, బంగారు షాపులలో దొంగతనాలకు పాల్పడుతున్న ఇద్దరు ఆడవాళ్ళను అరెస్టు చేసి, వారి నుండి సుమారు 17 తులాల వెండి పట్టీలను స్వాధీనము చేసుకునట్లు నంద్యాల 1 టౌన్ ఇన్స్పెక్టర్ సుధాకర్ రెడ్డి తెలిపారు.నంద్యాల 1 టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని 12.02.2026 వ తేదీ మధ్యాహ్నం సుమారు 12.30 గంటల సమయంలో, బంగారు అంగళ్ళ వీధిలో ఉన్న హెచ్ఎమ్ జ్యూవెల్లర్స్ షాపులోకి ఇద్దరు ఆడవాళ్ళు వెండి పట్టీలు కొనుగోలు చేయడానికి వచ్చినట్లు నటించి, షాపులో సుమారు 17 తులాలు గల వెండి పట్టీలను దొంగిలించినారని, ఈ ఘటనపై బాధితుడు ఫిర్యాదు చేయగా, కేసు నమోదు చేసి, దర్యాప్తు సమయంలో లభించిన సిసి పుటేజ్ ఆధారంగా బుధవారం ఉదయం 11.30 గంటలకు, నంద్యాల టౌన్, ఆర్టీసీ బస్ స్టాండ్ ఔట్ గేట్ సమీపములో మదనపల్లికు చెందిన వేముల జ్యోతి, వేముల నరసమ్మలను అరెస్టు చేసి, వారి వద్ద నుండి దొంగిలించబడిన సుమారు 17 తులాలు గల వెండి పట్టీలను స్వాధీనం చేసుకునట్లు నంద్యాల 1 టౌన్ ఇన్స్పెక్టర్ సుధాకర్ రెడ్డి తెలిపారు.వారి ఇద్దరి నుండి స్వాధీనం చేసుకున్న వెండి వస్తువులు;1. సుమారు 17 తులాలు గల రెండు జతల వెండి పట్టీలువీరిపై గతంలో నెల్లూరు, మరియు తిరుపతి ప్రాంతాలలో కూడా కేసులు వున్నాయి.ఈ కేసు నమోదు అయిన వారం రోజుల్లో ఛేదించిన నంద్యాల 1 టౌన్ ఇన్స్పెక్టర్ సుధాకర్ రెడ్డిని వారి సిబ్బందిని నంద్యాల జిల్లా ఎస్పీ సునీల్ షెరాన్ ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా నంద్యాల 1 టౌన్ ఇన్స్పెక్టర్ సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ విలువైన వస్తువులను సురక్షితంగా ఉంచుకోవాలి.షాప్ లు బిజినెస్ ఎస్టాబ్లిష్మెంట్స్ లలో మంచి రిజల్యూషన్ కల సీసీ కెమరాలు పెట్టుకోవాలి.అనుమానాస్పద వ్యక్తుల సమాచారాన్ని వెంటనే పోలీసులకు తెలియజేయాల న్నారు.

# శాంతిరాం ఇంజనీరింగ్ కాలేజ్‌లో ఏఐ హ్యూమనాయిడ్ రోబోట్ డిజైన్ శిక్షణ







**నంద్యాల ప్రతినిధి. ఫిబ్రవరి 18 . (నంది పత్రిక ):** నంద్యాలలోని శాంతిరాం ఇంజనీరింగ్ కాలేజ్లో సిడిసి మరియు ఈసిఈ విభాగాల సంయుక్త ఆధ్వర్యంలో ఏఐ హ్యూమనాయిడ్ రోబోట్ డిజైన్" అనే రెండు రోజుల శిక్షణ కార్యక్రమం ఫిబ్రవరి 18 నుంచి 19, 2026 వరకు నిర్వహించడుచున్నది.ఈ కార్యక్రమానికి రోబోటిక్స్ మరియు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ శిక్షకులు కే. సందీప్ ముఖ్య వనరుల వ్యక్తిగా పాల్గొని, హ్యూమనాయిడ్ రోబోట్ రూపకల్పన, ఏఐ వినియోగం మరియు రోబోటిక్స్ అవసరంపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. భవిష్యత్ సాంకేతిక అభివృద్ధిలో రోబోటిక్స్ కీలక పాత్రను పోషిస్తుందని ఆయన వివరించారు.కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ డా. ఎం.వి. సుబ్రహ్మణ్యం హాజరై, విద్యార్థులు రోబోటిక్స్ రంగంలో నైపుణ్యాలను పెంపొందించుకుని ఆవిష్కరణల దిశగా ముందుకు సాగాలని ప్రోత్సహించారు. కార్యక్రమంలో విభాగాధిపతి డా. వై. మల్లికార్జున రావు, డీన్ డా. జె. డేవిడ్ సుకీర్తి కుమార్, కార్యక్రమ సమన్వయకర్త కె. వినోద్ కుమార్, అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.ఈ శిక్షణ కార్యక్రమం ద్వారా విద్యార్థులు ఏఐ మరియు రోబోటిక్స్ రంగాల్లో ప్రాయోగిక అవగాహనను పొందారని నిర్వాహకులు తెలిపారు.

# జనవాసాల్లో పందుల పెంపకం నిషేధం

### యుఎల్‌బి మానిటరింగ్ కమిటీలో కమిషనర్ పి.విశ్వనాథ్

### శివారు ప్రాంతాలకు తరలింపు తప్పనిసరి

### ప్రత్యామ్నాయ స్థలాల కేటాయింపునకు చర్యలు

**కర్నూలు నంది పత్రిక.......** నగర పరిధిలో జనవాసాల్లో పందుల పెంపకానికి ఏమాత్రం అనుమతి లేదని, ప్రజా ఆరోగ్య పరిరక్షణ దృష్ట్యా పందులను తప్పనిసరిగా శివారు ప్రాంతాలకు తరలించాల్సిందేనని నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్ స్పష్టం చేశారు. పందుల పెంపకానికి ప్రత్యామ్నాయంగా శివారు ప్రాంతాల్లో స్థలాలను కేటాయించే చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. వెంకటరమణ కాలనీలోని నగరపాలక కార్యాలయంలో యుఎల్‌బి స్థాయి మానిటరింగ్ కమిటీ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. ఉన్నత న్యాయస్థానాల మార్గదర్శకాలు, ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం జనవాసాల్లో పందుల పెంపకానికి అవకాశం లేదని తెలిపారు. పందుల పెంపకానికి బస్తాపాడు గ్రామంలో నాలుగు ఎకరాల భూమిని కేటాయించే అంశాన్ని ప్రతిపాదించగా, పెంపకదారులు మరో రెండు ప్రాంతాల్లో స్థలాలు ఇవ్వాలని కోరిన విషయాన్ని పరిశీలించి సాధ్యాసాధ్యాలను నివేదికగా సమర్పించాలని రెవెన్యూ శాఖ అధికారులను ఆదేశించారు. శివారు ప్రాంతాల్లో చూపిన ప్రదేశాలకు పందులను తరలించడం తప్పనిసరిగా అమలు చేయాలని స్పష్టం చేశారు.సమావేశంలో తహసీల్దార్ డి.రవికుమార్, 2వ పట్టణ పోలీస్ స్టేషన్ సిఐ నాగరాజు రావు, పశుసంవర్ధక శాఖ ఏడి బి.మల్లన్న, డిప్యూటీ డైరెక్టర్ జి.మాధవ్, డిప్యూటీ తహశీల్దార్ ఆర్.విష్ణు ప్రసాద్, మేనేజర్ చిన్నరాముడు, ప్రజారోగ్య అధికారి డాక్టర్ నాగ ప్రసాద్ బాబు తదితరులు పాల్గొన్నారు.



# అపోలో ఫార్మసీలో పురుగులున్న 'కంప్లాన్' అమ్ముతూ చిన్నపిల్లల. ప్రజల ఆరోగ్యాలతో చలగాటమాడుతున్న అపోలో ఫార్మసిలను అధికారులు సీజ్ చేయాలి -సిపిఐ



**నంద్యాల ప్రతినిధి. ఫిబ్రవరి 18 . (నంది పత్రిక ):** జిల్లావ్యాప్తంగా అపోలో ఫార్మసీ షాపులపై ఫుడ్ కమిషన్ చైర్మన్ దాడులు చేసి వాటిలో ఉన్న నాణ్యతలేని సరుకులను స్వాధీనం చేసుకొని షాపులను సీజ్ చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్. రంగనాయుడు డిమాండ్ చేశారు.నందికొట్కూరు పట్టణంలోన అపోలో ఫార్మసీలో నాణ్యత లేని, పురుగులు పట్టిన ఆహార పదార్థాలను విక్రయించి ప్రజల ఆరోగ్యంతో చెలగాటమాడుతున్నారని పట్టణానికి చెందిన ఒక వినియోగదారుడు అపోలో ఫార్మసీలో కొనుగోలు చేసిన 'కంప్లాన్' పౌడర్ ప్యాకెట్‌లో పురుగులు ఉండటాన్ని గమనించి, సిబ్బందికి చూపించారని అయితే, సిబ్బంది తమ తప్పును సరిదిద్దుకోకుండా, "దీనిని ఇష్యూ చేయవద్దు, రీప్లేస్ చేస్తామని అంటూ అత్యంత నిర్లక్ష్యంగా సమాధానం ఇవ్వడం దుర్మార్గమని "అపోలో వంటి అంతర్జాతీయ సంస్థలు ప్రజల ప్రాణాలను పణంగా పెట్టి వ్యాపారం చేయడం అమానుషమని చిన్న పిల్లలు తాగే పానీయాల్లో పురుగులు రావడం యాజమాన్య వైఫల్యానికి నిదర్శనమని దీనిపై ప్రశ్నించిన వినియోగదారునిపై నిర్లక్ష్యంగా వ్యవహరించడం సహించరాని చర్య అని మండిపడ్డారు.జిల్లా వ్యాప్తంగా ఆహార భద్రతా అధికారులు అపోలో ఫార్మసీ ల పై దాడులను నిర్వహించి నకిలీ సరుకులు ఉన్న, స్టాక్ మొత్తాన్ని తనిఖీ చేయాలని.అలాంటి ఉత్పత్తి దారుల పై,నిబంధనలు ఉల్లంఘించిన అపోలో ఫార్మసీ లైసెన్స్‌ను రద్దు చేసి బాధ్యతారాహిత్యంగా మాట్లాడిన సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకోవాలని తక్షణమే అధికారులు స్పందించి సదరు సంస్థపై చర్యలు తీసుకోకపోతే, సిపిఐ ఆధ్వర్యంలో జిల్లావ్యాప్తంగాఆందోళనలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

# ఔషధమొక్కల సాగుతో ఆర్థికభరోసా



## విస్తృత పర్యటనలో సిఈఓ చంద్రశేఖర్

**కర్నూలు, నంది పత్రిక......** ఔషధ మొక్కల సాగుతో రైతులకు ఆర్థిక భరోసా ఖాయమని ఏపీ ఔషధ మొక్కలు, సుగంధ ద్రవ్యాల బోర్డు ముఖ్య కార్యనిర్వహణాధికారి (సిఈఓ) ఆవుల చంద్రశేఖర్ అన్నారు. వరుసగా మూడు రోజులపాటు రాయలసీమ జిల్లాల్లో క్షేత్రస్థాయి పర్యటనలను విస్తృతంగా సాగించారు. తిరుపతి, అన్నమయ్య, శ్రీసత్యసాయి, అనంతపురము, కర్నూలు జిల్లాల రైతులతో ఆయన నేరుగా కలిసి మాట్లాడారు. కర్నూలు జిల్లాలో ఔషధ మొక్కలు సాగుచేస్తున్న పొలాలకు బుధవారం స్వయంగా వెళ్లి పరిశీలించారు. అధిక దిగుబడి సాధించిన రైతులను ప్రత్యేకంగా అభినందించారు. మార్కెటింగ్ అవకాశాలను, మెళకువలను వారికి వివరించారు. పలుచోట్ల ఔషధ తయారీ పరిశ్రమలను, కృషి విజ్ఞాన కేంద్రం, పరిశోధనాశాలలను సిఈఓ సందర్శించారు. బుధవారం ఉదయం అనంతపురము జిల్లా కసాపురంలో నెట్టికంటి ఆంజనేయస్వామి క్షేత్రాన్ని దర్శించి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కర్నూలు జిల్లా ఆలూరు, అత్తి బెళగల్, జోహారాపురం, మంత్రాలయం, బనవాసి లోని కృషి విజ్ఞాన కేంద్రంలో పర్యటించారు. ఆచార్య ఎన్.జి రంగ వ్యవసాయ విశ్వవిద్యాలయం వారి విత్తన జన్యు పదార్థ కేంద్రము, అశ్వగంధ విత్తన ఉత్పత్తి నర్సరీలను పరిశీలించారు. ఆధునిక పద్ధతుల్లో వర్మీ కంపోస్ట్ తయారీని, తేనె ఉత్పత్తి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సిఈఓ వెంట ఉప సిఈఓ ప్రదీప్, కార్తీక్, సమన్వయకర్త రాఘవేంద్ర చౌదరి, పలువురు అధికారులు, రైతులు వున్నారు. తుంగభద్ర నది పరివాహక ప్రాంతంలో ఇసుక, మట్టి, వేర్లను ఏపీఎంఏపీ బోర్డు సిఈఓ ఆవుల చంద్రశేఖర్ పరిశీలించారు. గుజరాత్ నుంచి తీసుకొచ్చిన వల్లభ రకం, అశ్వగంధ పంట అధిక దిగుబడి సాధించడం పట్ల రైతులను అభినందించారు. కర్నూలు జిల్లాలో సాగవుతున్న ఔషధపంట కోతకు వచ్చిన సమయంలో, పుష్టి ఎలా వుందని అడిగి తెలుసుకున్నారు. పంట దిగుబడిని గోదాముల్లో గల నిల్వచేయాలో వివరించారు. నూతన పరిశోధనలను కొనసాగించాలని వ్యవసాయ శాస్త్రవేత్తలు, పరిశోధక



విద్యార్థులను ప్రోత్సహించారు. జిల్లాలో కుసుమ పంట బాగా రావడంతో దాని ప్రయోజనాలను సిఈఓ చంద్రశేఖర్ ప్రత్యేకంగా వివరించారు. కుసుమ నూనె, పూలు, విత్తనాలు వైద్యానికి ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. రక్త ప్రసరణ మెరుగుదల, రుతుస్రావం క్రమబద్ధీకరణ, చెడు కొవ్వు నియంత్రణ, గుండె జబ్బుల నివారణకు వాడతారని చెప్పారు. రక్తం గడ్డకట్టకుండా ఉండటానికి చర్మవ్యాధుల చికిత్సకు, ఎముకల పటుత్వానికి, కీళ్లనొప్పుల నియంత్రణకు, రక్తశుద్ధికి, జ్వరం తగ్గడానికి ఇది పనికొస్తాయన్నారు.

# ఏబీవీపీ ఆధ్వర్యంలో ఘనంగా శివాజీ జయంతి

### -చత్రపతి శివాజీ జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలి



**నంద్యాల ప్రతినిధి. ఫిబ్రవరి 18 . (నంది పత్రిక ):** నంద్యాల నగరంలోని స్థానిక సంజీవ నగర్ గేటు సమీపంలో గల, రామకృష్ణ విద్యా సంస్థల ప్రాంగణం, స్వామి వివేకానంద ఆడిటోరియంలో అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ నంద్యాల శాఖ తరపున, చత్రపతి శివాజీ జయంతి కార్యక్రమం ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమంలో ప్రధాన వక్తగా, ఆర్ఎస్ఎస్ విభాగ్ సహ సంపర్క ప్రముఖులు రామకృష్ణ మాట్లాడుతూ, చత్రపతి శివాజీ జీవితాన్ని మనమందరం ఆదర్శంగా తీసుకొని, ఇలాంటి మహనీయుల అడుగుజాడల్లోనే నడవాలని చెబుతూ, చత్రపతి శివాజీ మహారాజ్ జీవిత ఘట్టాలను విద్యార్థులకు , కళ్ళకు కట్టినట్లుగా వివరించారు. ఈ కార్యక్రమంలో రామకృష్ణ విద్యా సంస్థల అధినేత రామకృష్ణారెడ్డి , కళాశాల యాజమాన్యం, ఏబీవీపీ భాగ్ కన్వీనర్ లక్ష్మీ నరసింహ, నగర సహకార్యదర్శి మనేష్, విద్యార్థులు పాల్గొన్నారు.

# పార్నపల్లెలో ఎంపీడీవో

**బండి ఆత్మకూరు నంది పత్రిక ఫిబ్రవరి 18:** బండి ఆత్మకూరు మండలం పరిధిలో ఉన్న పార్నపల్లె గ్రామాన్ని ఎంపీడీవో గాయత్రి బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా సచివాలయ సిబ్బందికి సంబంధించిన అటెండెన్సు పరిశీలించారు. యూనిఫైడ్ సర్వేను త్వరితగతిన పూర్తి చేయాలని, పెండింగ్ సర్వేలన్నీ కూడా పూర్తిచేయాలని సూచించారు. గ్రామంలో జరుగుతున్న ప్రత్యేక ఆధార్ క్యాంపును కూడా ఎంపీడీవో పరిశీలించారు. అనంతరం లింగాపురం బండి ఆత్మకూరు గ్రామాలను సందర్శించి యూనిఫైడ్ సర్వే నిర్వహిస్తున్న తీరును ఆమె పరిశీలించారు. ఎంపీడీవో వెంట డిప్యూటీ ఎంపీడీవో చంద్రమౌళి కూడా ఉన్నారు.



# తెలంగాణ మున్సిపల్ ఎన్నికల్లో సత్తా చాటిన బీసీలు!

తెలంగాణలో ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో వెనుకబడిన వర్గాలు (బీసీలు) అద్భుతమైన విజయాన్ని నమోదు చేశాయి. రాష్ట్రవ్యాప్తంగా 61 శాతానికి పైగా వార్డులు, డివిజన్లను బీసీ అభ్యర్థులు కైవసం చేసుకున్నారు. వాస్తవానికి మున్సిపాలిటీల్లో బీసీలకు 28.22 శాతం, కార్పొరేషన్లలో 35.25 శాతం సీట్లు మాత్రమే రిజర్వ్ చేయగా, రిజర్వేషన్లను మించి జనరల్ స్థానాల్లోనూ వారు గెలుపొందడం విశేషం. ఈ ఫలితాలపై బీసీ కమిషన్ చైర్మన్ జి. నిరంజన్‌తో పాటు సభ్యులు రాపోలు జయప్రకాశ్, తిరుమలగిరి సురేందర్, రంగూ బాలలక్ష్మి హర్షం వ్యక్తం చేశారు. బీసీ వర్గాల్లో పెరిగిన రాజకీయ చైతన్యానికి ఈ విజయాలే స్పష్టమైన నిదర్శనమని వారు అభిప్రాయపడ్డారు. ఫిబ్రవరి 11న 116 మున్సిపాలిటీలు, 7 కార్పొరేషన్లకు ఎన్నికలు జరగ్గా, 13న ఫలితాలు వెలువడిన సంగతి తెలిసిందే. ఇటీవల జరిగిన పంచాయతీ ఎన్నికల్లోనూ బీసీ అభ్యర్థులు 52.75 శాతం సీట్లు గెలుచుకున్నారని కమిషన్ గుర్తుచేసింది. ఇదే స్ఫూర్తితో త్వరలో జరగనున్న జడ్పీటీసీ, ఎంపీటీసీ, జీహెచ్ఎంసీ ఎన్నికల్లోనూ బీసీలు భారీ సంఖ్యలో గెలుపొందుతారని ఆశాభావం వ్యక్తం చేశారు. రాష్ట్ర జనాభాలో బీసీలు 56.33 శాతం ఉన్నారని, వారికి 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ రాష్ట్ర అసెంబ్లీ చేసిన చట్టం కేంద్రం వద్ద పెండింగ్‌లో ఉందని కమిషన్ పేర్కొంది.

# గెలివి,బద్రిశెట్టి వివాద స్థలం కు ల్యాండ్ కన్వర్షన్ లేని స్థలానికి విఎల్టీ వేసిన ఘనుడు.

**21 వార్డ్ పరిధిలోని స్థలానికి...22 వార్డ్ మున్సిపల్ రెవెన్యూ అడ్మిన్ విఎల్టీ ఎలా వేశారు.**
**అడ్మిన్ తప్పిదాన్ని చూసుకోకుండా గుడ్డిగా విఎల్టీ వేసిన అధికారులు.**
**ఉద్యోగుల తప్పిదాలకు రెండు వర్గాల మధ్య స్థల వివాదం.**
**నాడు మంత్రి ఫరూక్ స్థలానికి విఎల్టీ..నేడు గెలివి,బద్రిశెట్టి వివాద స్థలానికి విఎల్టీ.**
**రెవెన్యూ అధికారులు నిర్లక్ష్యానికి కార్గిల్ యుద్ధవీరుడు ఆత్మహత్య.**
**నేడు రెండు వర్గాల మధ్య స్థల వివాదానికి ఆజ్యం పోశారు.**
**పైసలు ఇస్తే ఏమైనా చేస్తారా.**

నంద్యాల సిటీ బ్యూరో ఫిబ్రవరి 18( నంది పత్రిక ) నంద్యాల జిల్లా కావడంతో భూములకు,స్థలాలకు రెక్కలు వచ్చాయి.రియల్ ఎస్టేట్ వ్యాపారం కుదేలు అయిన స్థలాలకు మంచి డిమాండ్ ఉంది.స్థలాల ధరలు అధిక పెరిగిపోవడంతో కబ్జాలు సైతం పెరిగిపోతున్నాయి.కొందరు ప్రభుత్వ ఉద్యోగులు సైతం ఖాళీ స్థలాల వివరాలు కబ్జా దారులకు సమాచారం చేరవేస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.నంద్యాలలో పెద్దల ఆస్తులే అధికంగా ఉన్నాయి.కొన్ని కుటుంబాలకు నంద్యాలలో స్థలాలు ఎక్కడ ఉన్నాయో వారి వారసులకు తెలియకపోవడం విశేషం.కొందరు తమ పిల్లలకు సాఫ్ట్వేర్ రంగంలో ఉద్యోగం రావడంతో హైదరాబాద్,చెన్నై,బెంగళూరు,విదేశాల్లో స్థిరపడ్డారు.దూర ప్రాంతాల్లో ఉండడం,నంద్యాలలో ఉన్న వారి స్థలాలు పై కొందరు కబ్జా దారుల కన్నుపడడం,కబ్జా చేయడం వివాదాలకు కేరాఫ్ అడ్రెస్స్ గా మారిపోయింది.మది వైపు ఖాళీ స్థలాల వివరాలు కొన్ని ప్రభుత్వ శాఖల్లోని సిబ్బంది కబ్జా దారులకు సమాచారం ఇవ్వడం వల్లే నకిలీ డాక్యుమెంట్స్ సృష్టించి కబ్జాలకు పాల్పడుతున్నట్టు సమాచారం.ఈ నేపథ్యంలోనే నంద్యాల పట్టణ శివారు లోని చాబోలు రహదారిలో 75 సెంట్ల స్థల వివాదం జరుగుతుంది.ఆ స్థలం మాదే అని ఒక వర్గానికి చెందిన గెలివి,బద్రిశెట్టి వర్గం పేర్కొంటున్నారు.మరో వర్గం ఊరకుంద ఈ స్థలం మాదే అంటూ గత ఆరునెలల క్రితం ఎస్ స్థలం వద్ద ఘర్షణ వాతావరణం నెలకొంది.ఒక వర్గం భారీ సంఖ్యలో వచ్చి మరో వర్గం కట్టిన గోడను పగల గొట్టి వారిపై దాడి చేసిన విషయం విదితమే.ఈ స్థలం సమస్య అధికారుల దృష్టికి వెళ్ళింది.ప్రస్తుతం కోర్టు పరిధిలో ఉన్నట్టు ఇరువర్గాలు చెప్పుకొస్తున్నారు.కొద్ది రోజులు సద్దుమణిగిన వ్యవహారం మున్సిపల్ అధికారుల నిర్వాహం తో మరో సారి ఇరువర్గాల మధ్య ఘర్షణ వాతావరణం నెలకొంది.గెలివి,బద్రిశెట్టి వర్గానికి మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానందరెడ్డి మద్దతు ఇవ్వడంతో నిన్న జరిగిన ఘర్షణ వాతావరణంలో మున్సిపల్ అధికారుల తప్పిదం కొట్టొచ్చినట్టుగా కనిపించింది. స్థలానికి ల్యాండ్ కన్వర్షన్ లేని దానికి విఎల్టీ ఎలా ఇచ్చారు అని భూమా మున్సిపల్ కమిషనర్ బండి శేషన్న కు ఫోన్ లో సమాచారం అడిగితే సమాధానం ఇవ్వలేదని చెప్పారని మీడియాకు తెలియజేశారు. వివాదానికి కారణం మున్సిపల్ అధికారుల నిర్లక్షం స్పష్టంగా కనిపిస్తుంది.వాస్తవానికి మున్సిపల్ రెవెన్యూ అధికారులు విఎల్టీ( ఖాళీ స్థలానికి పన్ను), పేరు మార్పు చేసుకోవాలంటే తప్పనిసరిగా అగ్రిమెంట్,లింక్ డాక్యుమెంట్,నోటరీ,ఆదార్ కార్డ్,ఆ స్థలంలో యజమాని నిలబడిన ఫోటో సచివాలయంలో అందించాల్సివుంది.వాటిని అక్కడనుంచి మున్సిపల్ రెవెన్యూ ఇన్స్పెక్టర్,రెవెన్యూ అధికారి లాగిన్లకు వెళతాయి.వాటిని వారు క్షుణ్ణంగా పరిశీలించి అక్కడికి వెళ్లి పూర్తి సమాచారం నిర్ధారణ చేసుకొని అన్ని కరెక్ట్ గా ఉంటే మున్సిపల్ కమిషనర్ లాగిన్ కు వెళ్ళిన తర్వాత అన్ని కరెక్ట్ గా ఉంటే ఆయన లాగిన్ నుంచి ఒకే చేస్తారు ఇది అసలు కథ.ఇక్కడ జరిగింది మాత్రం చాలా తప్పిదం జరిగినా ఒక్కరు కాదు ఏకంగా ముగ్గురు అధికారులు పరిశీలించారో లేదో ,మరో విచిత్రం ఏమిటి కోర్ట్ పరిధిలో ఉంటే విఎల్టీ ఎవడు వేయరు.అలాంటిది వెంటనే విచారణ చేయకుండాజ్ విఎల్టీ వేసేశారు.ఇక్కడే అసలు కథ నడిచింది.ఆరు నెలలుగా ఆ స్థలం వివాదానికి కేరాఫ్ అడ్రెస్స్ గా మారిపోయింది.ఆ స్తలం వద్దకు చిన్న పిల్లవాడు చూసినా స్థలం సమస్య ఉందని చెపుతారు.అలాంటిది మున్సిపల్ రెవెన్యూ అధికారులు పరిశీలించారో లేదో అర్థం కానీ విషయం.ఇక్కడే అందరికీ మైండ్ బ్లాక్ అయ్యే కథ నడిచింది.వాస్తవానికి ఈ స్థలం 21 వార్డ్ పరిధిలోకి వస్తుంది,ఒక వేళ విఎల్టీ వేయాలంటే ఎస్ వార్డ్ సచివాలయం అడ్మిన్ వేయాలి కానీ 21 వార్డ్ పరిధిలో ఉన్న స్థలానికి 22 వార్డ్ అడ్మిన్ విఎల్టీ ఎలా వేశారో వారికే తెలియాలి.స్వలాభం కోసం ఆ అడ్మిన్ ఒక వేళ ఫైల్ మూవ్ చేస్తే రెవెన్యూ ఇన్స్పెక్టర్,రెవెన్యూ అధికారి,మున్సిపల్ కమిషనర్ లాగిన్లకు వచ్చినప్పుడు గుడ్డిగా విఎల్టీ ఎలా వేశారో వారికే తెలియాలి.ఈ విషయం భూమా అక్కడికి చేరుకోవడంతో తీగలగితే డొంక అంతా కదిలినట్టు మున్సిపల్ అధికారుల ధన దాహం,నిర్లక్షం బట్ట బయలైంది.గతంలో కార్గిల్ యుద్ధవీరుడు దౌలత్ ఖాన్ సైతం మున్సిపల్ రెవెన్యూ కార్యాలయం చుట్టూ తిరిగి,తిరిగి,ఆ కార్యాలయం ముందే గుండెపోటుతో మృతి చెందారు.దేశం కోసం,ప్రజలకోసం సరిహద్దుల్లో కంటిమీద కునుకు లేకుండా కాపాడే వారికి అధికారుల నిర్లక్ష్యానికి గుండె పోటుతో మరణించినా అందుకు కారకులైన వారిపై నేటి వరకు చర్యలు లేవు.ఈ సంఘటన మరిచిపోకముందే సాక్షాత్తు న్యాయ శాఖ మంత్రి ఎన్.ఎం.డి.ఫరూక్ కు సంబంధించిన స్థలం కు మరొకరి పేరుమీద విఎల్టీ వేయడం,బట్టబయలు కావడంతో ముగ్గురు అధికారులు సస్పెండ్ అయ్యారు.ఇటీవల జరిగిన రెండు సంఘటనలు జరగకుండే మరో సంఘటన జరగడంతో ప్రజలు భయపడుతూ మా స్థలాలకు దిక్కు ఎవరు అని ప్రశ్నించుకుంటున్నారు.ఉన్నతాధికారులు క్రింది స్థాయి సిబ్బందిపై కాకుండా బాధ్యులైన అధికారులపై శాఖాపరమైన చర్యలు తీసుకుంటే మరో సారి ఇలాంటి సంఘటనలు పునరావృతం కావు.నంద్యాల మున్సిపాలిటీలో ఖాళీ స్థలం పన్ను,పేరు మార్పు చేసుకోవాలంటే సచివాలయం తో పాటు ఆ శాఖ అధికారులకు భారీగా ఇచ్చుకుంటేనే ఫైల్స్ ఒకే చేస్తారు.పైసలు ఇవ్వకుంటే ముందుగానే సచివాలయంలో ఫైల్ ఆన్లైన్ లో నమోదు చేయరని కొందరు బాధితులు పేర్కొంటున్నారు.ఇటీవల కాలంలో పట్టణంలోని ఓ సచివాలయంలో ఫైల్ ఒకే చేయాలంటే నాకు 10 వేలు ఇస్తే ఒకే చేస్తాను,మరలా అధికారులకు కూడా ఇవ్వాలని చెప్పడంతో వారు ఫైల్స్ వెనక్కి తీసుకున్నట్టు సమాచారం.ప్రభుత్వ జీతాలు తీసుకుంటూ వచ్చిన వారికి పని చేయకుండా,ప్రభుత్వానికి గండి కొడుతూ వారి స్వలం కోసం చికెన్ వారిపై తప్పక శాఖా పరమైన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.21 వార్డ్ పరిధికి వస్తుందా,22 వార్డ్ పరిధికి వస్తుందా, ఎవరు విఎల్టీ వేశారో పూర్తిగా దర్యాప్తు చేస్తే అసలు విషయం బయటపడుతుంది.మరో విశేషం ఏమంటే ఈ స్థల సమస్య హాట్ టాపిక్ గా ఉన్న నెల క్రితమే విఎల్టీ వేసినట్టు తెలుస్తోంది.మున్సిపల్ రెవెన్యూ ఘనులకు సన్మానం చేయాల్సిందే.

# పూర్వ విద్యార్థిని దాతృత్వం



నంద్యాల ప్రతినిధి. ఫిబ్రవరి 18 . (నంది పత్రిక ):మోడల్ ప్రైమరీ స్కూల్, నంద్యాల రాయమాల్పురం పాఠశాలకు పూర్వ విద్యార్థిని నంద్యాల జయమ్మ 5000/- విలువచేసే రెండు ఎస్ ట్రైప్ చైర్స్ లను ప్రాధానోపాధ్యాయుడు లక్ష్మణ్ నాయిక్ కు అందజేశారు. మరియు విద్యాభిమానులు షేక్ తూర్పునాటి హుస్సేన్ భాష పాఠశాల అభివృద్ధి కోసం 1000/- విరాళం అందజేశారు..కార్యక్రమంలో నంద్యాల రమేష్,టైలర్ అజీమ్, లక్ష్మీదేవి, సిద్దమ్మ మరియు ఉపాధ్యాయులు ఓబయ్య, సత్యవతమ్మ, విద్యార్థులు హాజరైనారు.

# అభాండ తాండలో రేషన్ దుకాణం ఏర్పాటు చేయాలి.



నంద్యాల సిటీ బ్యూరో ఫిబ్రవరి 18 ( నంది పత్రిక ) నంద్యాల జిల్లా అభాండ తాండ గ్రామంలో రేషన్ దుకాణం ఏర్పాటు చేయాలని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గ్రామానికి చెందిన టిడిపి నాయకులు దుమావత్ స్వామి నాయక్ తెలిపారు. బుధవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అభాండ తాండలో సుమారు 210 రేషన్ కార్డులు ఉన్నాయని చెప్పారు. అయినప్పటికీ గ్రామంలో రేషన్ దుకాణం లేకపోవడంతో ప్రజలు రాను పోను సుమారు 14 కిలోమీటర్ల దూరంలో ఉన్న కొత్తపల్లె గ్రామానికి వెళ్లి రేషన్ సరుకులు తెచ్చుకోవాల్సి వస్తోందని వివరించారు. దీంతో వృద్ధులు, మహిళలు, దివ్యాంగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ప్రతి నెల రేషన్ కోసం దూరప్రయాణం చేయాల్సి రావడం వల్ల సమయం, డబ్బు రెండూ ఖర్చవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఎండాకాలం, వర్షాకాలంలో ఈ ఇబ్బందులు మరింత పెరుగుతున్నాయని గ్రామస్తులు తెలిపారు. అభాండ తాండలోనే రేషన్ దుకాణం ఏర్పాటు చేస్తే ప్రజలకు ఎంతో ఉపశమనం కలుగుతుందని పేర్కొన్నారు. ఈ విషయంపై రాజకీయ నాయకులు, జిల్లా అధికారులు తక్షణమే స్పందించి గ్రామంలో రేషన్ దుకాణం మంజూరు చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు. ప్రజల ప్రాథమిక అవసరాలను దృష్టిలో ఉంచుకుని అధికారులు సానుకూల నిర్ణయం తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

# డీపీఎంయూ నందు బీఆర్సీ యజమానుల ఎం.ఏం.ఎం.ఎఫ్ నిధులు వినియోగం పి .ఎం.డి.డి కిట్స్ తయారీ పై అవహగాహనా సమావేశం



నంద్యాల సిటీ బ్యూరో ఫిబ్రవరి 18 ( నంది పత్రిక ) జిల్లాలో ప్రకృతి వ్యవసాయ కార్యకలాపాలను మరింత సమర్థవంతంగా అమలు చేయాలనే ఉద్దేశంతో నంద్యాల జిల్లా ప్రాజెక్టు నిర్వహణ విభాగం కార్యాలయంలో జిల్లా వ్యాప్తంగా ఉన్న బీఆర్సీ సెంటర్ ల యజమానులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం లో డీపీఎం శ్రీనివాసులు గారు, అదనపు డీపీఎం అబ్దుల్ సలాం గారు వివిధ అంశాలపై మార్గనిర్దేశం చేశారు. సమావేశంలో ముఖ్యంగా పీఎండీఎస్ కిట్ల తయారీ విధానం, రైతులను ఎఫ్‌పీవోల్లో చేర్చడం మరియు వారికి అవసరమైన ఇన్‌పుట్ల సరఫరా, ప్రతి బీఆర్సీకి కేటాయించిన గ్రామపంచాయతీలకు సమయానుకూలంగా సేవలు అందించడం వంటి అంశాలపై చర్చించారు. అదేవిధంగా ఎన్‌ఎంఎన్‌ఎఫ్ నిధుల సద్వినియోగం, ఆర్‌ఎస్‌కే పరిధిలో స్థానిక రైతు గుంపుల ఏర్పాటు, ప్రస్తుత సంవత్సరాన్ని సీడ్ టు సీడ్ (గా2గా) సంవత్సరంగా కార్యాచరణ చేయడం, ప్రతి బీఆర్సీ యజమాని తమ పరిధిలో కనీసం ఒక కంపాక్ట్ బ్లాక్ అభివృద్ధి చేయడం వంటి లక్ష్యాలను అధికారులు వివరించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ శ్రీనివాసులు గారు మాట్లాడుతూ “బీఆర్సీలు రైతులకు అవసరమైన ప్రకృతి వ్యవసాయ ఇన్‌పుట్లను అందించడమే కాకుండా రైతుల ఆదాయం పెరుగుదలకు, స్థిరమైన వ్యవసాయ విధానాల విస్తరణకు కీలక కేంద్రాలుగా మారాలని సూచించారు. జిల్లాలో ప్రకృతి వ్యవసాయం బలోపేతానికి బీఆర్సీ యజమానులు సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు.”



# పి-4 కార్యక్రమం ద్వారా 50,038 బంగారు కుటుంబాల గుర్తింపు

**బంగారు కుటుంబాలు - మార్గదర్శుల మ్యాపింగ్ నెలాఖరు నాటికి పూర్తి చేయాలి**
**జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి**



నంద్యాల బ్యూరో, ఫిబ్రవరి 18(నంది పత్రిక):- జిల్లాలో పేదరిక నిర్మూలన లక్ష్యంగా అమలు చేస్తున్న పి-4 (ప్రభుత్వప్రైవేటుప్రజల భాగస్వామ్యం) కార్యక్రమాన్ని మరింత సమర్థవంతంగా ముందుకు తీసుకెళ్లాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్‌లోని ఎన్ఐసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా నిర్వహించిన సమీక్ష సమావేశంలో పి-4 కార్యక్రమం పురోగతిని సమగ్రంగా పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ, రాష్ట్రంలో ఏ కుటుంబమూ పేదరికంతో బాధపడకూడదనే లక్ష్యంతో ప్రభుత్వం పి-4 కార్యక్రమాన్ని ప్రారంభించిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా గుర్తించిన బంగారు కుటుంబాలను మార్గదర్శకులతో అనుసంధానం చేసి, వారు అందిస్తున్న సహాయ వివరాలను పి4 పోర్టల్‌లో తప్పనిసరిగా నమోదు చేయాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ఇప్పటివరకు జిల్లాలో పేదరికంతో బాధపడుతున్న 50,038 బంగారు కుటుంబాలను గుర్తించినట్లు కలెక్టర్ వెల్లడించారు. వారికి అవసరమైన ఆర్థిక, సామాజిక, జీవనోపాధి సహాయాన్ని అందించేందుకు తొలి దశలో 4,311 మార్గదర్శులను ఎంపిక చేసినట్లు తెలిపారు. వీరిలో 40,837 బంగారు కుటుంబాలను మార్గదర్శులు దత్తత తీసుకుని సహాయం అందించేందుకు ముందుకు వచ్చినట్లు పేర్కొన్నారు. ఇంకా 9,201 బంగారు కుటుంబాలకు మార్గదర్శుల మ్యాపింగ్ పూర్తి కాలేదని, మిగిలిన కుటుంబాలను “స్వర్ణ గ్రామం” పరిధిలో అర్హులైన మార్గదర్శులతో అనుసంధానం చేసి ఈ నెలాఖరు నాటికి పూర్తి స్థాయిలో మ్యాపింగ్ చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. అదేవిధంగా, మొత్తం ఎన్ని బంగారు కుటుంబాలకు ఎన్ని మార్గదర్శులను నియమించారో, అందులో ఎంతమందిని లైసన్ (సమన్వయం) చేశారో పూర్తి వివరాలను సమగ్రంగా నమోదు చేసి పోర్టల్‌లో అప్లోడ్ చేయాలని సూచించారు. డేటా నమోదు విషయంలో నిర్లక్ష్యం వహించరాదని, పారదర్శకతతో పని చేయాలని హెచ్చరించారు. పి-4 కార్యక్రమం ద్వారా ప్రభుత్వప్రైవేటుప్రజల భాగస్వామ్యంతో సమగ్ర అభివృద్ధి సాధించడమే లక్ష్యమని, ప్రతి అర్హ కుటుంబానికి అవసరమైన చేయూత అందేలా అధికారులు కట్టుదిట్టంగా పనిచేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో సిపిఓ ఓబులేష్ తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ కట్టడాన్ని నిలిపివేయించాలి.

**-నిరాటంకంగా ఆక్రమ నిర్మాణాలు**
**-పిర్యాదు చేసిన పట్టించుకోని అధికారులు**

కొత్తపల్లి - నంది పత్రిక : గ్రామంలో ఆక్రమంగా కడుతున్న ఇంటి అక్రమ కట్టడాన్ని అధికారులు నిలిపి వేయించాలని నందికుంట గ్రామస్థులు శివమ్మ, రజియా. ముర్తుబి. లక్ష్మీదేవిలు కోరారు బుధవారం గ్రామంలో వారు మాట్లాడుతూ గ్రామానికి చెందిన కురగాయల మౌలాలి అనే వ్యక్తి తనకున్న సెంటున్నర స్థలంతో పాటు ఇతరుల ఇంటి స్థలాలను రోడ్డును ఆక్రమించుకొని అక్రమంగా ఇల్లు నిర్మాణం చేసుకుంటున్నారన్నారు. రోడ్డువైపు నిర్మాణం చేయకూడదని ఎందరు చెప్పిన వినకుండా ఇళ్లు కడుతున్నారన్నారు. ఈ విషయంపై అధికారులకు కూడా



పిర్యాదు చేశామని, అధికారులు. గ్రామ పెద్దలు రోడ్డు విడిచి వేరే వైపు కట్టుకోవాలని చెప్పినా వినకుండా ఇంటి నిర్మాణం చేస్తున్నాడని చెప్పారు. ఆ రోడ్డు సుమారు 5 కుటుంబాలు కల్లాలకు వెల్లేందుకు వినియోగించుకుంటున్నాయని అన్నారు. ఇలా రోడ్డును సైతం అక్రమించి ఇళ్లు కడుతున్న మౌలాలిపై చర్యలు తీసుకొని తమకు కల్లాలకు, వెల్లేందుకు రస్తా చూపించేందుకు అదికారులు చర్యలు తీసుకోవాలని వారు కోరారు. ఎన్ని సార్లు పిర్యాదు చేసిన అధికారులు ఆక్రమణదారులకు ఒత్తాసుపలుతున్నారని వాపోయారు. అధికారులు పట్టికోవ పోవడంతో ఆక్రమణ దారులు నిరాటంకంగా ఇంటినిర్మానం చేసుకుంటున్నారన్నారు. పీజీఆర్ఎస్లో పిర్యాదు చేస్తే సమస్యలు పరిస్కరిస్తామని చెప్పే అధికారులు పిర్యాదు గడువు తీరిపోయిన అసమస్యను పరిష్కరించ దిశగా చర్యలు చేపట్టకపోవడం ఎంటని ప్రశ్నించారు. పీజీఆర్ఎస్లో ఇచ్చిన పిర్యాదులే పరిష్కరించలేని అధికారులు ఏమి విధులు నిర్వహిస్తున్నారన్నారు. తమకు న్యాయం చేయకపోతే సమస్యను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకుపోతామని చెప్పారు.

# భారతీయ జనతా పార్టీ జిల్లా ఉపాధ్యక్షులుగా సోమేశ్వర చారి




కర్నూలు నంది పత్రిక..... భారతీయ జనతా పార్టీ జిల్లా ఉపాధ్యక్షులుగా సోమేశ్వర ఆచారీ ప్రమాణ స్వీకారం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 1994 నుండి అనేక పదవులను నేను ఆహ్వాదించానని ఆయన తెలియజేశారు. నా మీద నమ్మకంతో నాకు ఈ పదవి ఇచ్చినందుకు జిల్లా అధ్యక్షులు ఉల్సాల లక్ష్మణ్ నాయుడు కి అలాగే జిల్లా అధ్యక్షులు అక్కమ్మ తోట రామకృష్ణ కి రాష్ట్ర ఓబిసి అధ్యక్షులు గోపి శ్రీనివాస కి రాష్ట్ర అధ్యక్షులు టీవీఎన్ మాధవ్ కి నా యొక్క ధన్యవాదములు తెలియజేస్తున్నానని ఆయన తెలియజేశారు.ముఖ్యముగా నేను మూడుసార్లు మండల రూరల్ మండలం అధ్యక్షులుగా బాధ్యతలు పనిచేయడం జరిగింది నన్ను గుర్తించి మరలా ఓబీసీ జిల్లా ఉపాధ్యక్షులుగా నాకు బాధ్యతలు స్వీకరించడం జరిగింది అన్నారు.



# టీడీపీ ప్రభుత్వంలో జరిగే అభివృద్ధి పనులను ప్రజలకు తెలియజేయండి

**ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విశ్వబ్రాహ్మణ సంక్షేమ మరియు అభివృద్ధి కార్పొరేషన్ చైర్ పర్సన్ కమ్మరి పార్వతమ్మ**

కర్నూలు నంది పత్రిక...టీడీపీ ప్రభుత్వంలో జరిగే అభివృద్ధి పనులను ప్రజలకు తెలియజేయండి అని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విశ్వబ్రాహ్మణ సంక్షేమ మరియు అభివృద్ధి కార్పొరేషన్ చైర్ పర్సన్ కమ్మరి పార్వతమ్మ అన్నారు. శ్రీశైలం నియోజకవర్గం ఆత్మకూరు టీడీపీ ఆఫీస్ నందు అబ్సర్వర్ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విశ్వబ్రాహ్మణ సంక్షేమ మరియు అభివృద్ధి కార్పొరేషన్ చైర్ పర్సన్ కమ్మరి పార్వతమ్మ 95 మరియు 96 వ బూత్ లలో బూత్ విశ్లేషణ జరిపి గత 2024 ఎన్నికల్లో టీడీపీకి మెజారిటీ రావడానికి గల ప్రధాన కారణాలను క్లస్టర్ ఇన్చార్జి దినకర్ యూనిట్ ఇన్చార్జి శరత్ బూత్ ఇంచార్జీలను అడిగి తెలుసుకొని వైసీపీ ప్రభుత్వం వ్యతిరేక విధానాలు మరియు టీడీపీ ప్రభుత్వంలో జరిగే అభివృద్ధి పనులను ప్రజలకు తెలియజేయాలని వారికి తెలియజేస్తూ బూత్ విశ్లేషణ ఫారంలో రాయడం జరిగింది ఈ కార్యక్రమంలో 94 బూత్ కో కన్వీనర్ స్వాములు, వార్డు సభ్యులు శేషన్న, ఓబులేసు, నాగేంద్రరావు, శివ శంకర్ శర్మ తదితరులు పాల్గొనడం జరిగింది..



# ఉపాధి హామీ పథకానికి తూట్లు పొడిచిన కేంద్రం. వైయస్ షర్మిల



## మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకాన్ని కూని చేసిన బిజెపి : ఏపీ సి సి చీఫ్ వైయస్ షర్మిల

**శిరివెళ్ల :(నంది పత్రిక)** పేదరిక నిర్మూలన కోసం శ్రమజీవుల వలసల నివారణ కోసం కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని ప్రవేశపెడితే కేంద్ర బిజెపి ప్రభుత్వం జాతీయ ఉపాధి హామీ పథకాన్ని ఖూనీ చేసిందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిలారెడ్డి పేర్కొన్నారు మండల కేంద్రంలోని రుద్రవరం టర్నింగ్ సర్కిల్ లో ఉపాధి హామీ పరిరక్షణ యాత్రలో భాగంగా బుధవారం వైయస్ షర్మిల రెడ్డి ప్రసంగించారు. ఆంధ్రప్రదేశ్ లో నాటి కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి గారు ఎన్నో అద్భుతమైన సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టగా ఇంజనీరింగ్ డాక్టర్ లాంటి పెద్ద పెద్ద చదువులు చదువుకోగలిగారని లక్షల మందికి ఇందిరమ్మ ఇల్లు లక్షలాది రూపాయల రుణమాఫీ ప్రకటించిన ఏకైక కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి వైయస్సార్ ఒకరేనని అన్నారు. రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉండంగా నాడు కాంగ్రెస్ పార్టీ కేంద్రంలో మన్మోహన్ సింగ్ ప్రధానమంత్రి గా ఉండగా తీసుకొచ్చిన పథకం మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం అన్నారు. పేదవాడు కూడా వలసలు పోకుండా నివసించే గ్రామములోనే పనిచేసుకోగలగాలి స్థానికంగా వేతనం తీసుకోగలగాలి తన కుటుంబాన్ని బతికించుకోగలగాలన్న సదుద్దేశంతో బ్రహ్మాండమైన పథకానికి కాంగ్రెస్ పార్టీ శ్రీకారం చుట్టిందాన్నస్తు. ఉపాధి హామీ పథకం ఎంత అద్భుతమైన పథకం అంటే ప్రపంచంలోనే ఇంత పెద్ద ఎత్తున కోట్ల మందికి ఉపాధి ఇచ్చే పథకము ఇంకొకటి లేదని దేశ విదేశాల నుంచి వచ్చి రీసెర్చ్ చేశారని అన్నారు. కేంద్రంలో పార్టీ 11 సంవత్సరాలుగా బిజెపి పార్టీ అధికారంలో ఉందని మహాత్మా గాంధీని ఆర్ఎస్ఎస్ సభ్యుడు గాడ్సే చంపితే నేడు మహాత్మా గాంధీ పేరు ఉన్న పథకాన్ని కూడా నరేంద్ర మోడీ చంపుతున్నారని వైఎస్ షర్మిల విమర్శించారు. జగన్మోహన్ రెడ్డి చంద్రబాబు ముఖ్యమంత్రులు గా ఇప్పటికే మన రాష్ట్రం మీద 11 లక్షల కోట్ల అప్పు చేశారని అయినప్పటికీ మన రాష్ట్ర ప్రభుత్వానికి ప్రభుత్వ ఉద్యోగులకు సకాలంలో జీతాలు ఇచ్చే పరిస్థితి లేదన్నారు. ఉపాధి హామీ వేతనాలకు 40% ఖర్చు రాష్ట్రాలు పెట్టుకోవాలని బిజెపి పార్టీ కొత్త చట్టం తీసుకొచ్చిందని ఇది ఎక్కడి న్యాయం అని కాంగ్రెస్ పార్టీ ప్రశ్నిస్తున్నదని అన్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తెలుగుదేశం పార్టీ జనసేన పార్టీ స్వార్ధ రాజకీయాలు అవలంబిస్తున్నారని ఒక కాంగ్రెస్ పార్టీ మాత్రమే పేదవాడి పక్షాన ఉపాధి హామీ పథకాన్ని నిలబెట్టాలని కొట్లాడుతున్నదన్నారు. తెలుగుదేశం పార్టీకి గాని అటు జనసేన పార్టీకి కానీ లేదా జగన్మోహన్ రెడ్డికి వైసిపి పార్టీ గాని కనీసం చీమకుట్టినట్టు కూడా లేదన్నారు. ఈ నాయకులు అందరూ బిజెపికి తొత్తులుగా మారిపోయారని అమరావతి రాజధాని కట్టాన్నది కేంద్రం మనక చేసిన వాగ్దానం అని నేటికీ రాజధాని లేని రాష్ట్రంగా చూడాల్సిన పరిస్థితి ఎదురవుతున్నదని అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాజధాని గురించి నాయకులు ఎవరూ పట్టించుకోలేదని బిజెపికి సాగిల పడడమే ప్రధాన కారణం అన్నారు. అమరావతికి కేంద్రం నిధులు విడుదల చేయకపోవడంతో చంద్రబాబు నాయుడు అప్పులు తీసుకొస్తున్నారని లక్షల కోట్ల అప్పులు చేస్తే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బిడ్డల భావితరాల మీద అప్పులు మోయలేని భారంగా మారుతాయి అన్నారు. కనీసం పోలవరం ప్రాజెక్టు కూడా పూర్తి చేసుకోలేకపోయారని ఈరోజుటికీ కూడా బిజెపి పార్టీ పోలవరం ప్రాజెక్టు ఎత్తు తగ్గించి డబ్బులు ఇస్తుంటే ఒక్కడైనా ఒక్క ఎంపీ తెలుగుదేశం జనసేన ఎంపీ అయినా వైసీపీ ఎంపీ అయినా ఒక్కడైనా నిలబడి పోలవరం ప్రాజెక్టును ఎందుకు ఖూనీ చేస్తున్నారని ప్రశ్నించకపోవడంతో అదొక లెఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ అయిపోతున్నదని అన్నారు.

పార్లమెంటులో ఒక్కరు కూడా ధైర్యం చేసి మాట్లాడలేదని వీళ్ళందరూ ఎంపీలుగా ఎందుకు ఉన్నట్టు నాయకులుగా ఎందుకు ఉన్నట్టు వీళ్ళ పార్టీలన్నీ మన రాష్ట్రంలో ఎందుకు ఉన్నట్టు కేవలం వాళ్ళ స్వార్థ రాజకీయాల కోసమే ఉన్నాయని వైయస్ షర్మిల దుయ్యపట్టారు. రాష్ట్రంలో ఉన్న అన్ని సమస్యల మీద కాంగ్రెస్ పార్టీ పోరాటం చేయడానికి సిద్ధంగా ఉందని కానీ మా వెనకాల ప్రజలు కూడా ఉండాల్సిన అవసరం ఉందన్నారు. చదువుకున్న బిడ్డలకు ఉద్యోగాలు లేక డిగ్రీలు పీజీలు చదివి రోడ్లమీద తిరుగుతున్న నిరుద్యోగ బిడ్డలను ప్రతి ఊర్లో చూస్తూనే ఉన్నామని మనకు కావాల్సింది అప్పుల అప్పుల రాష్ట్రమేనా మనకు కావాల్సింది పేదల కడుపు కొట్టి కేంద్ర ప్రభుత్వమేనా ఒకసారి ఆలోచన చేసుకోవాలని ఆంధ్ర రాష్ట్ర బిడ్డలకు ఆంధ్ర రాష్ట్ర ప్రజలకు మేలు జరగాలంటే హస్తం గుర్తు మీద మీ అందరూ మీ అమూల్యమైన ఓటు వేస్తే రాజశేఖర్ రెడ్డి గముఖ్యమంత్రి అయ్యారని మీరు ఆదరించండి మళ్ళీ రాజశేఖర్ రెడ్డి తెచ్చిన సువర్ణ పరిపాలన మేము తీసుకొస్తామని తెలియజేస్తూ శిరివెళ్ల ముస్లిం సోదర సోదరీమణులకు వైయస్ షర్మిల రంజాన్ మాస ప్రారంభ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నంద్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు లక్ష్మీనరసింహా సిరివెళ్ల కాంగ్రెస్ పార్టీ నేత డాక్టర్ మందుల రామకృష్ణ, నరసింహా, భాష ఇతర నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కనుమ క్రింది కొట్టాల స్కూల్ ను పరిశీలించిన ఎంఈఓలు.



**బేతంచెర్ల ఫిబ్రవరి 18 ( నందిపత్రిక ).** బేతంచెర్ల మండలం లోని కనుమ క్రింది కొట్టాల ప్రాథమిక పాఠశాలను బేతంచెర్ల మండల విద్యాధి కారులగు సోమశేఖర్ (1), అబ్రాహాం (2) లు బుధవారం నాడు పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా వారు ఉపాధ్యాయులతో పలు అంశాలను చర్చించడ మైనది.ఈ కె కె కె ప్రాథమిక పాఠ శాల అభివృద్ధికి కృషి చేయాలని తెలిపారు. అనంతరం విద్యార్థుల హాజరు రికార్డులతో పాటు విద్యార్థులకు అందించు చున్న మధ్యాహ్న భోజన ఏర్పాట్లను, స్కూలు పరిసరాలను పరిశీలించారు.ఎం ఈ ఓ లు విద్యార్థులతో మాట్లాడుతూ, క్రమ శిక్షణతో చదువు కొన వలయునని, మంచి మార్కులు తెచ్చుకొన వలెనని, ఉన్నత చదువులకు ప్రాథమిక పాఠశాలయే పునాది అని విద్యార్థులకు తెలిపారు.

# యాగంటిలో శివ దీక్ష మాలా విసర్జన

## దీక్ష విరమణ చేసిన వైసీపీ నంద్యాల జిల్లా అధ్యక్షులు కాటసాని రాంభూపాల్ రెడ్డి





**బనగానపల్లె ఫిబ్రవరి 18నందిపత్రిక** యాగంటి శ్రీ ఉమామహేశ్వర స్వామి వారి శివ దీక్షా మాల స్వీకరించిన మాలాదారులు 40 రోజుల దీక్ష అనంతరం బుధవారం దీక్షా విరమణ చేశారు. పాణ్యం మాజీ శాసనసభ్యులు కాటసాని రాంభూపాల్ రెడ్డి దీక్షా విరమణకు పాతపాడు గ్రామం నుండి పాదయాత్రతో వచ్చి మాల విసర్జన చేశారు. పాదయాత్ర లో ఇతర స్వాములు అయన వెంట వచ్చారు.కాటసాని రాంభూపాల్ రెడ్డి శివ దీక్ష విరమణ కార్యక్రమంలో బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి ,శ్రీశైలం మాజీ ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి ,నియోజకవర్గ వైఎస్సార్సీపీ నాయకులు కాటసాని ప్రసాద్ రెడ్డి ,అవుకు మండల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కన్వీనర్ కాటసాని తిరుపాల్ రెడ్డి పాల్గొన్నారు.

# ఆల్ ఇండియా స్థాయి మెడికల్ సదస్సులో మెరిసిన కర్నూల్ ఎంబిబిఎస్ విద్యార్థి...

## గైనిక్ విభాగాన్ని, కార్తీక్ ను అభినందించిన అడిషనల్ డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ & కర్నూల్ మెడికల్ కాలేజీ ప్రిన్సిపల్ డాక్టర్ కే చిట్టి నరసమ్మ......

**కర్నూలు నంది పత్రిక.....** ఆల్ ఇండియా స్థాయి మెడికల్ సదస్సు( +జుచీజుూ×ూ -2026) తమిళనాడు రాష్ట్రంలోని మద్రాస్ మెడికల్ కాలేజీలో ఈ నెల ఫిబ్రవరి 13,14 తేదీలలో నిర్వహించడం జరిగింది. ఈ సదస్సులో కర్నూల్ మెడికల్ కాలేజీ ఎంబిబిఎస్ ఫైనల్ ఇయర్ విద్యార్థి ఏ కార్తీక్ "కేస్ ప్రజెంటేషన్" యందు జాతీయ స్థాయిలో మొదటి స్థానం సాధించడం జరిగింది. పది సంవత్సరాల తర్వాత ఆల్ ఇండియా స్థాయిలో ఆంధ్రప్రదేశ్ కు మొదటిసారిగా అందులో కర్నూల్ మెడికల్ కాలేజ్ వైద్య విద్యార్థి కార్తీక్ మొదటి స్థానం సాధించడం పట్ల అడిషనల్ డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ కర్నూల్ మెడికల్ కాలేజీ ప్రిన్సిపల్ డాక్టర్ కే చిట్టి నరసమ్మ గైనకాలజీ విభాగపు వైద్యులను కార్తీక్ ను అభినందించడం జరిగింది. ఈ జాతీయ స్థాయి సదస్సుకు దేశవ్యాప్తంగా 225 మెడికల్ కాలేజీ ల నుంచే కాక ప్రతిష్టాత్మక ఎయిమ్స్,జిప్మర్ లాంటి ఉత్తమ మెడికల్ కాలేజ్ నుంచి కూడావైద్య విద్యార్థులు పాల్గొనడం జరిగింది. ఈ సదస్సులో కార్తీక్ గైనిక్ విభాగం నుంచి అత్యంత క్లిష్టమైన "హెటిరోటోపిక్ ప్రెగ్నెన్సీ యూనికార్నియేట్ యుటిరస్ విత్ నాన్ కమ్యూనికేటింగ్ రుడిమెంటరీ హార్న్" కేసు గురించి ప్రజెంటేషన్ చేయడం జరిగింది. ఈ కేసు వివరాల్లోకి వెళితే ఒక గర్భవతి మహిళ కర్నూలు ప్రభుత్వ వైద్యశాల గైనిక్ విభాగము నకు కడుపు నొప్పితో రాక స్కానింగ్ చేయగా ఆమె పన్నెండు వారాల గర్భవతి అని అత్యంత క్లిష్టమైన అరుదైన పది లక్షల మందిలో ఒకరికి మాత్రమే వచ్చే ఈ సమస్యను కేఎంసి గైనిక్ విభాగపు వైద్యులు గుర్తించి ఆ మహిళకు సర్జరీ చేసి ఆ రోడ్డుమెంటరీ హార్న్ ను తొలగించి 9 నెలల వరకు గర్భాన్ని కొనసాగించి క్షేమంగా సురక్షితంగా ప్రసవం అయ్యేవిధంగా పూర్తిస్థాయి పర్యవేక్షణలో చర్యలు తీసుకొగా ఆ మహిళ మూడు



కేజీల బరువున్న ఆరోగ్యకరమైన మగ బిడ్డను ప్రసవించడం జరిగింది. ఈ అత్యంత అరుదైన క్లిష్టమైన కేసును కేఎంసీ యూజీ విద్యార్థి కార్తిక్ ఆల్ ఇండియా స్థాయి సదస్సులో కేస్ ప్రజెంటేషన్ అంశంలో ప్రజెంట్ చేయగా అతనికి మొట్టమొదటి బహుమతి సాధించడం జరిగింది. ఈ కేస్ ప్రజెంటేషన్ కు గైనకాలజీ విభాగాధిపతి డాక్టర్ సావిత్రి, అసోసియేట్ ప్రొఫెసర్లు డాక్టర్ సుధారాణి, డా. కుముద లు మార్గదర్శకత్వం వహించడం . జరిగిందన్నారు.

# వైయస్ షర్మిలను గజమాలతో సత్కరించిన పసుపులేటి లక్ష్మీనరసింహుడు



**సిరివెళ్ల : (నంది పత్రిక)** జాతీయ ఉపాధి హామీ పథకం పరిరక్షణ యాత్రలో భాగంగా సిరివెళ్ళకు విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పిసిసి అధ్యక్షురాలు వైయస్ షర్మిలను మాజీ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పసుపులేటి లక్ష్మీనరసింహుడు గజమాలతో సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయ ఉపాధి హామీ పథకం పేదల హక్కుగా ఉన్నదని అటువంటి పథకాన్ని నిర్వీర్యం చేయకుండా వలసలు వెళ్లకుండా పేదలను ఆదుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఈ సందర్భంగా పసుపులేటి లక్ష్మీ నరసింహుడు వైఎస్ షర్మిల గారి ప్రచార రథం పైకి ఎక్కి గజమాలతో సత్కరించి కాంగ్రెస్ పార్టీకి ఉన్న అనుబంధాన్ని మరొకసారి గుర్తు చేసుకున్నారు.

# మాతృ-శిశు మరణాల నిర్మూలనకు కఠిన చర్యలు తీసుకోండి




## జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా

**నంద్యాల బ్యూరో, ఫిబ్రవరి 18(నంది పత్రిక):-** జిల్లాలో మాతృ మరియు శిశు మరణాలను గణనీయంగా తగ్గించేందుకు సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేసి కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి వైద్యాధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్‌లోని పీజీఆర్ఎస్ హాలులో కలెక్టర్ అధ్యక్షతన జిల్లా స్థాయి మాతృ-శిశు మరణాల నివారణ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఇటీవల టంగుటూరు, డబ్ల్యు.కొతపల్లి, యుపిహెచ్‌సి జగజ్జనని నగర్, యుపిహెచ్‌సి అహోబిలం రోడ్ (ఆళ్లగడ్డ), ఎన్.జి.ఓ కాలనీ ప్రాథమిక మరియు పట్టణ ఆరోగ్య కేంద్రాలలో నమోదైన ఐదు శిశు మరణాలపై కలెక్టర్ సమగ్ర సమీక్ష నిర్వహించారు. ప్రతి కేసును విడివిడిగా పరిశీలించి, కారణాలను విశ్లేషించి, బాధ్యులపై తగిన చర్యలు తీసుకోవాలని స్పష్టంగా సూచించారు. జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ, వైద్య ఆరోగ్య శాఖ, స్త్రీ-శిశు సంక్షేమ శాఖలు క్షేత్రస్థాయిలో సమన్వయంతో పనిచేసి ప్రమాద గర్భిణీలను ముందుగానే గుర్తించి, అవసరమైన పరీక్షలు, పోషకాహారం, వైద్య సేవలను సమయానికి అందించేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆదేశించారు. మాతృ-శిశు మరణాలు అత్యంత విషాదకరమైనవే కాకుండా వ్యవస్థలో ఉన్న లోపాలను స్పష్టంగా చూపిస్తున్నాయని, ఇకపై నిర్లక్ష్యం ఏ స్థాయిలోనూ సహించేది లేదన్నారు. ప్రతి గర్భిణీ, ప్రతి శిశువు భద్రత ప్రభుత్వానికి ప్రాధాన్యత అని స్పష్టం చేశారు. గర్భిణీలను ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే ప్రసవం జరిగేలా సమగ్ర పర్యవేక్షణ చేయాలని సూచించారు. బాల్య వివాహాలు, టీనేజ్ గర్భధారణలు మాతృ-శిశు మరణాలకు ప్రధాన కారణాలని పేర్కొంటూ, వాటిని పూర్తిగా అరికట్టేందుకు గ్రామస్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎంలు, అంగన్వాడీ కార్యకర్తలు గర్భిణీలను తొలిదశలోనే నమోదు చేసి, హైరిస్క్ కేసులను గుర్తించి పైస్థాయికి నివేదించాలని కలెక్టర్ ఆదేశించారు. పుట్టిన ప్రతి శిశువు ఆరోగ్యంగా ఉండేలా క్షేత్రస్థాయి సిబ్బంది క్రమశిక్షణతో పనిచేయాలన్నారు. సేవలందించడంలో ఏ విధమైన నిర్లక్ష్యం జరిగితే బాధ్యులపై కఠిన చర్యలు తప్పవు అని కలెక్టర్ స్పష్టం చేసారు. ఈ సమావేశంలో అడిషనల్ డీఎంహెచ్వో డా. శారదాబాయి, ఎంసిహెచ్ నోడల్ అధికారి డా. ప్రసన్నలక్ష్మి, ప్రోగ్రాం అధికారి డా. ఎస్.ఎస్. శ్రీజ, నంద్యాల సర్వజన ఆసుపత్రి గైనకాలజీ విభాగం డా. పి. పద్మజ, శిశువిభాగం డా. రవీంద్రనాథ్ రెడ్డి, ఐసీడీఎస్ పీడీ లీలావతి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.



# మూడురాళ్లపల్లెలో ద్వితీయ వార్షికోత్సవం సందర్భంగా ఘనంగా వెంకటేశ్వర స్వామి కళ్యాణం..

**నంది పత్రిక / చాగలమర్రి న్యూస్ ;** నంద్యాల జిల్లా చాగలమర్రి మండలం మూడురాళ్లపల్లె గ్రామంలోని శ్రీదేవి భూదేవి సమేత శ్రీ కళ్యాణ వేంకటేశ్వర స్వామి మరియు శ్రీ షిరిడీ సాయినాధుని దేవస్థాన ద్వితీయ వార్షికోత్సవం సందర్భంగా పూజారి దుర్భాక అనిల్ కుమార్ శర్మ అర్చకత్వంలో ఉదయం స్వామి వార్లకు పంచామృత అభిషేకములు , గణపతి పూజ , స్వస్తి పుణ్యహవాచనము , నవగ్రహ మంటపరాధన , కలశ స్థాపన ,పూర్ణాహుతి హోమం నిర్వహించారు.అదే విధంగా లోక కళ్యాణార్థం స్వామి అమ్మవార్లకు ఉభయదారుల చేత కళ్యాణం నిర్వహించారు.భక్తులు తండోపతండాలుగా వచ్చి భక్తి శ్రద్ధలతో తిలకించారు. కొత్తపల్లె వాస్తవ్యుల ఆధ్వర్యములో భజన బృందం ఏర్పాటు చేశారు.సాయంత్రం మహిళ భక్తులచే కోలాటం , స్వామి అమ్మవార్ల గ్రామోత్సవం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆలయ వ్యవస్థాపకులు పులి చిన్న ఓబుల్ రెడ్డి( రిటైర్డ్ ఇంజనీర్ ) ధర్మపత్ని పులి పద్మావతి , గ్రామ ప్రజలు , భక్తులు , పాల్గొన్నారు.





# ఇద్దరు మావోల లొంగుబాటు

ఛత్తీస్‌గఢ్‌లోని మాడేరియా డివిజన్ కమిటీకి చెందిన ఇద్దరు మావోయిస్టులు ఆంధ్ర పోలీసుల ఎదుట లొంగిపోయారు. బుధవారం అల్లూరి జిల్లా ఎస్పీ అమితి బర్దార్ ఎదుట వీరు స్వచ్ఛందంగా లొంగిపోయారు. అనంతరం జిల్లా ఎస్పీ బర్దార్ మాట్లాడుతూ.. ప్రభుత్వ సంక్షేమ, పునరావాస పథకాలను పూర్తిగా వినియోగించుకుని గౌరవప్రదమైన, శాంతియుత జీవితం గడపాలని లొంగిపోయిన మావోయిస్టులకు ఆయన విజ్ఞప్తి చేశారు. అలాగే ప్రభుత్వ ప్రాయోజిత శిక్షణ కార్యక్రమాల ద్వారా నైపుణ్యాభివృద్ధిపై దృష్టి సారించాలని వారికి సూచించారు. అలాగే ఇతర మావోయిస్టులు సైతం సమీప పోలీస్ స్టేషన్‌లో స్వచ్ఛందంగా లొంగిపోవాలన్నారు. అలా కాకుంటే కుటుంబ సభ్యుల ద్వారా.. నేరుగా సీనియర్ పోలీస్ అధికారులను సంప్రదించాలని మావోయిస్టులకు జిల్లా ఎస్పీ విజ్ఞప్తి చేశారు. ఇద్దరు మావోయిస్టుల్లో ఒకరు మహిళా మావోయిస్టు ఉన్నారని తెలిపారు. కడితే హిడిం అలియాస్ అంజు అలియాస్ కరుణ-డివిజినల్ ఏరియా కమిటీ మెంటర్ , బద్చే భీమా అలియాస్ మనీష్ ఏరియా కమిటీ మెంటర్ గా పని చేశారని ఎస్పీ వివరించారు. వీరిద్దరు పలు నేరాలలో నిందితులను పోలీసులు ఈ సందర్భంగా చెప్పారు. మరో వైపు తాము లొంగిపోవడానికి గల కారణాలను ఈ ఇద్దరు మావోయిస్టులు వివరించారు. మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో పోలీసుల ఆపరేషన్లు తీవ్రతరం చేశారని చెప్పారు. కొత్త పోలీసు శిబిరాల ఏర్పాటు చేయడం వల్ల మావోయిస్టుల కదలికలు పరిమితం అయ్యాయని వివరించారు. నేపథ్యంలో ప్రాణ భయం ఏర్పడిందని వివరించారు. మావోయిస్టుల పట్ల ప్రజల మద్దతు తగ్గిపోవడం కూడా ఒక కారణమన్నారు

# ఫ్యాక్టరీలలో భద్రతా ప్రమాణాలు కచ్చితంగా అమలు చేయాలి







## అత్యవసర ఎగ్జిట్లు, మాక్ డ్రిల్స్ తప్పనిసరి

### జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా

**నంద్యాల బ్యూరో, ఫిబ్రవరి 18(నంది పత్రిక):-** జిల్లాలోని ఫ్యాక్టరీలు, కర్మాగారాలలో సంభవించే అగ్ని ప్రమాదాలు మరియు ఇతర పారిశ్రామిక విపత్తులను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు ప్రతి యూనిట్‌లో అత్యవసర సిద్ధత తప్పనిసరిగా ఉండాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి పేర్కొన్నారు. బుధవారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా విపత్తుల నిర్వహణ సమితి సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో డిప్యూటీ చీఫ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ నారాయణరెడ్డి, నంద్యాల ఆర్డీఓ విశ్వనాథ్, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ జిల్లాలోని అన్ని ఫ్యాక్టరీలు, కర్మాగారాలలో క్రమం తప్పకుండా అత్యవసర మాక్ డ్రిల్స్ నిర్వహించాలని ఆదేశించారు. కార్మికులకు ఫస్ట్ ఎయిడ్ శిక్షణ అందించడంతో పాటు, ప్రమాద సూచికల బోర్డులు స్పష్టంగా ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రతి యూనిట్‌లో భద్రతా ప్రమాణాలను పరిశీలించే బాధ్యత గల సిబ్బందిని నియమించి, కార్మికులకు తగిన శిక్షణ ఇవ్వాలని తెలిపారు. అత్యవసర పరిస్థితుల్లో బయటకు వెళ్లే మార్గాలైన ఎమర్జెన్సీ ఎగ్జిట్స్ ఎక్కడ ఉన్నాయో ప్రతి కార్మికునికి స్పష్టంగా తెలిసేలా ఉండాలన్నారు. ఎగ్జిట్ గేట్లు ఎప్పటికప్పుడు అందుబాటులో ఉండేలా చూడాలని, తాళాలు వేసి ఉంచడం వల్ల ప్రాణ నష్టం సంభవించే అవకాశం ఉందని హెచ్చరించారు. ప్రతి యూనిట్‌లో కనీసం రెండు కంటే ఎక్కువ ఎమర్జెన్సీ ఎగ్జిట్స్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ప్రమాద సమయంలో కార్మికులను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు ముందస్తు ఎవాక్యుయేషన్ ప్లాన్ సిద్ధంగా ఉండాలని, తాళాలు ఎవరి వద్ద ఉండాలి, ఎవరెవరు బాధ్యత వహించాలి అనే అంశాలపై స్పష్టత ఉండాలని కలెక్టర్ సూచించారు. దుగ్గిరాలలోని టర్మరిక్ కోల్డ్ స్టోరేజ్ యూనిట్‌లో జరిగిన అగ్నిప్రమాదాన్ని అదుపులోకి తేవడానికి సుమారు 25 రోజులు పట్టిన విషయాన్ని ప్రస్తావిస్తూ, ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని తెలిపారు. అలాగే, పరిశ్రమల్లో అమ్మోనియా లీకేజీ వంటి ప్రమాదాలు చోటుచేసుకున్నప్పుడు సాంకేతిక నిపుణులు అందుబాటులో లేక ఆలస్యం జరుగుతున్న పరిస్థితులు ఉన్నాయని పేర్కొన్నారు. ఫ్యాక్టరీ యాజమాన్యాలు అత్యవసర సమయాల్లో నిపుణులు వెంటనే అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పని చేసే కార్మికులకు తగిన రక్షణ పరికరాలు తప్పనిసరిగా ఇవ్వాలని, ప్రమాద పరిస్థితులను ఎదుర్కొనే శిక్షణ కల్పించాలని తెలిపారు. అమ్మోనియా లేదా క్లోరిన్ వంటి వాయువులు లీక్ అయితే అవి ఎంత మేర వ్యాపిస్తాయి, ఎంతమందిని ఖాళీ చేయించాలి అనే వివరాలతో జిల్లా స్థాయిలో ముందస్తు ప్రణాళిక సిద్ధంగా ఉండాలని సూచించారు.

డోన్ మండలం ఉడుములపాడు గ్రామ సమీపంలోని అగ్రి సోల్ ప్రైవేట్ లిమిటెడ్, నంద్యాల మండలం ఉడుమాల్‌పురం ప్రాంతంలోని ఎస్పీ ఆగ్రో ఇండస్ట్రీస్ లిమిటెడ్ పరిశ్రమల నుంచి వచ్చే దుర్వాసన కారణంగా అక్కడ నివాసాలు నిర్మించుకోవడంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయని ప్రజలు ఫిర్యాదు చేస్తున్నారని పేర్కొన్నారు. పరిశ్రమలు కాలుష్య నియంత్రణ ప్రమాణాలు ఖచ్చితంగా పాటించాలని తెలిపారు. జిల్లాలోని అన్ని పరిశ్రమలు భద్రతా ప్రమాణాలను కచ్చితంగా అమలు చేసి, కార్మికుల ప్రాణ భద్రతకు ప్రాధాన్యం ఇవ్వాలని కలెక్టర్ ఆదేశించారు. అంతకుముందు డిప్యూటీ చీఫ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ నారాయణరెడ్డి పరిశ్రమల్లో సంభవించే ప్రమాదాల రకాలు, వాటి నివారణ చర్యలు, ప్రమాదం సంభవించినప్పుడు వివిధ శాఖలు తీసుకోవాల్సిన అత్యవసర చర్యలు మరియు విధి విధానాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా కమిటీకి వివరించారు.

# శ్రీశైలం దేవస్థానంలో ఉగాది ఏర్పాట్లపై సన్నాహక సమావేశం





**శ్రీశైలం ఫిబ్రవరి 18(నంది పత్రిక)** మార్చి 16వ తేదీ నుంచి 20వ తేదీ వరకు ఉగాదిమహోత్సవాలు నిర్వహింపబడనున్నాయి. 19వ తేదీన ఉగాది పర్వదినం రానున్నది. ఐదురోజులపాటు జరుపబడనున్న ఈ మహోత్సవాల నిర్వహణ ఏర్పాట్లపై కార్యాలయంలోని సమావేశ భవనములో కార్యనిర్వహణాధికారివారు (18.02.2026) సన్నాహకసమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో అర్చకస్వాములు, వేదపండితులు, ఆధ్యాపక, (స్థానాచార్యులు) డిప్యూటీ కార్యనిర్వహణాధికారిణి శ్రీమతి ఆర్. రమణమ్మ, అన్ని శాఖల అధికారులు, పర్యవేక్షకులు, సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు. సమావేశ ప్రారంభంలో కార్యనిర్వహణాధికారివారు మాట్లాడుతూ ఉగాది ఉత్సవాలకు కర్ణాటక రాష్ట్రంలోని పలు ప్రాంతాల నుండే కాకుండా మహారాష్ట్రలోని వివిధ ప్రాంతాల నుండి ముఖ్యంగా షోలాపూర్, సాంగ్లీ తదితర ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో ఉత్సవాలకు వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని కోణాల నుండి తగు జాగ్రత్తలు తీసుకుంటూ, ఆయా ఏర్పాట్లన్నీ పూర్తి చేయవలసినదిగా సంబంధిత అధికారులను ఆదేశించారు. ఉగాది ఉత్సవాలు మార్చి 16 తేదీన ప్రారంభమవుతున్నప్పటికీ వారం రోజులు ముందుగానే భక్తులు క్షేత్రానికి చేరుకునే అవకాశం ఉందని చెబుతూ, మార్చి మొదటివారం కంతా కూడా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని సంబంధిత విభాగాలను ఆదేశించారు.

**శ్రీస్వామిఅమ్మవార్ల కైంకర్యాలు** ఉత్సవాలలో శ్రీస్వామిఅమ్మవార్లకు జరిగే ఆయా కైంకర్యాలన్నీ ఎలాంటి లోపం లేకుండా పరిపూర్ణంగా జరగాలని ఆదేశించారు. అదేవిధంగా పూజాదికాలు అన్నీ నిర్దేశించబడిన సమాయానికంతా ప్రారంభించాలని అన్నారు.

**కాలిబాట మార్గములో ఏర్పాట్లు** ఉత్సవాలకు కాలిబాట మార్గములో అనగా వెంకటాపురం, నాగలూటి, దామెర్లకుంట్ల, పెద్దచెరువు, మఠంబావి, భీమునికొలను, కైలాసద్వారం మీదుగా క్షేత్రానికి వస్తారని, కావున కాలిబాట మార్గములో తగిన సదుపాయాలను కల్పించాలని సంబంధిత విభాగాలను ఆదేశించారు. ముఖ్యంగా భక్తులకు మంచినీటిని అందించడములో ప్రత్యేక శ్రద్ధ కనబర్చాలన్నారు.

**మంచినీటి సరఫరా :** భక్తులరద్దీని దృష్టిలో ఉంచుకొని అందుకు అనుగుణంగా నీటిసరఫరాకు అవసరమైన చర్యలు చేపట్టేందుకు ప్రత్యేకమైన కార్యచరణ ప్రణాళికను రూపొందించి ఆ క్రమంలో చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మహాశివరాత్రిలో వేయబడ్డ మంచినీటి కుళాయిలన్నింటిని కూడా ఉగాది ఉత్సవాలలో కూడా వినియోగించుకునే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. అదేవిధంగా సాక్షిగణపతి, హఠకేశ్వరం, శిఖరేశ్వరం మరియు కైలాద్వారంతో పాటు క్షేత్రంలో భక్తులు బసచేసే పలు ప్రదేశాలకు ట్యాంకర్ల ద్వారా మంచినీటి సరఫరాకు చర్యలు తీసుకోవాలన్నారు. ఇంకా దర్శనం క్యూలైన్లలో కూడా నిరంతరం మంచినీటి సరఫరా చేయాలన్నారు. కాగా కైలాసద్వారం వద్ద అదనపు సింటెక్స్ ట్యాంకులు ఏర్పాటు చేయాలన్నారు. కనీసం 8 ట్యాంకుల ఏర్పాటు ఉండాలన్నారు.

అదేవిధంగా కైలాసద్వారం నుండి భీమునికొలను మార్గములో 1000 లీటర్ల సామర్థ్యం గల ట్యాంకులను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఈ మార్గములో ఆరేడుచోట్ల ఈ ట్యాంకుల ఏర్పాట్లు ఉండాలన్నారు.

**దాతలకు సహకారం :** కాలిబాట మార్గంలోని నాగలూటి, పెచ్చెర్వు, కైలాసద్వారం మొదలైన చోట్ల మరియు శ్రీశైలక్షేత్ర పరిధిలో పలుచోట్ల భక్తులకు అన్నదానం చేసే దాతలకు దేవస్థానం నుండి అవసరమైన సహాయ సహకారాలను అందించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఉత్సవాలలో క్షేత్రపరిధిలో కూడా పలుచోట్ల భక్తులు అన్నదానం చేస్తుంటారని, అన్నదాన బృందాలన్నింటికి దేవస్థానం తరుపున పూర్తి సహాయ సహకారాలు అందించాలన్నారు. ముఖ్యంగా అన్నదాన ప్రాంతాలలో పైప్ పెండాల్స్, లైటింగు ఏర్పాటు, మంచినీటి సరఫరా ఏర్పాటు ఉండాలన్నారు.

**క్యూలైన్లలో ఏర్పాట్లు :** క్యూలైన్లలో వేచివున్న భక్తులకు నిరంతర మంచినీరు, అల్పాహారాన్ని అందజేసే ఏర్పాట్లు చేయాలని అన్నప్రసాదవితరణ, ఆలయ మరియు క్యూల నిర్వహణ విభాగాలను కార్యనిర్వహణాధికారి ఆదేశించారు. క్యూకాంప్లెక్సు మరియు క్యూలైన్లలో అదనపు ఫ్యాన్లను ఏర్పాటు చేయాలన్నారు. అవసరమైనచోట్ల కూలర్ల ఏర్పాటు కూడా ఉండాలన్నారు.

**తాత్కాలిక వసతి :** మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలలో ఏర్పాట్లు చేసినట్లుగానే భక్తులు సేద తీరేందుకు ఉగాది మహోత్సవాలలో కూడా జర్మన్‌షెడ్లు, పైప్‌పెండాల్స్ ( చలువ పందిర్లు) మొదలైనవి ఏర్పాటు చేయాలని ఆదేశించారు. శ్రీశైలంలోని పలు ఖాళీ ప్రదేశాలలో ముఖ్యంగా బసవవనం, బాలగణేశవనం, ఆలయ ఉత్తరభాగంలో గల ఉద్యానవనం, ఆలయ దక్షిణభాగంలో గల ఉద్యానవనం, శివదీక్షా శిబిరాలు, హేమారెడ్డిమల్లమ్మ మందిర ప్రాంతం మొదలైన చోట్ల చలువపందిర్లు ( పైప్ పెండాల్స్) ఏర్పాటు చేయాలన్నారు. గత సంవత్సరం కంటే కూడా వీలైనంత ఎక్కువ విస్తీర్ణములో పెండాల్స్ ను ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. కనీసం 20 నుంచి 30శాతం దాకా ఈ అదనపు ఏర్పాట్లు ఉండాలన్నారు.

**స్వచ్ఛందసేవకుల సహకారం:** భక్తులకు సేవలను అందించేందుకు కర్ణాటక, మహారాష్ట్ర ప్రాంతాలకు చెందిన స్వచ్ఛందసేవకుల సహకారాన్ని తీసుకోవాలన్నారు. క్యూలైన్లలో అల్పాహారం, మంచినీటిని అందజేయడం, అన్నదానం మొదలైన చోట్ల ఈ స్వచ్ఛంద సేవకుల సేవలు వినియోగించుకోవాలన్నారు. ఆలయంలో స్వచ్ఛంద సేవలను అందించే సేవకులకు నిర్ణీత వేళలలో షిప్టులను నిర్ణయించి వీరికి తదనుగుణంగా తాత్కాలిక గుర్తింపు కార్డులను అందజేయాలన్నారు.

**విద్యుద్దీకరణ :** భక్తులరద్దీని దృష్టిలో ఉంచుకుని శ్రీశైలమంతటా పలు ఆరుబయలు ప్రదేశాలలో లైటింగ్ ఏర్పాట్లు చేయాలన్నారు. దేవస్థానం అతిథిగృహాల ప్రాంగణం, ఉద్యానవనాలు, తాత్కాలిక వసతిప్రదేశాలు మొదలైన చోట్ల వీలైనంత ఎక్కువ విస్తీర్ణంలో ఈ తాత్కాలిక లైటింగ్‌ను ఏర్పాటు చేయాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు.

**వైద్య ఆరోగ్య సేవలు** : లక్షలాదిసంఖ్యలో భక్తులు వస్తున్న కారణంగా అవసరానికి సరిపడ మేరకు దేవస్థానం వైద్యశాలలో అవసరమైన మేరకు ఔషధాలను అందుబాటులో ఉంచుకోవాలన్నారు. గుండెజబ్బులు మొదలైన వాటికి అవసరమైన అత్యవసరమైన మందులు, కాలినడకన వచ్చే భక్తులకు బొబ్బల నుండి ఉపశమనం కల్పించేందుకు పూత మందులు (ఆయింట్‌మెంట్‌మందు) మొదలైన వాటితో పాటు అవసరమైన సూది మందులను కూడా సిద్ధంగా ఉండేవిధంగా చర్యలు చేపట్టాలన్నారు. ముఖ్యంగా క్షేత్రపరిధిలోనూ మరియు కైలాసద్వారం మొదలైనచోట్ల జిల్లా వైద్యశాఖ సహకారముతో తాత్కాలిక వైద్యశిబిరాలను ఏర్పాటు చేయాలన్నారు.

**పారిశుద్ధ్యం :** పారిశుద్ధ్య నిర్వహణకుగాను మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల లాగానే కార్యాచరణ ప్రణాళిక రూపొందించి ఆ దిశలో చర్యలు తీసుకోవాలన్నారు. పారిశుద్ధ్య పనులకు గాను దేవస్థానం పారిశుద్ధ్య సిబ్బందితో పాటు అదనంగా సిబ్బందిని ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఎప్పటికప్పుడు చెత్తచెదారాలను తొలగించేందుకుగాను అవసరమైన సంఖ్యలో ట్రాక్టర్లను అందుబాటులో ఉంచుకోవాలన్నారు. క్షేత్రపరిధిలో పలుచోట్ల గల శాశ్వతమరుగుదొడ్లను భక్తులు వినియోగించుకునేందుకు వీలుగా అందుబాటులో ఉంచాలన్నారు. వీటితో పాటు ఈ సంవత్సరం అదనంగా పలుచోట్ల తాత్కాలిక మరుగుదొడ్లను కూడా ఏర్పాటు చేయాలన్నారు.


అదేవిధంగా స్వచ్ఛ శ్రీశైలంలో భాగంగా క్షేత్రపరిధిలో బహిరంగమలమూత్రవిసర్జనను నిషేధించిన విషయమై సూచికబోర్డుల ద్వారా భక్తులకు అవగాహన కల్పించాలన్నారు.

**సూచిక బోర్డులు :** భక్తులకు సమాచారాన్ని తెలియజేసేందుకు అవసరమైన అన్ని చోట్ల కూడా కన్నడభాషలో విస్తృతంగా సూచికబోర్డులను ఏర్పాటు చేయాలన్నారు.

**పుష్పాలంకరణ :** ఉత్సవాలలో ప్రత్యేకంగా పుష్పాలంకరణ చేయాలని ఉద్యానవిభాగాన్ని ఆదేశించారు.

**సాంస్కృతిక కార్యక్రమాలు :** ఉత్సవాలలో భక్తులను అలరించేందుకు కన్నడ సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేయాలన్నారు. కన్నడ భక్తి సంగీతవిభావరి కార్యక్రమాలను ఏర్పాటు చేయడంతో పాటు కన్నడ ప్రవచనాలు, కన్నడ భక్తినాటకాలు కూడా ఏర్పాటు చేయాలని ఆదేశించారు.

**సమాచార కేంద్రాల ఏర్పాట్లు :** ఉత్సవాలలో భక్తుల సౌకర్యార్థమై నందిసర్కిల్, కల్యాణకట్ట, పాతాళగంగమెట్లమార్గం, సాక్షిగణపతి, హేమారెడ్డి మల్లమ్మ మందిరం, యజ్ఞవాటిక, దేవస్థానం వైద్యశాల మొదలైన చోట్ల తాత్కాలిక సమాచార కేంద్రాలను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఈ సమాచార కేంద్రాలలో కన్నడ ప్రాంతాల స్వచ్ఛందసేవకులను ఏర్పాటు చేసుకుని వారి సహకారంతో భక్తులకు తగు సమాచారాన్ని అందజేయాలన్నారు.



# అద్దె షాపుల రూము బాడుగలను వారం లోపు చెల్లించాలి.

### బేతంచెర్ల నగర పంచాయితి కమిషనర్ డి. హరి ప్రసాద్.




బేతంచెర్ల నగర పంచాయతీ పరిధిలో గల, నగర పంచాయితి షాపు రూములను,, అద్దెకు తీసుకొని వుంటున్న, షాప్ రూముల వారి బకాయిలకు సంభందించి, ఒక వారం రోజుల లోగా బకాయిలు చెల్లించాలని, ఇప్పటికే మీకు నోటీసులు జారీ చేసి ఉన్నాము అని, మీకు ఇచ్చిన గడువు లోగా బకాయిలు చెల్లించవలెను. లేనియెడల మీ యొక్క షాపు రూమును సీజ్ చేసి,మీపై మున్సిపల్ చట్టం ప్రకారము చర్యలు తీసుకొని, సదరు రూమును, మరలా వేలం వేయ గల వారమని కమీషనర్ హరిప్రసాద్ బుధవారం నాడు అద్దె కు తీసుకొని బకాయి పడ్డ వారికి నోటీసు ద్వారా హెచ్చరించ డమైనదని ప్రకటన ద్వారా కమీ షనర్ తెలియ జేశారు

# నంద్యాలలో సి & డి ప్లాంట్ నిర్మాణం వేగవంతం చేయాలి

### జూన్ 5లోపు పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశం



**నంద్యాల బ్యూరో, ఫిబ్రవరి18(నంది పత్రిక):-** నంద్యాల పట్టణంలో నిర్మాణ & ధ్వంస వ్యర్థాల నిర్మాణ పనులను 2026 జూన్ 5వ తేదీ నాటికి తప్పనిసరిగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ జి రాజకుమారి అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టర్ ఛాంబర్ లో నిర్మాణ & ధ్వంస వ్యర్థాల సమర్థ నిర్వహణ కోసం ప్రతిపాదించిన సి & డి ప్లాంట్ స్థాపన, ప్రారంభం మరియు ప్లాంటేషన్ కార్యక్రమాల పురోగతిపై జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో పర్యావరణ ఇంజనీర్ పి.వి. కిషోర్ రెడ్డి, నంద్యాల ఆర్డీఓ సి. విశ్వనాథ్, మున్సిపల్ కమిషనర్ బి. శేషన్న, జోనల్ మేనేజర్ వై. మధుసూదన్ రెడ్డి, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ నంద్యాల పట్టణంలో సి & డి ప్లాంట్ నిర్మాణ పనులను 2026 జూన్ 5వ తేదీ నాటికి తప్పనిసరిగా పూర్తి చేయాలని మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు. పర్యావరణ పరిరక్షణకు అనుగుణంగా, పట్టణ అభివృద్ధిని సమన్వయం చేస్తూ ఈ ప్లాంట్‌ను సమయానికి పూర్తి చేయాల్సిన అవసరం ఉందన్నారు. సి & డి వ్యర్థాల శాస్త్రీయ నిర్వహణ ద్వారా పట్టణంలో స్వచ్ఛత, పర్యావరణ సమతుల్యత మెరుగుపడుతుందని తెలిపారు. పనుల పురోగతిని నిరంతరం పర్యవేక్షిస్తూ, ఎలాంటి ఆలస్యం లేకుండా వేగవంతంగా అమలు చేయాలని ఆదేశించారు. ప్లాంట్‌కు సంబంధించిన డీటైల్ ప్రాజెక్ట్ రిపోర్ట్ ను సిద్ధం చేయాలని జోనల్ మేనేజర్ ను కలెక్టర్ ఆదేశించారు. ప్రాజెక్ట్‌లో అవసరమైన సాంకేతిక అంశాలు, వ్యయ అంచనాలు, పర్యావరణ అనుమతులు తదితర అంశాలు స్పష్టంగా ప్రతిబింబించేలా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు.

# బసవన్న గోశాల నుండి సాగు రైతులకు ఎద్దుల పంపిణీ



**బనగానపల్లె ఫిబ్రవరి 18 నంది పత్రిక** యాగంటి క్షేత్రం సమీపంలో బుర్రా వెంకటేశ్వర్లు స్థాపించి నడుపుచున్న బసవన్న గోశాలలో పోసిస్తున్న ఎద్దులను సాగుకు పనికి వచ్చే సమయానికి వాటిని అడిగిన పేద రైతులకు పంపిణీ చేస్తూ వస్తున్నారు. ఈ నేపథ్యంలో బుధవారము కూడ కొంతమంది రైతులకు ఎద్దులను పంపిణీ చేశారు. ప్యాపిలి మండలం నేరేడుజెల్ల, ఉప్పలపాడు, మీరాపురం గ్రామాల్లోని రైతులకు వ్యవసాయ యోగ్యమైన ఎద్దులను పంపిణీ చేశారు ఈ పంపిణీ కార్యక్రమంలో కాటసాని తిరుపాల్ రెడ్డి యాగంటి పల్లె బండి బ్రహ్మానందరెడ్డి, యాగంటి దేవస్థానం మాజీ చైర్మన్ తోట బుచ్చిరెడ్డి బుర్ర వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.ఈ సందర్భంగా తిరుపాల్ రెడ్డి మాట్లాడుతూ బుర్రా వెంకటేశ్వర్లు తాను ఏర్పాటు చేసిన బసవన్న గోశాలలో పెద్ద సంఖ్యలో గోవులను పోషిస్తూ వాటి నుండి వచ్చే పాలను యాగంటి స్వామి వారి అభిషేకాలకు, చుట్టుపక్కల గ్రామాలలోని చంటి పిల్లలకు అందజేస్తున్నారని, అదే సమయంలో మగ దూడలను పోషించి వాటిని వ్యవసాయానికి పనికి వచ్చే ఎద్దులుగా పోషించి సాగుకు అవసరమైన రైతులకు వాటిని పంపిణీ చేస్తుండడం గొప్ప విషయం అని పేర్కొన్నారు. గతంలో కూడా సంక్రాంతి మహాశివరాత్రి పర్వదినాల సందర్భంగా గోశాలలో ఉన్నటువంటి ఎద్దులను సాగు కోసం అడిగిన రైతులకు ఇవ్వడం జరిగిందని ఇంత మంచి కార్యక్రమం చేస్తున్న ఆయనకు భగవంతుడు ఆశీస్సులు అందజేయాలని తలంచారు.

## జైలు నుంచి విడుదలైన 'ఐబొమ్మ' రవి

తెలుగు సినిమా పైరసీకి కేంద్రంగా మారిన 'ఐబొమ్మ' వెబ్‌సైట్ నిర్వాహకుడు ఇమంది రవి నేడు చంచల్‌గూడ జైలు నుంచి విడుదలయ్యాడు. పైరసీ కేసులో అరెస్టయిన రవికి తెలంగాణ హైకోర్టు మంగళవారం షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేయడం తెలిసిందే. తెలుగు సినిమాలను పైరసీ చేస్తూ వెబ్‌సైట్‌లో అక్రమంగా అప్‌లోడ్ చేస్తున్నారన్న ఆరోపణలపై సైబర్ క్రైమ్ పోలీసులు మూడు నెలల క్రితం, గత నవంబరులో రవిని అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. విదేశాల నుంచి వెబ్‌సైట్‌ను నడుపుతూ, బెట్టింగ్ యాప్‌ల ద్వారా కోట్ల రూపాయలు ఆర్జించినట్లు దర్యాప్తులో పోలీసులు గుర్తించారు. ఈ పైరసీ వల్ల తెలుగు చిత్ర పరిశ్రమకు భారీ ఆర్థిక నష్టం

# కొల్లేరులో సహజ సిద్ధమైన చేపల పెంపకం, వ్యవసాయాన్ని ప్రోత్సహించాలి...

### రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్.





భీమవరం చీఫ్ బ్యూరో ఫిబ్రవరి 18 నంది పత్రిక రాష్ట్ర సచివాలయం నుండి గురువారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కొల్లేరుపై ఉభయ పశ్చిమగోదావరి జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. భీమవరం కలెక్టరేట్ నుండి జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి పశ్చిమగోదావరి జిల్లాను ప్రస్తావిస్తూ కొల్లేరు సరస్సుకు సంబంధించి సరిహద్దుల రేషన్లైజేషన్ విషయమై సాధ్యసాధ్యాలు పరిశీలించాలన్నారు. కొల్లేరు అభయారణ్య నోటిఫికేషన్ ప్రకారం నోటిపై అయిన భూములను డి-మార్కెషన్ పెండింగ్ ఉంటే త్వరగా పూర్తి చేయాలి అన్నారు. కొల్లేరులో సహజ సిద్ధమైన చేపల పెంపకం, వ్యవసాయాన్ని ప్రోత్సహించాలన్నారు. కొల్లేరులో నార్త్ ఈస్ట్ కార్నర్ లో రీ లొకేషన్ విషయమే గ్రామ సభలు నిర్వహించి సాధ్యసాధ్యాలు పరిశీలించాలన్నారు. జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి వివరిస్తూ పశ్చిమగోదావరి జిల్లా పరిధిలో 10 కొల్లేరు గ్రామాలలో అటవీ, రెవెన్యూ, సర్వే శాఖలు సంయుక్తంగా వెరిఫికేషన్ చేసి డి-మార్కేషన్ పూర్తి చేయడం జరిగిందని తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్ లో ఆర్డిఓ కె.ప్రవీణ్ కుమార్ రెడ్డి, కలెక్టరేట్ డిప్యూటీ తహసిల్దార్ ఎం.సన్యాసిరావు పాల్గొన్నారు.

# పశువులు రైతుల కుటుంబాలకు ఆర్థిక భరోసాగా నిలుస్తాయి..





**పాడి, పసుపు నానుడికి అర్థంగా ప్రతి ఒక్క రైతు కనీసం ఒక ఆవు, గేదె పెంచాలి..**

**పశ్చిమగోదావరి జిల్లాలో నానాటికి తరిగిపోతున్న పశుసంపదను అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలి**

**పశువులు కలిగి ఉంటే అన్ని కాలాల్లో ఆదాయం ఉన్నట్టే**

**ప్రభుత్వం అందిస్తున్న ఉచిత వైద్య శిబిరాలను పశు రైతులు సద్వినియోగం చేసుకోవాలి**

పాలకొల్లు చీఫ్ బ్యూరో: ఫిబ్రవరి 18, నంది పత్రిక పాలకొల్లు మండలం అగర్తిపాలెంలో పశుసంవర్ధక శాఖ మరియు అగర్తిపాలెంలో ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం సంయుక్తంగా ఏర్పాటుచేసిన మెగా పశు వైద్య శిబిరాన్ని బుధవారం జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ప్రారంభించారు. తొలుత గోమాతకు పూజ చేసి నమస్కరించారు. గర్భకోశ శస్త్రచికిత్స, నట్టల నివారణ, గోమార్ల నివారణ, దూడల అందాల పోటీ శిబిరాలను, ఉచితంగా అందించే మందులు, పరీక్షలు కోసం ఏర్పాటు చేసిన ల్యాబ్ ను స్వయంగా పరిశీలించి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రైతులతో ఏర్పాటుచేసిన సమావేశంలో జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ సొంతంగా పాడిచేసి పాలు తాగడం వలన ఆరోగ్యంగా ఉంటారని, కల్తీ పాలపై నిత్యం వార్తలను వింటున్నామని, అవి క్యాన్సర్ కూడా కారణం అవుతున్నాయి అన్నారు. పశ్చిమగోదావరి జిల్లాలో పశుగణాభివృద్ధి గణనీయంగా తగ్గుతుందని, రైతుకి వ్యవసాయంతో పాటు పాడి ఉంటేనే తగినంత ఆర్థిక అభివృద్ధి ఉంటుందన్నారు. పాడి పంటలు అనేది ఎప్పటినుండో రైతులతో మమేకమైనదని పంటల నుండి పాడిని విడదీయరానిదన్నారు. ప్రతి ఇంటి ముందు ఆవు, గేదె ఏదో ఒకటి పెంచుకోవాలని సూచించారు. పశువుల సంరక్షణ ద్వారా ఆదాయం పొందాలని, చూడకురాని పశువులను సమయానికి వైద్య పరీక్షలు చేయించి మేలు పొందాలన్నారు. ప్రభుత్వం పశువైద్యశాలలో పశువులకు కావాల్సిన పరీక్షలు చేయించి వైద్యుల సలహా మేరకు చికిత్సలు చేయించాలని సూచించారు. పశు వైద్యులు నూతన సాంకేతికతను అందిపుచ్చుకునేలా శిక్షణను అందించాలని జిల్లా పశువైద్య శాఖ అధికారికి సూచించారు. పశువైద్య శిబిరం సందర్శన ద్వారా నేడు రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు స్వస్థలాన్ని చూడడం చాలా సంతోషంగా ఉందన్నారు. వారికి కూడా పాడిపంటలు అంటే చాలా ఇష్టమని, వారు వ్యవసాయ క్షేత్రంలో పనిచేస్తున్న ఫోటోలను కూడా నేను చూశానని ఈ సందర్భంగా తెలిపారు. 2020 సంవత్సరంలో విడుదల చేసిన పశుగణాభివృద్ధి లెక్కల ప్రకారం పాలకొల్లు, యలమంచిలి మండలాల్లో 4,908 ఆవులు, 14,033 గేదెలు, 3,144 గొర్రెలు, 2,586 మేకలు, 58,796 పెరటి కోళ్లు, 61,000 పౌల్ట్రీ ఫారం కోళ్లు ఉన్నాయని తెలిపారు. జనవరి 19 నుండి జనవరి 30 వరకు 59 పశు ఆరోగ్య శిబిరాలను నిర్వహించి 1,182 పశువులకు చికిత్స చేయడం జరిగిందని, అలాగే 2,439 పశువులకు నట్టల నివారణ ముందును అందజేయడం జరిగింది అన్నారు. ఈరోజు నిర్వహించిన దూడల అందాల పోటీలలో గెలుపొందిన దూడల రైతులకు ఏపీ లైవ్ స్టాక్ ఏజెన్సీ సౌజన్యంతో పాలక్యాను, దబేరా, బలవర్ధకమైన టానిక్ ను బహుమతిగా జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో నరసాపురం ఆర్డీవో దాసిరాజు, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి కోటి లింగరాజు, డిప్యూటీ డైరెక్టర్లు జవ్వార్ హుస్సేన్, ఎల్.కె సుధాకర్, మంత్ర నాయక్, జి.సత్యనారాయణ, డాక్టర్ ఎస్.సుమ, తహసిల్దార్ వై.కృష్ణ కిషోర్, సర్పంచ్ కావలి లక్ష్మీకుమారి, ఏఎంసీ చైర్మన్ కె.విజయభాస్కర్, పి ఎస్ సి ఎస్ చైర్మన్ జాన్ రాజ్, స్థానిక నాయకులు పాముల రజిని, పలువురు జడ్పిటిసిలు, ఎంపీటీసీలు, ఏహెచ్ఏలు, తదితరులు పాల్గొన్నారు.





# జిల్లాలో ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చెయ్యాలి

### జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి



భీమవరం చీఫ్ బ్యూరో ఫిబ్రవరి 18 నంది పత్రిక జిల్లా కలెక్టరేట్ వశిష్ట సమావేశ మందిరం నందు బుధవారం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశమై ఓటర్ల మ్యాపింగ్, ఫారం 6,7,8 క్లైమ్ల పరిష్కారం, యువ ఓటర్ల నమోదు ప్రచారం తదితర అంశాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా రాజకీయ పార్టీలు ప్రతినిధులు సమావేశం దృష్టికి తీసుకువచ్చిన పలు అంశాలపై జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి సమాధానం ఇస్తూ బిఎల్వోలు ఫీల్డ్ వెరిఫికేషన్ కి వెళ్ళిన సందర్భంలో ఐడెంటి కార్డును తప్పనిసరిగా ధరించాలన్నారు. వివిధ కళాశాలల్లో యువ ఓటర్ల నమోదుకు అవగాహన సదస్సులను నిర్వహించి, ఓటర్లుగా నమోదు చేయించాలని తెలిపారు. ఓటర్ల జాబితా, బి ఎల్ వోల జాబితాలను రాజకీయ పార్టీ ప్రతినిధులకు అందజేయాలని సూచించారు. 2025 వరకు చనిపోయిన ఓటర్ను జాబితా నుండి తొలగించి, కొత్త ఓటర్లను నమోదు చేయాలని సూచించారు. పాలకొల్లు నియోజకవర్గానికి కె ఆర్ ఆర్ సి డిప్యూటీ కలెక్టర్ ను, తాడేపల్లిగూడెం నియోజకవర్గానికి తాడేపల్లిగూడెం ఆర్డీవోను ఇఆర్వోలుగా జిల్లా ఎన్నికల అధికారి మరియు కలెక్టర్ ప్రతిపాదిస్తూ ఎలక్షన్ కమిషన్ కు ప్రతిపాదనలను పంపడం జరిగినది. ఈ సమావేశంలో డిఆర్ఓ బి.శివన్నారాయణ రెడ్డి, ఎలక్షన్ సెక్షన్ డిప్యూటీ తహసిల్దార్ మద్రాపు సన్యాసిరావు, వివిధ రాజకీయ పార్టీ ప్రతినిధులు టిడిపి మరపట్ల శ్యాంబాబు, బిజెపి కె.రవికుమార్, జేఎస్పీ బి.శివ, వైయస్సార్సీపి కే.నాగేశ్వరరావు, సిపిఎం బి.వాసుదేవరావు పాల్గొన్నారు.



# గవర్నర్ చేతుల మీదుగా'విశిష్ట ప్రతిభా రత్న' అవార్డుతో మెరిసిన సెరినిటీ విద్యార్థులు

### - కరస్పాండెంట్ నోముల జంగిరెడ్డి



నంది దినపత్రిక.. హిందీ సేవా సదన్ మహావిద్యాలయ్ నిర్వహించిన రాష్ట్ర స్థాయి పరీక్షల్లో ప్రథమ స్థానం సాధించిన నాగారం సెరినిటీ పాఠశాల విద్యార్థులు హరిక, ఆరాధ్య గవర్నర్ చేతుల మీదుగా 'విశిష్ట ప్రతిభా రత్న' పురస్కారం అందుకోవడం పాఠశాలకు గర్వకారణమని కరస్పాండెంట్ నోముల జంగిరెడ్డి పేర్కొన్నారు. రాష్ట్ర స్థాయిలో అగ్రస్థానం సాధించి రూ.2,500 నగదు పురస్కారం, బంగారు పతకం, ప్రశంసా పత్రం అందుకోవడం విద్యార్థుల ప్రతిభకు నిదర్శనమని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ చేతుల మీదుగా అవార్డు అందుకోవడం ప్రత్యేక గౌరవంగా భావిస్తున్నామని అన్నారు. ఈ విజయానికి కృషి చేసిన ఉపాధ్యాయులను అభినందిస్తూ, విద్యార్థులను పాఠశాల తరఫున బుధవారం విద్యార్థులను ప్రత్యేకంగా సత్కరించి అభినందించారు. భవిష్యత్తులో కూడా మరిన్ని విజయాలు సాధించి పాఠశాల పేరును రాష్ట్ర స్థాయిలో మరింత ప్రతిష్ఠాత్మకంగా నిలబెట్టాలని ఆకాంక్షించారు.

# మార్చి నెలలో జరగనున్న పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు సజావుగా, ప్రశాంత వాతావరణంలో జరిగే విధంగా పటిష్టమైన ఏర్పాట్లు.

**మార్చి 16 నుండి ఏప్రిల్ 1 వరకు 10వ తరగతి పబ్లిక్ పరీక్షలు నిర్వహణ.**

**జిల్లాలో 132 కేంద్రాల్లో 24,166 మంది పరీక్షలకు హాజరు కానున్న విద్యార్థిని, విద్యార్థులు.**

**జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి.**

భీమవరం చీఫ్ బ్యూరో ఫిబ్రవరి 18 నంది పత్రిక కలెక్టరేట్ వశిష్ట సమావేశ మందిరంలో 10 తరగతి, ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షల నిర్వహణ ఏర్పాట్లపై బుధవారం విద్యాశాఖ, ఇంటర్మీడియట్, సంబంధిత శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మార్చి నెలలో జరగనున్న 10 తరగతి, ఇంటర్మీడియట్ పరీక్షలు సజావుగా, ప్రశాంత వాతావరణంలో జరిగే విధంగా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి ఎటువంటి లోటు పాట్లు లేకుండా సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి సంబంధిత అధికారులను ఆదేశించారు. జిల్లాలో పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు మార్చి 16 నుండి ఏప్రిల్ 1వ తేదీ వరకు జరుగుతాయని, ఈ పరీక్షలు 132 కేంద్రాలలో నిర్వహించడం జరుగుతుందన్నారు. 24,166 మంది రెగ్యులర్, ప్రైవేట్ విద్యార్థులు ఈ పబ్లిక్ పరీక్షలకు హాజరుకానున్నట్లు తెలిపారు. ఉదయం 9.30 గంటల నుండి మధ్యాహ్నం 12.45 గంటల వరకు పరీక్షలు జరుగుతాయి అన్నారు. ఆంధ్రప్రదేశ్ ఓపెన్ స్కూల్ ద్వారా ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలు మార్చి 2వ తేదీ నుండి 13వ తేదీ వరకు 3 సెంటర్లలో ఉదయం 9.00 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు పరీక్షలు జరుగుతాయని, ఈ పరీక్షలకు 652 మంది రెగ్యులర్, ప్రైవేట్ విద్యార్థులు హాజరుకానున్నారని తెలిపారు. అదేవిధంగా ఎస్ఎస్ సి ఓపెన్ స్కూల్ ద్వారా పబ్లిక్ పరీక్షలు మార్చి 16వ తేదీ నుండి 28వ తేదీ వరకు 8 కేంద్రాలలో ఉదయం 9:30 గంటల నుండి మధ్యాహ్నం 12:30 గంటల వరకు జరుగుతాయన్నారు. ఈ పరీక్షలకు 680 రెగ్యులర్, ప్రైవేట్ విద్యార్థులు హాజరుకానున్నట్లు తెలిపారు. పదవ తరగతి పరీక్షల నిర్వహణ ఏర్పాట్లపై సమీక్షిస్తూ పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ విధించి పటిష్టమైన భద్రత ఏర్పాట్లు చేయాలని పోలీసు శాఖను ఆదేశించారు. పరీక్ష కేంద్రాల్లో ఎటువంటి విద్యుత్ అంతరాయం లేకుండా చూసుకోవాలని విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు. పరీక్షలకు హాజరయ్యే విద్యార్థిని, విద్యార్థులకు త్రాగునీరు సౌకర్యం, టాయిలెట్స్ ఏర్పాటు చేయాలన్నారు. పరీక్షా కేంద్రాలకు హాజరయ్యే విద్యార్థినీ, విద్యార్థులకు పరీక్షల సమయాన్ని అనుగుణంగా ఉదయం, సాయంత్ర వేళల్లో ఆర్టీసీ బస్సులను నడపాలని ట్రాన్స్పోర్ట్ అధికారులు ఆదేశించారు. పరీక్ష కేంద్రాల వద్ద మెడికల్ క్యాంపులు ఏర్పాటుచేసి మందులను అందుబాటులో ఉంచాలని వైద్య ఆరోగ్యశాఖ అధికారులను ఆదేశించారు. పరీక్ష కేంద్రాల సమీపంలో జిరాక్స్ సెంటర్లు మూసి ఉంచేలా చర్యలు తీసుకోవాలన్నారు. పరీక్షలు నిర్వహణలో ఎక్కడ ఎటువంటి ఇబ్బందులు లేకుండా పగడ్బందీగా ఏర్పాట్లు చేయాలని సంబంధిత శాఖ అధికారులను జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ఆదేశించారు. ఈ సమావేశంలో డిఆర్ఓ బి.శివన్నారాయణ రెడ్డి, డీఈవో ఇ.నారాయణ, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి జి.ప్రభాకర్ రావు, డిపిఓ ఎం.రామనాథరెడ్డి, జిల్లా స్వర్ణ గ్రామ స్వర్ణ వార్డు అధికారి వై.దోసి రెడ్డి, డి ఎం అండ్ హెచ్ ఓ జి.గీతా బాయ్, డి.ఎస్.పి రఘువీర్ విష్ణు, డి టి ఓ మహమ్మద్ బేగ్, ట్రాన్స్పోర్ట్, పోస్టల్ శాఖాధికారులు, తదితరులు పాల్గొన్నారు..



# రెవెన్యూ సర్వీస్ అసోసియేషన్ నూతన అధ్యక్ష, కార్యదర్శులకు సన్మానం.

మహబూబాబాద్, ఫిబ్రవరి 18(నంది పత్రిక):ఇటీవల ఎన్నికైన మహబూబాబాద్ జిల్లా రెవెన్యూ సర్వీస్ అసోసియేషన్ అధ్యక్షులు యు.సునీల్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి ఎంఏ.ఫిరోజ్ లను బుధవారం కలెక్టరేట్ లోని డిపిఆర్ఓ కార్యాలయంలో డిపిఆర్ఓ రాజేంద్ర ప్రసాద్ ఆధ్వర్యంలో రెవిన్యూ అధికారులు సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సునీల్ రెడ్డి మాట్లాడుతూ రెవెన్యూతో పాటు, అన్ని విభాగాల ఉద్యోగుల న్యాయమైన, వృత్తి పరమైన సమస్యలకు తెలంగాణ రెవెన్యూ సర్వీస్ అసోసియేషన్ అండగా ఉంటుందని తెలిపారు. ఈ సన్మాన కార్యక్రమంలో డిపిఆర్ఓ పి.రాజేంద్ర ప్రసాద్, కలెక్టరేట్ ఏవో పవన్ కుమార్, పర్యవేక్షకులు మదన్ గోపాల్, రాజేష్, దామోదర్, సిబ్బంది రవీందర్, రంజిత్ తదితరులు పాల్గొన్నారు.



# పిల్లలందరూ, మరి ముఖ్యంగా బాలికలు అందరూ మధ్యాహ్న భోజనాన్ని పాఠశాలల నందే స్వీకరించాలి

**విస్సాకోడేరు జడ్పీ స్కూల్ నందు విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేసిన కలెక్టర్..**

**ప్రభుత్వం మంచి పోషక విలువలతో కూడిన మెనూతో ఆహార పదార్థాలను తయారు చేస్తున్నదని తల్లిదండ్రులు, విద్యార్థులు గ్రహించాలి**

**విద్యార్థులు పాఠశాల నుండే మధ్యాహ్నం భోజనం చేసేలా తల్లిదండ్రులు ప్రోత్సహించాలి**

**క్రమశిక్షణతో కూడిన విద్యను నేర్చినప్పుడే చదువులో రాణింపు ఉంటుందని హితువు**

**నేడు అధికారులందరూ జిల్లాలోని అన్ని పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథకం మూకుమ్మడి తనిఖీలు..**

**తరచూ అధికారులు పాఠశాలలను సందర్శించి మధ్యాహ్న భోజనం స్వయంగా రుచి చూడాలి**

**విద్యార్థులతో విడివిడిగా మాట్లాడి మధ్యాహ్న భోజనం ఆహార పదార్థాల నాణ్యతపై సమాచారాన్ని తెలుసుకోవాలి**

**పిల్లలకు అందించే మధ్యాహ్న భోజనం నాణ్యత, పరిణామాల్లో అలసత్వం వహించే వంట వారిపై చర్యలు ఉంటాయి**

**జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి**



**భీమవరం: చీఫ్ బ్యూరో ఫిబ్రవరి 18, నంది పత్రిక** రాష్ట్ర ప్రభుత్వం ఎంత ఖర్చైనా వెనుకాడకుండా మంచి పౌష్టిక విలువలు కలిగిన చక్కటి మెనూ తయారు చేయించి "డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం" పేరున ప్రతి ప్రభుత్వ పాఠశాలల్లో అమలు చేస్తున్నదని, ప్రతి ఒక్క విద్యార్థి మధ్యాహ్నం భోజనాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. పాలకోడేరు మండలం విస్సాకోడేరు జిల్లా పరిషత్ పాఠశాలను బుధవారం జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా మధ్యాహ్న భోజన పదార్థాలను తనిఖీ చేసి, పాఠశాల పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ పౌష్టిక ఆహారంపై ప్రతి ఒక్క తల్లిదండ్రులు అవగాహన కలిగి ఉండాలని, అప్పుడే వారి పిల్లలు మధ్యాహ్నం భోజనం పాఠశాలల్లోనే ఎందుకు చేయాలో ఆలోచన ఉంటుందన్నారు. సమతుల ఆహారం ద్వారా విద్యార్థులలో మానసిక, శారీరక ఎదుగుదలతో పాటు, చదువులో రాణించగలరన్నారు. మన ఇంట్లో సాధారణంగా అన్నం, ఒక కూరతోనే భోజనాన్ని ముగిస్తామని, అలా కాకుండా మధ్యాహ్న భోజనంలో మంచి పోషక విలువ లభించే ప్రతి రోజు గుడ్డు (శనివారం మినహా), వారానికి రెండు రోజులు ఆకుకూరలతో కలిపి పప్పు, కాయగూరలు, సాంబారు లేదా రసం, వారానికి ఒకరోజు స్వీట్, ఒకరోజు వెజ్ బిర్యానీ, తదితర పదార్థాలను విద్యార్థులకు అందించడం జరుగుతుందన్నారు. ఇంత చక్కటి ఆహారాన్ని ప్రతి ఒక్క విద్యార్థి తప్పకుండా భుజించాలన్నారు. ఈరోజు జిల్లాలోని పాఠశాలల్లో ఒక్కొక్క అధికారి ఒక్కొక్క పాఠశాలలో ఒకేసారి మధ్యాహ్నం భోజనం తనిఖీ చేసేందుకు ఆదేశించడం జరిగిందని, అన్ని పాఠశాలలో పెద్ద ఎత్తున మధ్యాహ్న భోజనం పథకాన్ని అధికారులు పరిశీలించడం జరిగిందన్నారు. మధ్యాహ్న భోజన పథకం తనిఖీలోన్ జిల్లా అధికారులు, ప్రత్యేక అధికారులు, మండల అధికారులు, అన్ని ఇంజనీరింగ్ డిపార్ట్మెంట్ల అధికారులు పాల్గొనడం జరిగిందన్నారు. నాణ్యత, పరిశుభ్రత, పరిమాణం తదితర అంశాలను పరిశీలించి నివేదిక అందజేస్తారని తెలిపారు. జిల్లా కలెక్టర్ నేలపై కూర్చుని విద్యార్థులతో కలిసి సహపంక్తి భోజనం చేస్తూ వారితో కొద్ది సమయం ముచ్చటించారు. రోజు పాఠశాలలోనే ఎందుకు మధ్యాహ్న భోజనం చేయాలో వివరించారు. ఇంత చక్కటి పోషక విలువలు కలిగిన భోజనం శారీరక, మానసిక ఆరోగ్యానికి ఎలా దోహదపడుతుందో విపులంగా వివరించారు. మీరు ఆరోగ్యంగా ఉంటేనే చక్కటి దేహదారుద్యంతో చదువుల్లో, ఆటల్లో రాణించగలుగుతారని, తద్వారా మీ లక్ష్యాలను చేరుకోగలుగుతారని హితవు పలికారు. ముఖ్యంగా ఆడపిల్లలు పాఠశాల నందే మధ్యాహ్నం భోజనం భుజించాలని ప్రమాణం తీసుకున్నారు. విద్యార్థులకు బాసటగా జిల్లా అధికారులు ఉంటారు, ఏ విషయమైనా నిర్భయంగా తెలియజేయండి చదువులో రాణిస్తేనే ఆర్థికంగా, సామాజికంగా జీవితంలో ఉన్నతంగా స్థిరపడతారన్నారు. చదువుకునే వయసులో చదువు పైనే దృష్టి పెట్టాలని, ఇతర తాత్కాలిక ఆకర్షణలకు లోనైతే భవిష్యత్తు అస్తవ్యస్తంగా ఉంటుందన్నారు. ఉన్నత చదువు ద్వారా సమాజంలో గుర్తింపుతో పాటు సొంత కాళ్లపై స్థిరపడేందుకు దోహదపడుతుందన్నారు. ఏ విషయమైనా మీ వద్దకు వచ్చే అధికారులకు గాని, మీ జిల్లా కలెక్టర్ కు గాని నిరభ్యంతరంగా సమాచారాన్ని అందించవచ్చుని, మీ చదువులు, వ్యక్తిగత విషయాలపై జిల్లా యంత్రాంగం అండగా నిలుస్తుందని తెలిపారు. క్రమం తప్పకుండా పాఠశాలకు హాజరు కావాలన్నారు. క్రమశిక్షణతో కూడిన విద్యను నేర్చినప్పుడే రాణింపు ఉంటుందని హితువు పలికారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి ఇ.నారాయణ, పాఠశాల స్పెషల్ ఆఫీసర్ మరియు పంచాయతీరాజ్ ఏ.ఇ వివిఎస్ విజయ్ కుమార్ రాజు, పాఠశాల హెచ్ఎం పఠాన్ భాషా ఖాన్, ఈఓపిఆర్డి మల్లాది రాంప్రసాద్, జెఎస్పి నాయకుడు గాదం నానాజీ, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు. .



## మధ్యాహ్న భోజన పథకం అమలుపై ఎస్ ఆర్ కె ఆర్ మున్సిపల్ హై స్కూల్ ఆకస్మిక తనిఖీ



**మధ్యాహ్న భోజన పథకం అమలుపై ఆరా**

**విద్యార్థులు ఇష్టంగా చదివి మంచి ఫలితాలను సాధించాలి**

**విద్యార్థులతో కలిసి భోజనం చేసిన జిల్లా జాయింట్ కలెక్టర్ రాహుల్ కుమార్ రెడ్డి**

**భీమవరం చీఫ్ బ్యూరో: ఫిబ్రవరి 18, నంది పత్రిక** భీమవరం పట్టణంలో ఏ ఆర్ కె ఆర్ మున్సిపల్ హై స్కూల్ ను బుధవారం జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మధ్యాహ్న భోజన పథకం అమలుపై ఆరా తీశారు. కిచెన్ రూమ్ లో ఉన్న ఆహార పదార్థాలను స్వయంగా పరిశీలించారు. విద్యార్థులతో మాట్లాడి వారి అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు ఆరోగ్యం దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం మధ్యాహ్న భోజన పథకం అమలు చేయడం జరుగుతుందని అన్నారు. మీరు ప్రతిరోజు సంతృప్తిగా భోజనం చేయాలని, భోజనం రుచిగా ఉంటుందా వండిన కూరలు ఎలా ఉంటున్నాయి అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. చదువులో క్రమశిక్షణతో ముందుకు సాగాలని సూచించారు. పాఠశాలలో మౌలిక సదుపాయాలు త్రాగునీరు సౌకర్యం గురించి అడిగారు పరిశుభ్రంగా ఉండాలని భోజనంకు ముందు తర్వాత శుభ్రముగా చేతులు కడుక్కోవాలని విద్యార్థులకు సూచించారు. మధ్యాహ్న భోజన పథకంలో ఎటువంటి నాణ్యత లోపం లేకుండా అమలు చేయాలని నాణ్యత విషయంలో రాజీ పడకూడదని సంబంధిత అధికారులను ఆదేశించారు. విద్యార్థుల ఆరోగ్యం హాజరు శాతం పెంపు విద్యా ప్రమాణాలు అభివృద్ధికి మధ్యాహ్న భోజన పథకం దోహదపడుతుంది అన్నారు. ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ రాహుల్ కుమార్ రెడ్డి విద్యార్థులకు స్వయంగా భోజనం వడ్డించి పిల్లలతో కలిసి మాట్లాడుతూ భోజనం చేశారు. పాఠశాలకు డైనింగ్ హాలును దాతల సహకారంతో ఏర్పాటు చేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ రాహుల్ కుమార్ రెడ్డి పాఠశాల ప్రధానోపాధ్యాయులకు సూచించారు. అనంతరం జాయింట్ కలెక్టర్ రాహుల్ కుమార్ రెడ్డి పదవ తరగతి క్లాస్ రూమ్ లకు వెళ్లి విద్యార్థులతో మాట్లాడారు. విద్యార్థులు ఇష్టంగా చదివి మంచి ఫలితాలను సాధించాలని అన్నారు. పరీక్షలు అంటే భయం ఉండకూడదని సూచించారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన 100 డేస్ యాక్షన్ ప్లాన్ను క్రమశిక్షణతో చదివి రాష్ట్రంలో జిల్లాకు ప్రథమ స్థానమును తీసుకువచ్చి స్కూలుకు మంచి పేరు తేవాలని అన్నారు. గణితం సైన్స్ ఇంగ్లీషు వంటి సబ్జెక్టుల్లో ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని చెప్పారు. ప్రతివారం పెడుతున్న మార్క్ టెస్ట్ లు రాసి లోపాలను సరి చేసుకోవాలని, ఏమైనా తెలియని విషయాలు ఉంటే ఉపాధ్యాయులను అడిగి తెలుసుకోవాలని జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి విద్యార్థులకు సూచించారు. ఈ సందర్భంలో మండల విద్యాశాఖ అధికారి ఎన్.శ్రీనివాసరావు, ప్రధానోపాధ్యాయులు పి బి. శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు ఉన్నారు.



## ఐ ట్రిపుల్ సి పనుల పురోగతిపై సమీక్షించిన స్మార్ట్ సిటీ ఎం.డి. ఎన్.మౌర్య



**తిరుపతి చీఫ్ బ్యూరో ఫిబ్రవరి 18 నంది పత్రిక** నగరంలో ఏర్పాటు చేస్తున్న ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్ పనుల పురోగతిపై స్మార్ట్ సిటీ ఎం.డి, నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. కమాండ్ కంట్రోల్ సెంటర్ పనుల పురోగతిపై బుధవారం నగరపాలక సంస్థ కార్యాలయంలో ఇంజినీరింగ్, కాంట్రాక్టు సంస్థ ప్రతినిధులతో సమీక్షించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో ఏర్పాటు చేస్తున్న ఈ సెంటర్ ద్వారా ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని తెలిపారు. అధికారులు సమన్వయం చేసుకుని పనులు వేగంగా పూర్తి చేయాలని తెలిపారు. ఇంటిగ్రెటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్ ద్వారా ఏర్పాటు చేస్తున్న సిసి కెమెరాల అనుసంధానం పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో స్మార్ట్ సిటీ జనరల్ మేనేజర్ చంద్రమౌళి, సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, ఈ.ఈ.రవి, డి.ఈ.రాజు, ఎన్ఈసి సంస్థ జనరల్ మేనేజర్ అనురాగ్ సక్సెనా, క్ట్రాన్ సంస్థ ప్రతినిధులు సతీష్ కుమార్, కాంట్రాక్టు సంస్థ ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.



## ప్రతి రైతుకి విశిష్ట నమోదు సంఖ్య తప్పనిసరి



**వెలుగోడు, ఫిబ్రవరి 18 (నంది పత్రిక):** వెలుగోడు పట్టణంలోని స్థానిక రైతు సేవ కేంద్రం నందు తప్పనిసరిగా విశిష్ట నమోదు సంఖ్య (ఫార్మర్ రైతులు నంబర్) పొందాలని మండల వ్యవసాయ అధికారి స్వాతి సూచించారు.గ్రామాల్లోని రైతులు తమ గ్రామాల రైతు సేవ కేంద్ర సిబ్బందిని సంప్రదించి పూర్తి చేసుకోవాలని నిర్ణయించారు.ఈ ఫార్మర్ కాంబినేషన్ నెంబర్ ఉన్నప్పుడే రైతులకు పీఎం కిసాన్ పథకం అమౌంట్ , యూరియా ఎరువుల పంపిణీ , అలాగే ఇతర వ్యవసాయ సంబంధిత ప్రభుత్వ సంబంధిత ప్రయోజనాలు అందుబాటులోకి వస్తాయని.అందువల్ల సొంత భూమి కలిగిన ప్రతి రైతు ఈ నెల 20వ తేదీలోపు తప్పనిసరిగా చేయించుకోవాలని అధికారులు విజ్ఞప్తి చేశారు.

## జీవిత లక్ష్యంను చేరెందుకు దృఢ సాధన అవసరం

**డిప్యూటీ తహసీల్దార్ కేజియా**




**పోరుమామిళ్ల ఫిబ్రవరి 18 (నంది పత్రిక ):** ప్రభుత్వ డిగ్రీ కళాశాలనందు ప్రిన్సిపాల్ డాక్టర్ శ్యామ్యూల్ డేవిడ్ రాజ్ ఆధ్వర్యంలో, గుంతకల్లు ప్రభుత్వ డిగ్రీ కళాశాల వారి సౌజన్యంతో, పియమ్ ఉషా పథకం క్రింద విద్యార్థుల ప్రయోజనార్థం "సాయిల్ టెస్టింగ్ అండ్ అనాలసిస్ వర్క్ షాప్" రెండో రోజు ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పొరుమామిళ్ళ డిప్యూటీ తహసీల్దార్ శ్రీమతి కేజియా హాజరై విద్యార్థులకు భవితకై దిశా నిర్దేశం చేశారు. అలాగే ఈ శిక్షణ కార్యక్రమానికి మరో అతిథిగా ఎరిస్ ఆగ్రో ఏరియా మేనేజరు కిశోర్ రెడ్డి, వేణు గోపాల్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు భూసార పరీక్షల ప్రాధాన్యత, మరియు భూసార పరీక్షల వలన ఉపయోగాలు, భవిషత్తు అవకాశాలు గురించి వివరించి, కళాశాల చుట్టూపక్కల ఉన్న భూసార పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో చివరిగా ముఖ్య అతిథిగా విచ్చేసిన వారిని ప్రిన్సిపాల్ మరియు అధ్యాపక సిబ్బంది శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ ప్రకాష్ రావు, అధ్యాపకులు డాక్టర్ సులోచన, శోభన్ బాబు, డాక్టర్ సబిత, పర్వీన్, యంబడి ఈశ్వరయ్య మరియు ఇతర అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.



## రసవత్తరంగా ఎద్దుల బండ్ల పోటీలు





**ఎమ్మిగనూరు ఫిబ్రవరి 19,(నందిపత్రిక)** నందవరం మండల పరిధిలోని గురజాల గ్రామంలో ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ రామలింగేశ్వర స్వామి జాతర మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల భాగంగా ఎమ్మెల్యే బివి జయనాగేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి ఒంగోలు ఎద్దుల బండ్ల పరుగు పోటీలను నిర్వహించారు.ఈ పోటీలకు ఎమ్మెల్యే బివి జయ నాగేశ్వర రెడ్డి మొదటి బహుమతి రూ.50,116,రెండవ బహుమతి మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ మాధవరావు దేశాయ్,టిడిపి రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షులు ముగతి ఈరన్న గౌడ్, రైస్ మిల్ అసోసియేషన్ అధ్యక్షులు ఎన్ నారాయణరెడ్డి దాతలు రెండవ బహుమతి రూ.40,116,జీనియస్ గ్లోబల్ విద్యాసంస్థల అధినేత గురుజాల జి గంగాధర్ రెడ్డి దాత మూడవ బహుమతి రూ.30,116 ప్రధానం చేశారు.వివిధ ప్రాంతాల నుంచి జతల ఎద్దులను పోటీకి రైతులు తీసుకొచ్చారు.నిర్ణయించిన దూరాన్ని తక్కువ సమయంలో చేరుకున్న ఎద్దులను విజేతగా ప్రకటించారు.ఈ క్రమంలో మొదటి బహుమతి రూ 50,116,మార్కెట్ యార్డు చైర్మన్ కురువ మల్లయ్య,సొసైటీ చైర్మన్ ధర్మపురం గోపాల్ లు అందజేశారు.రెండవ బహుమతి 40,116,మూడవ బహుమతి 30,116 లకు అందజేశారు.ఈ కార్యక్రమంలో టిడిపి గ్రామ అధ్యక్షులు రాజేష్ రెడ్డి,నాయకులు శివారెడ్డి,రామకృష్ణారెడ్డి,వెంకటరామరెడ్డి, చిన్న రాముడు,బ్రహ్మానందం రెడ్డి,గజేంద్ర రెడ్డి,హాలహర్వి ప్రభుదాసు,ముగతి కొండారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఎపి పిసిసి చీఫ్ వైఎస్ షర్మిల రెడ్డికి ఘనస్వాగతం పలికిన డాక్టర్ మందుల రామకృష్ణ.



**శిరివెళ్ల (నంది పత్రిక)** జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పరిరక్షణ యాత్రలో భాగంగా శిరివెళ్ళకు వచ్చిన ఆంధ్రప్రదేశ్ పీసీసీ చీఫ్ వైయస్ షర్మిల రెడ్డికి శిరివెళ్ల కాంగ్రెస్ పార్టీ నేత డాక్టర్ మందుల రామకృష్ణ ఘన స్వాగతం పలికారు. పలువురు ప్రముఖులు నాయకులు, కార్యకర్తల ఆధ్వర్యంలో వైఎస్ షర్మిల రెడ్డికి పూల బోకే అందించి గజమాల వేసి తమ అభిమానాన్ని చాటుకున్నారు. ముందుగా గోవిందపల్లి గ్రామంలోని ఒక ఫామ్ హౌస్ కు చేరుకున్న షర్మిలా రెడ్డికి ప్రత్యేక స్వాగత తోరణాలు ఏర్పాటు చేసి విశ్రాంతి కల్పించారు. సాయంత్రం శిరివెళ్ల మండల కేంద్రంలోని రుద్రవరం టర్నింగ్ సర్కిల్ కేంద్రంలో వైఎస్ షర్మిల రెడ్డి బహిరంగ సభలో మాట్లాడారు. బహిరంగ ప్రదేశంలోని ప్రాంగణం కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలతో కిక్కిరిసిపోయింది. కాంగ్రెస్ పార్టీ జెండాలు బ్యానర్లు, శిరివెళ్లలో స్వాగత తోరణాలు రెపరెపలాడాయి. వైయస్ షర్మిల రెడ్డి గారి కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి డాక్టర్ మందుల రామకృష్ణ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.

# బద్వేల్ టీడీపీలో కీలక మార్పులు!

## ఇన్చార్జ్ మార్పుపై అధిష్టానం కసరత్తు - వరుస ఓటములతో టీడీపీ సీరియస్

**బద్వేల్ ఫిబ్రవరి 18 (నంది పత్రిక ):** ఆంధ్రప్రదేశ్‌లోని బద్వేల్ నియోజకవర్గ రాజకీయాలు ప్రస్తుతం అత్యంత ఆసక్తికరంగా మారాయి. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి కంచుకోటగా ఉన్న ఈ ప్రాంతాన్ని ఎలాగైనా దక్కించుకోవాలని అధికార తెలుగుదేశం పార్టీ వ్యూహాలు రచిస్తోంది. ఈ క్రమంలో ప్రస్తుత ఇన్చార్జ్ రితీష్ రెడ్డిని పక్కన పెట్టి, కొత్త నాయకత్వానికి బాధ్యతలు అప్పగించే యోచనలో అధిష్టానం ఉన్నట్లు తెలుస్తోంది. వరుస ఓటములతో సతమతమవుతున్న పార్టీని గట్టెక్కించేందుకు మంచూరు సూర్యనారాయణ రెడ్డి పేరును పరిశీలిస్తున్నట్లు సమాచారం. గడిచిన ఆరు ఎన్నికలుగా ఎదురవుతున్న పరాజయాలకు చెక్ పెట్టడమే లక్ష్యంగా టీడీపీ అడుగులు వేస్తోంది. రాబోయే వారం రోజుల్లో బద్వేల్ కొత్త ఇన్చార్జ్ ఎవరనే దానిపై అధికారిక ప్రకటన వెలువడే అవకాశం ఉంది.

**టీడీపీ కంచుకోటలో వైసీపీ హవా :** ఒకప్పుడు బద్వేల్ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీకి బలమైన కోటగా ఉండేది. దివంగత నేత వీరారెడ్డి హయాంలో ఇక్కడ టీడీపీ తిరుగులేని శక్తిగా వెలుగొందింది. అయితే, గత ఆరు ఎన్నికల నుంచి పరిస్థితులు పూర్తిగా మారిపోయాయి. తొలుత కాంగ్రెస్, ఆ తర్వాత వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలు ఇక్కడ పాగా వేశాయి. ముఖ్యంగా పులివెందుల తర్వాత బద్వేల్‌ను వైసీపీ తన రెండో కంచుకోటగా మార్చుకుంది. ప్రస్తుతానికి ఇక్కడ వైసీపీ ఎమ్మెల్యే ప్రాతినిధ్యం వహిస్తుండగా, టీడీపీ తన పూర్వ వైభవాన్ని చాటుకోవడానికి తీవ్రంగా శ్రమిస్తోంది.

**వరుస పరాజయాలపై అధిష్టానం సీరియస్ :** బద్వేల్ నియోజకవర్గంలో వీరారెడ్డి కుటుంబానికి టీడీపీ అధిష్టానం ఎప్పుడూ ప్రాధాన్యతనిస్తూనే వచ్చింది. ప్రస్తుత ఇన్చార్జ్ రితీష్ రెడ్డికి కూడా పార్టీ అండగా నిలిచింది. అంతేకాకుండా, ప్రస్తుత దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డికి వీరారెడ్డి కుటుంబం దగ్గరి బంధువులు కావడంతో పరోక్షంగా కొంత సానుకూలత ఉంది. అయితే, వరుసగా ఆరు పర్యాయాలు ఓటమి పాలు కావడంతో చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని నాయకత్వం ఈసారి కఠిన నిర్ణయం తీసుకునే దిశగా అడుగులు వేస్తోంది. సానుభూతి కంటే గెలుపు గుర్రాలకే ప్రాధాన్యత ఇవ్వాలని పార్టీ భావిస్తోంది.

**మంచూరు సూర్యనారాయణ రెడ్డి ఎంట్రీ :** ప్రస్తుత కడప డీసీసీబీ చైర్మన్, ప్రముఖ రైల్వే కాంట్రాక్టర్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి పేరు బద్వేల్ రాజకీయాల్లో ప్రముఖంగా వినిపిస్తోంది. గతేడాది చివరలో టీడీపీ నిర్వహించిన ఐవీఆర్ఎస్ (×ఎ=ా) సర్వేలో రితీష్ రెడ్డితో పాటు సూర్యనారాయణ రెడ్డి పేరును కూడా ప్రజల ముందుకు తీసుకెళ్లారు. ఈ సర్వేలో సూర్యనారాయణ రెడ్డి వైపు మొగ్గు కనిపించడంతో అధిష్టానం ఆయనకే ఇన్చార్జ్ బాధ్యతలు అప్పగించేందుకు దాదాపు మొగ్గు చూపినట్లు తెలుస్తోంది. ఇప్పటికే ఆయన పేరు ఖరారైందని పార్టీ శ్రేణులు చర్చించుకుంటున్నాయి.

**నేతల మధ్య పెరిగిన అంతరం :** కొత్త ఇన్చార్జ్ మార్పు వార్తలతో బద్వేల్ టీడీపీలో అంతర్గత విభేదాలు బయటపడ్డాయి. ఇన్నాళ్లూ కలిసి తిరిగిన రితీష్ రెడ్డి, సూర్యనారాయణ రెడ్డిల మధ్య ఇప్పుడు దూరం పెరిగింది. నియోజకవర్గంలో "రితీష్ రెడ్డి వర్సెస్ సూర్యనారాయణ రెడ్డి" అన్నట్లుగా వర్గ పోరు మొదలైంది. ఒక వర్గం పాత నాయకత్వాన్నే కోరుకుంటుండగా, మెజారిటీ కేడర్ మార్పును కోరుకుంటూ సూర్యనారాయణ రెడ్డి పంచన చేరుతున్నారు. దీంతో సాధారణ కార్యకర్తలు ఎటు వెళ్లాలో తెలియక అయోమయంలో పడ్డారు.

**పోటీపడి కార్యక్రమాల నిర్వహణ :** అధిష్టానం దృష్టిలో పడేందుకు ఇద్దరు నేతలు నియోజకవర్గంలో భారీగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. యువతను ఆకట్టుకోవడానికి క్రికెట్ టోర్నమెంట్లు, గ్రామాల్లో ఎడ్లబండి పోటీలు వంటివి ఏర్పాటు చేస్తున్నారు. సంక్రాంతి పండుగ నుంచి ఈ పోటీ మరింత పెరిగింది. అయితే, ఇటీవల అమరావతిలో నారా లోకేష్ నిర్వహించిన ఆత్మీయ విందుకు బద్వేల్ నుంచి ఎవరినీ ఆహ్వానించకపోవడం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశమైంది. ఇది మార్పునకు సంకేతమా లేక వ్యూహాత్మక మౌనమా అన్నది వేచి చూడాలి.

**త్వరలో అధికారిక ప్రకటన :** బద్వేల్ కొత్త ఇన్చార్జ్ నియామకంపై ఉత్కంఠ త్వరలోనే తొలగిపోనుంది. అధికారిక వర్గాల సమాచారం ప్రకారం,

మరో వారం రోజుల్లోనే టీడీపీ అధిష్టానం నుంచి స్పష్టమైన ప్రకటన రానుంది. మంచూరు సూర్యనారాయణ రెడ్డి పేరు దాదాపు ఖరారైనట్లు సమాచారం అందుతుండటంతో ఆయన అనుచరులు ఇప్పటికే సంబరాలు చేసుకునేందుకు సిద్ధమవుతున్నారు. ఈ మార్పు బద్వేల్‌లో టీడీపీకి పూర్వ వైభవం తెస్తుందా లేదా అన్నది చూడాలి.

## పాఠశాలకు మినీ రిఫ్రిజిరేటర్ అందజేసిన పూర్వ విద్యార్థులు.



**కేసముద్రం, ఫిబ్రవరి 18(నంది పత్రిక):** బుధవారం ఇంటికన్నె గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2008-09 విద్యా సంవత్సరంలో 10వ తరగతి చదివిన పూర్వ విద్యార్థులు తమతోటి మిత్రుడు మల్లూరి కుమారస్వామి జ్ఞాపకార్థంగా పాఠశాలకు మినీ రిఫ్రిజిరేటర్ ను బహుకరించారు. ఎండాకాలంలో పిల్లలకు దాహం వేస్తే చల్లని నీరు అందజేయాలనే ఉద్దేశ్యంతో అందజేసినట్లు వారు తెలిపారు. విద్యార్థుల సౌకర్యార్థం రిఫ్రిజిరేటర్ అందజేసిన పూర్వ విద్యార్థులు ఎండీ.షరీఫ్, ఎన్.వెంకన్న, శ్రీకాంత్, సిహెచ్.సునీల్, ఏ.సంపత్, బి.కుమార్, ఏ.ప్రవీణ్, భూమేష్, పి.ప్రవీణ్, ఎన్.వినోద్, రాజు, ఎం.కిషోర్, సిహెచ్.వెంకటేష్, సిహెచ్.కిషన్ లకు పాఠశాల పిల్లలు, ఉపాధ్యాయులు కృతజ్ఞతలు తెలిపారు.

## ఇంచర్ల గ్రామ సర్పంచి కీ ఘనంగా సన్మానం

### టీ డబ్ల్యూ ఆర్ఎస్ ఫర్ బాయ్స్ ప్రిన్సిపాల్ ఏ.ఝూన్సీ రాణి

### ముఖ్య అతిథిగా రీజనల్ కోఆర్డినేటర్ శ్రీ టి. హరి సింగ్



**ములుగు, జిల్లా బ్యూరో ఫిబ్రవరి 18: ( నంది పత్రిక )** ములుగు మండలం ఇంచర్ల గ్రామ సర్పంచ్ శ్రీ ముశ్నిపెల్లి కుమార్ గౌడ్ ని తెలంగాణ ప్రభుత్వ గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాల (టీ టీ డబ్ల్యూ ఆర్ఎస్ ఫర్ బాయ్స్) ఇంచర్లలో ఘనంగా సన్మానించారు. ప్రిన్సిపల్ ఏ. ఝూన్సీరాణి మేడమ్ అధ్యక్షతన జరిగిన ఈ సన్మాన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రీజనల్ కోఆర్డినేటర్ శ్రీ టి. హరి సింగ్ హాజరయ్యారు. శ్రీ టి. హరి సింగ్ చేతుల మీదుగా సర్పంచ్ కి పుష్పగుచ్ఛం అందజేసి, శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా సర్పంచ్ శ్రీ ముశ్నిపెల్లి కుమార్ గౌడ్ మాట్లాడుతూ, "రీజనల్ కోఆర్డినేటర్ , ప్రిన్సిపల్ మేడమ్, పాఠశాల ఫ్యాకల్టీలు అందరికీ కృతజ్ఞతలు తెలియజేస్తున్నారు. గ్రామ సంక్షేమానికి, విద్యా సేవలకు నా సేవలను అంగీకరించినందుకు ఆనందంగా ఉంది" అని పేర్కొన్నారు. ఇంచర్ల గ్రామంలో గ్రామీణాభివృద్ధి, విద్యా సంక్షేమ కార్యక్రమాల్లో సర్పంచ్ సేవలు ప్రశంసనీయమైనవి. అని అభినందించారు. సర్పంచిని సన్మానించిడం గ్రామ ప్రజలు ఆనందాన్ని వ్యక్తపరిచారు.

# విజయవంతంగా ముగిసిన నంది బాలోత్సవాలు.







### ప్రధమ, ద్వితీయ తృతీయ బహుమతులు...

### అతిధుల చేతుల మీదుగా బహుమతులు ప్రధానోత్సవం..

**నంద్యాల సిటీ బ్యూరో ఫిబ్రవరి 18 ( నంది పత్రిక)** విద్యార్థులలో ప్రతిభ పాటవాలను వెలికి తీసేందుకు, విద్యార్థులలోసమాజం చైతన్య స్ఫూర్తిని పెంచేందుకు నంద్యాల లో గత రెండు రోజులుగా మున్సిపల్ టౌన్ హాల్ లో జరిగిన నంది బాలోత్సవాలు విజయవంతంగా జరిగాయి.ఎంతో ఉత్సాహభరింతంగా సాగిన బాలోత్సవలలో విద్యార్థులు పెద్దఎత్తున పాల్గొన్నారు.రెండవ రోజు బుధవారం ఉదయం 10 గంటలకు ఉపన్యాసం, తెలుగులో మాట్లాడటం, క్విజ్, సెల్ఫీ, మ్యాప్ పెయింటింగ్, మెమొరీ టెస్ట్, మట్టితో బొమ్మలు, దేశ భక్తి అభ్యుదయ గీతాలు, కోలాటం, జానపద నృత్యం, పద్యం భావం వంటి కార్యక్రమాలు జరిగాయి. రెండు రోజుల పాటు వివిధ రకాలుగా 21 పోటీలు జరిగాయి. చివరిరోజు సాయంత్రం జరిగిన బహుమతుల ప్రధానోత్సవ కార్యక్రమంలో ప్రధమ, ద్వితీయ తృతీయ స్థానాల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు ముఖ్యతిధులు గా విచ్చేసిన డి సి హెచ్ సూపరింటెండెంట్ ప్రముఖ చిన్న పిల్లల వైద్య నిపుణురాలు డాక్టర్.ఓ. లలిత,లైఫ్ ఆసుపత్రి అధినేత ప్రముఖ స్త్రీ ప్రసూతి వైద్య నిపుణులు డాక్టర్. యూ. లక్ష్మి సౌజన్య, ఎం ఈ ఓ లు శివ రామ కృష్ణ,ఈ ఎన్ టీ స్పెషలిస్ట్ డాక్టర్ శ్రీకాంత్,గురురాజా విద్యాసంస్థల డైరెక్టర్ షేక్షావలి రెడ్డి, సన్ రైజ్ విద్యాసంస్థల అధినేత భాస్కర్, న్యూక్లియస్ జూనియర్ కళాశాల కరస్పాండెంట్ మురళీదర్ రెడ్డి, వెంకటేశ్వర విద్యానికేతన్ కరస్పాండెంట్ వెంకటరాముడు డాక్టర్ నాగరాజు తదితరులు చేతుల మీదుగా బహుమతులను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న డి సి హెచ్ సూపరింటెండెంట్ ప్రముఖ చిన్న పిల్లల వైద్య నిపుణురాలు డాక్టర్.ఓ. లలిత మాట్లాడుతూ పిల్లలు ఆటలు పాటలలో పాల్గొనడం ద్వారా ఆరోగ్యాంగా ఉంటారని తెలిపారు. తద్వారా బాగా చదువగలరని పేర్కొన్నారు.డాక్టర్. యూ. లక్ష్మి సౌజన్య మాట్లాడుతూ పిల్లలకు ఇలాంటి కార్యక్రమాలు చాలా అవసరమన్నారు. బాలోత్సవాల్లో పాల్గొనడం ద్వారా విద్యార్థులు కొత్త కొత్త విషయాలు తెలుసుకుంటారన్నారు.ఎం ఈ ఓ లు... మాట్లాడుతూ చదువుతోపాటు అన్ని రంగాల్లో విద్యార్థులు రానించాలన్నారు. అప్పుడే సమాజంలో దైర్యంగా బ్రతుక గలరన్నారు. సాధన చేస్తే ఏది అసాధ్యం కాదని కాబట్టి విద్యార్థులు చదువుతోపాటు పలు కార్యక్రమాల్లో పాల్గొని విజయ వంతం కావాలన్నారు. గురురాజా విద్యాసంస్థల డైరెక్టర్ షేక్షావలి రెడ్డి మాట్లాడుతూ నంది బాలోత్సవాల ను నిర్వహిస్తు విద్యార్థులలో ప్రతిభా పాటవాలను వెలికి తీయడం అభినందనీయమన్నారు.పెద్ద ఎత్తున నంది బాలోత్సవాలను నిర్వహిస్తున్న నిర్వాహకులను షేక్షావలి రెడ్డి అభినందించారు.ఈ కార్యక్రమంలో నంది విజ్ఞాన కేంద్రం కన్వీనర్ డి. మౌలాలి,నంది బాలోత్సవాల నిర్వాహకులు జి. నాగేష్, రామరాజు, గోపాల్, పి వి ప్రసాద్, కిరణ్ కుమార్, శివ, ఖాజా మొహిద్దీన్, రమణ,బి. శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

**శనిటేషన్ పై విద్యార్థులలో అవగాహన** బాలోత్సవాలలో మున్సిపల్ అధికారులు శుభ్రత పరిశుభ్రత పై విద్యార్థులకు అవగాహన కల్పించారు. అవగాహన కల్పించిన వారిలో శనిటేషన్ సూపర్ వైజర్ మురళీధర్,శనిటేషన్ఇన్స్పెక్టర్ లక్ష్మి నారాయణ తదితరులు ఉన్నారు







## వీఆర్వోలపై అధిక పని ఒత్తిడి తగదు



**పాములపాడు ఫిబ్రవరి 18 ( నంది పత్రిక )-:** ప్రభుత్వ శాఖలలో కీలకమైన రెవెన్యూ శాఖలో పనిచేసే విఆర్ఓ లపై అధిక పని ఒత్తిడిని తగ్గించాలని వీఆర్వోల సంఘం నాయకులు హుస్సేన్ సాహెబ్ అన్నారు బుధవారం తాసిల్దార్ కార్యాలయం ఎదుట విఆర్వోలు నల్ల బ్యాడ్జీలు ధరించి ధర్నా నిర్వహించి వినతి పత్రాన్ని డిప్యూటీ తాసిల్దార్ పఠాన్ బాబుకు అందించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విఆర్ఓ లపై అధిక పని ఒత్తిడి కారణంగా కొంతమంది వీఆర్వోలు మానసిక ఒత్తిడికి గురై రోడ్డు ప్రమాదాలకు గురికావడం ఆత్మహత్యలకు పాల్పడడం వంటి సంఘటనలు ఈమధ్య తరచు జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు ప్రభుత్వం వీఆర్వోలపై అధిక పని ఒత్తిడిని తగ్గించాలని వారు డిమాండ్ చేశారు ఇటీవల మృతి చెందిన కొంతమంది వీఆర్వోల మృతికి సంతాపాన్ని ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు ఈ కార్యక్రమంలో విఆర్వోలు శివన్న మూర్తుజావలి మహబూబ్ బాషా శ్రీనివాసులు మద్దిలేటి పురందరుడు మక్బుల్ భాష పాల్గొన్నారు

# భారత కార్మిక సంఘాల సమాఖ్య రాష్ట్ర జనరల్ కౌన్సిల్ గోడ పత్రికలు ఆవిష్కరణ.



**కేసముద్రం, ఫిబ్రవరి 18(నంది పత్రిక):** 2026 మార్చి 1న కేసముద్రంలో జరుగు భారత కార్మిక సంఘాల సమాఖ్య రాష్ట్ర జనరల్ కౌన్సిల్ ను జయప్రదం చేయాలని కోరుతూ బుధవారం కేసముద్రం వ్యవసాయ మార్కెట్ లో, బేరువాడ గ్రామాలలో జనరల్ కౌన్సిల్ గోడ పత్రికలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఇఫ్టు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్ కే మదార్ మాట్లాడుతూ కేంద్రంలో వరుసగా మూడవ సారి అధికారంలోకి వచ్చిన బిజెపి ప్రభుత్వం కార్మికుల హక్కుల ఎడల ద్వంద్వ వైఖరి అవలంబిస్తుందన్నారు. ఎందరో కార్మికుల ప్రాణ త్యాగాలతో సాధించుకున్న కార్మిక చట్టాలను రద్దు చేసి 4లేబర్ కోడ్ గా సవరణ చేసిందన్నారు. బ్రాహ్మణీయ హిందుత్వ భావజాలంతో కేంద్రంలో అధికారంలోకి వచ్చిన బిజెపి ప్రభుత్వం పూర్తిగా కార్పొరేట్ శక్తులకు, బడా వ్యాపారస్థులకు అనుకూలంగా కార్మిక చట్టాలను సవరణ చేసిందన్నారు. కార్మికులకు తీవ్రనష్టం కలిగించే నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ గత ఆరు సంవత్సరాలుగా భారత కార్మిక సంఘాల సమాఖ్య రాజీలేని పోరాటాలు నిర్వహిస్తుందని, దేశ కార్మికవర్గం మొత్తం గొంతెత్తి ఎన్ని పోరాటాలు చేసినా కేంద్ర ప్రభుత్వం నుండి ఎలాంటి స్పందన లేదన్నారు. కార్మికులకు తీవ్రనష్టం కలిగించే నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని, కనీసవేతన చట్టం అమలు చేయాలని, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని డిమాండ్ చేస్తూ, గత ఉద్యమాలను సమీక్షించుకుని నూతన ఉద్యమ కార్యాచరణకై భారత కార్మిక సంఘాల సమాఖ్య తెలంగాణ రాష్ట్ర జనరల్ కౌన్సిల్ ను మహబూబాబాద్ జిల్లా కేసముద్రంలో మార్చి 1న నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ జనరల్ కౌన్సిల్ లో అన్ని రంగాల కార్మికులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్మిక నాయకులతో పాటు అనుబంధ సంఘాల నాయకులు కన్నంతరెడ్డి భాస్కర్ రెడ్డి, యాకయ్య, షేక్ పెద్ద మౌలాన, బానోత్ మంగీలాల్, అశోక్ రెడ్డి, నాగేంద్ర బాబు, రాజు, రమేష్, బోడ వీరన్న, కోడెం వెంకన్న, సుధాకర్, దారం రవి, భరత్, జాటోత్ లింగ్య తదితరులు పాల్గొన్నారు.

## ఇన్నర్ విల్ సేవలు బేస్ : డాక్టర్ ప్రసాద్



**ఆళ్లగడ్డ ప్రతినిధి ఫిబ్రవరి 18 నంది పత్రిక** ఇన్నర్ వీల్ సేవలు బాగున్నాయని ప్రముఖ ఆయుర్వేదిక్ డాక్టర్ ప్రసాద్ పేర్కొన్నారు ఇన్నర్ విల్ ఆధ్వర్యంలో ఆళ్లగడ్డ ప్రజ్ఞ డిగ్రీ కాలేజీలో జరిగిన కార్యక్రమానికి ప్రముఖ ఆయుర్వేదిక్ డాక్టర్ ప్రసాద్ ఎండి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ ప్రసాద్ విద్యార్థులకు డ్రగ్ లెస్ థెరఫీ మందులు ఉపయోగించకుండా వ్యాధిని నయం చేయడం గురించి వివరించారు. అలాగే ఆక్యుప్రెస్సర్, ఆక్యుపంక్చర్, కప్పింగ్ థెరపీ, కలర్ థెరపీ,సీడ్ థెరపీ, క్లాపింగ్ థెరపీ, మాగ్నెట్ థెరపీ, మర్మ థెరపీ, లాఫింగ్ థెరపీ ల గురించి , తెలిపారు.ఆళ్లగడ్డ ఇన్నర్ వీల్ క్లబ్ సభ్యులు చేస్తున్న సేవా కార్యక్రమాల గురించి సభ్యులందరినీ ఆయన ప్రశంసించారు.ఇన్నర్ విల్ అధ్యక్ష కార్యదర్శి లు వై కవిత బైసాని ఉమామహేశ్వరి గాయత్రి దేవి ప్రజ్ఞా కాలేజీ ప్రిన్సిపాల్ హేమలత ఇన్నర్ విల్ సేవా కార్యక్రమాల గురించి వివరించారు. అనంతరం డాక్టర్ ప్రసాద్ ను ఇన్నర్ వీల్ సభ్యులు శాలువాతో పూలమాలతో సన్మానించారు .ఈ కార్యక్రమంలో ,అనసూయ, లావణ్య విద్యార్థులు పాల్గొన్నారు




## తెలుగు రాష్ట్రాల్లో కోర్టులకు బాంబు బెదిరింపులు

తెలుగు రాష్ట్రాల్లోని పలు కోర్టులకు బుధవారం బాంబు బెదిరింపులు వచ్చాయి. హైదరాబాద్‌లోని నాంపల్లి, కరీంనగర్, రాజమహేంద్రవరం, అనంతపురం కోర్టులకు ఈ బెదిరింపులు వచ్చాయి. దాంతో ఆయా కోర్టుల్లో బాంబ్, డాగ్ స్క్వాడ్ బృందాలతో పోలీసులు తనిఖీలు చేపట్టారు. తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరం కోర్టుకు ఉదయం బాంబు బెదిరింపు కాల్ వచ్చింది. దీంతో కోర్టు సిబ్బంది త్రీ టౌన్ పోలీసులకు సమాచారం అందించారు. దాంతో కోర్టు ప్రాంగణంలో బాంబు, డాగ్ స్క్వాడ్‌లతో పోలీసులు ముమ్మర తనిఖీలు చేపట్టారు. ఈ బాంబు కాల్ రావడంతో.. న్యాయవాదులు, కక్షిదారులను కోర్టు ప్రాంగణం నుంచి పోలీసులు బయటకు పంపేశారు. అలాగే ఈ కాల్ ఎక్కడి నుంచి వచ్చిందనే కోణంలో దర్యాప్తు చేస్తున్నారు. మరోవైపు కోర్టులో ఎక్కడా బాంబు ఆచూకీ లభ్యం కాలేదు. దీంతో ఈ ఫోన్ కాల్ ఆకతాయి చేసి ఉంటారని పోలీసులు భావిస్తున్నారు. మరోవైపు అనంతపురం కోర్టుకూ ఇదే తరహా ఫోన్ కాల్ వచ్చింది. ఇక తెలంగాణలో పలు కోర్టులకు ఈ-మెయిల్స్ ద్వారా బాంబు బెదిరింపులు అందాయి.

## కల్వల గ్రామ పంచాయతీలో ప్రకృతి వ్యవసాయంపై అవగాహన సదస్సు.




**కేసముద్రం, ఫిబ్రవరి 18(నంది పత్రిక):** బుధవారం కేసముద్రం మండల వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో కల్వల గ్రామ పంచాయతీ కార్యాలయంలో ప్రకృతి వ్యవసాయంపై గ్రామ వ్యవసాయ విస్తరణ అధికారి లావణ్య అధ్యక్షతన రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ప్రకృతి వ్యవసాయ మాస్టర్ ట్రైనర్ ఎస్.జయపాల్ రెడ్డి రైతులకు ప్రకృతి వ్యవసాయంలో పాటించాల్సిన పద్ధతులను వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భూమి యొక్క సహజ గుణాన్ని పెంపొందించి రసాయన ఎరువులు, పురుగు మందుల వినయోగంను తగ్గించి సహజ ఎరువులు, కషాయాల వంటి వాటిని గ్రామంలోనే తయారు చేసుకోవడం వల్ల రైతులకు తక్కువ పెట్టుబడితో పాటు భూమి మంచిగా, సారవంతంగా బాగుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి వినయ్, అశ్విని, అరుణ, గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## కేసముద్రం మున్సిపల్ వైస్ చైర్మన్ కు అభినందనలు




**కేసముద్రం, ఫిబ్రవరి 18(నంది పత్రిక):** కేసముద్రం మున్సిపల్ వైస్ చైర్మన్ గా ఎన్నికైన డా.అల్లం రమ, మండల కాంగ్రెస్ అధ్యక్షులు అల్లం నాగేశ్వర్ రావు లను బుధవారం పలువురు నాయకులు, కాంగ్రెస్ అభిమానులు వేర్వేరుగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. సీనియర్ నాయకులు బండారు దయాకర్, జిల్లా ట్రాన్స్ పోర్ట్ అథారిటీ మెంబర్ రావుల మురళి, ఎండి నవాజ్ అహ్మద్, వెలిశాల కమల్, మాజీ వార్డ్ మెంబర్ బాలు నాయక్, కాంగ్రెస్ మండల యువ నాయకులు భూక్య రాంచంద్రు నాయక్ ఆధ్వర్యంలో మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించిన గాంధీ నగర్ ఉపసర్పంచ్ భూక్య హరి, వార్డు సభ్యులు బానోత్ లాల్ సింగ్, భూక్య లక్పత్తి, భూక్య తులస్య, భూక్య బాల్సింగ్, అలాగే ఉప్పరపల్లి రోడ్డు లోని భానోత్ బిక్షపతి, కందుకూరి రవీంద్ర చారి, ఎండి సలీం, అడప మురళి, ప్రభుత్వ ఉపాధ్యాయుడు దేవ్ సింగ్ లు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కేసముద్రం మున్సిపాలిటీని అన్ని రకాలుగా అభివృద్ధి చేయాలని, ప్రభుత్వ చొరవతో మున్సిపాలిటీలోని అన్ని ప్రాంతాలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కోరారు.




## అహోబిలేసుని సన్నిధిలో తెలంగాణ దేవాదాయ శాఖ అధికారులు



**ఆళ్లగడ్డ ప్రతినిధి ఫిబ్రవరి 18, నంది పత్రిక** అహోబిలం శ్రీ లక్ష్మీ నరసింహస్వామి పారవేట మహోత్సవాన్ని పురస్కరించుకొని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ద్వారా తెలంగాణ దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆదేశాల మేరకు బుధవారం మహబూబ్ నగర్ అసిస్టెంట్ కమిషనర్ అలాగే గద్వాల్ జోగులాంబ దేవస్థానం కార్యనిర్వహణాధికారి, వేద పండితులు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తరఫున దిగువ అహోబిలంలోని 46వ పీఠాధిపతి స్వామీజీ ఆశీర్వాదం తీసుకున్నారు. అనంతరం మేల తాళాలతో దిగువ అహోబిలం శ్రీ లక్ష్మీ నరసింహస్వామినీ దర్శించుకొన్నారు. వేదపండితులు పూజలు నిర్వహించి స్వామివారి తీర్థ, ప్రసాదాలు ఆశీర్వాదం అందించారు. తిరిగి చివరి రోజు పారువేట మహోత్సవమైన రుద్రవరం లోని శ్రీ పార్వేట నరసింహస్వామి పల్లకిని దర్శించుకుని పట్టు పీతాంబర వస్త్రాలు శ్రీ జ్వాల నరసింహ స్వామికి అలాగే శ్రీ ప్రహ్లాద వరద స్వామికి తెలంగాణ రాష్ట్రం తరపున అహోబిలం దేవస్థానం సి ఎ ఒ రామానుజన్ స్వామి, అహోబిలం ప్రధాన అర్చకులు కిదాంబి వేణుగోపాల స్వామి లకు అందించి పార్వేట ఉత్సవంలో పాల్గొన్నారు.

## ఇబ్రహీంపట్నం చైర్మన్ ఎన్నికకు లైన్ క్లియర్

ఇబ్రహీంపట్నం మున్సిపల్ చైర్మన్ ఎన్నికకు లైన్ క్లియర్ అయ్యింది. మున్సిపల్ ఎన్నికపై గతంలో ఉన్న స్టేను తెలంగాణ హైకోర్టు ఎత్తివేసింది. ఈసీ, కలెక్టర్ తుది నిర్ణయం తీసుకోవాలని న్యాయస్థానం ఆదేశించింది. ఇబ్రహీంపట్నం మున్సిపల్ చైర్మన్ ఎన్నికపై బుధవారం హైకోర్టులో విచారణ జరిగింది. ఈ ఎన్నికపై రెండు రోజుల క్రితమే హైకోర్టు స్టే విధించగా.. దాన్ని ఎత్తివేస్తూ న్యాయస్థానం నిర్ణయం తీసుకుంది. మరోవైపు ఇబ్రహీంపట్నం 19వ వార్డు కౌన్సిలర్ ఆకుల యాదగిరి మిస్సింగ్‌పై హైకోర్టులో హెబియస్ కార్పస్ పిటిషన్ దాఖలైంది. దీనిపై విచారణ జరుగగా.. యాదగిరిని కోర్టు ముందు హాజరుపర్చారు ఇబ్రహీపట్నం పోలీసులు. అతడి స్టేట్‌మెంట్‌ను న్యాయస్థానం రికార్డ్ చేసింది. బీఆర్ఎస్ నేతలు తనను బలవంతంగా చీరాలకు తీసుకెళ్లి రిసార్ట్‌లో బంధించారని, ఎన్నికల ఫలితాలు వచ్చిన రోజు దాదాపు 12 గంటల పాటు హైదరాబాద్ మొత్తం తిప్పి చీరాలకు తీసుకెళ్లారని యాదగిరి స్టేట్‌మెంట్ ఇచ్చారు. ఈ క్రమంలో ఇబ్రహీంపట్నం పంచాయితీ తెలంగాణ హైకోర్టుకు చేరింది. కోర్టు ఆదేశాలతో ఇబ్రహీంపట్నం 19వ వార్డు కౌన్సిలర్ ఆకుల యాదగిరిని హైకోర్టులో హాజరుపరిచారు పోలీసులు. ఆకుల యాదగిరి కనిపించడం లేదని కుటుంబసభ్యులు.. హెబియస్ కార్పస్ పిటిషన్ దాఖలు చేశారు. యాదగిరిని హైకోర్టు ముందు హాజరుపరచాలని రెండు రోజులు క్రితం న్యాయస్థానం ఆదేశించింది. బుధవారం కౌన్సిలర్ యాదగిరిని కోర్టులో హాజరుపర్చారు పోలీసులు. దీంతో హైకోర్టు ముందు యాదగిరి స్టేట్‌మెంట్ ఇచ్చారు. ఫలితాలు వెల్లడైన తర్వాత 12 గంటలపాటు హైదరాబాద్‌లో తిప్పారని.. బలవంతంగా తనను చీరాల తీసుకెళ్లారని చెప్పారు యాదగిరి. రెండు రోజులపాటు చీరాలలోని రిసార్ట్‌లో ఉంచారని తెలిపారు. హైకోర్టు ఉత్తర్వులతో నిన్న కౌన్సిల్ మీటింగ్‌కు హాజరైనట్లు ఆకుల యాదగిరి.. కోర్టుకు తెలియజేశారు. అతని స్టేట్‌మెంట్ పూర్తి అయిన తర్వాత హైకోర్టు కీలక నిర్ణయం తీసుకుంది. ఇప్పటికే ఇబ్రహీంపట్నం చైర్మన్ ఎన్నికపై హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసిన విషయం తెలిసిందే.

## పోరుమామిళ్లలో డ్రైనేజీ పనుల్లో నాణ్యత లోపాలు కాంట్రాక్టర్‌తో క్వాలిటీ కంట్రోల్ కుమ్మక్కు? అధికారుల నిర్లక్ష్యంపై ఆగ్రహం




**పోరుమామిళ్ల ఫిబ్రవరి 18 (నంది పత్రిక):** పోరుమామిళ్ల పట్టణంలో రోడ్డు విస్తరణలో భాగంగా చేపట్టిన డ్రైనేజీ కాలువల నిర్మాణంలో తీవ్ర నాణ్యత లోపాలు వెలుగుచూస్తున్నాయని ప్రజలు, వ్యాపారస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎన్నిసార్లు పత్రిక మిత్రులు ఈ అంశంపై వార్తలు ప్రచురించినా, రెండు మూడు రోజులు మాత్రమే పనులు వేగంగా చేసి, తర్వాత మళ్లీ యథావిధిగా నిర్లక్ష్యం కొనసాగుతున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. కొన్ని చోట్ల డ్రైనేజీ కాలువలకు సైడ్‌వాళ్లు, కడ్డీలు వేయకుండానే నిర్మాణం జరగడం, సరైన మందం లేకుండా కాంక్రీట్ వేయడం, క్యూరింగ్ సక్రమంగా చేయకపోవడం వంటి లోపాలు కనిపిస్తున్నాయి. దీంతో ఈ కాలువలు ఎంతకాలం నిలుస్తాయో కూడా అర్థం కాని పరిస్థితి నెలకొంది. మరికొన్ని చోట్ల షాపు యజమానులు డబ్బులు చెల్లించకపోతే పనులు పూర్తిచేయడం లేదని, తెలిసినవారికి మాత్రం వెంటనే నిర్మాణం పూర్తిచేస్తున్నారని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. డ్రైనేజీ వెడల్పును కూడా కొన్ని ప్రాంతాల్లో తగ్గించారని స్థానికులు అంటున్నారు. కాలువల పక్కన మట్టిని అలాగే వదిలేయడంతో దుర్వాసన, దోమల బెడద పెరిగి ప్రజల ఆరోగ్యాలకు ముప్పు వాటిల్లుతోందని ఆందోళన వ్యక్తమవుతోంది. నాలుగేళ్లుగా పనులు కొనసాగుతున్నా, ఇప్పటికీ ఎప్పుడు పూర్తవుతాయో తెలియని దుస్థితి ఏర్పడిందని ప్రజలు విమర్శిస్తున్నారు. ఈ విషయమై ఆల్ ఇండియా హ్యూమన్ రైట్స్ చీఫ్ గంగన్న సెక్రటరీ ఫణి రావు మాట్లాడుతూ, కాంట్రాక్టర్‌తో క్వాలిటీ కంట్రోల్ అధికారులు కుమ్మక్కై నాణ్యతలేని పనులు చేయిస్తున్నారనే అనుమానాలు ఉన్నాయని తెలిపారు. ప్రజల ప్రాణాలతో చెలగాటమాడకుండా తక్షణమే అధికారులు స్పందించి సరైన రీతిలో రోడ్డు, డ్రైనేజీ పనులు పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆల్ ఇండియా ఉమెన్ రైట్స్ చీఫ్ గంగన్న, సెక్రటరీ సెక్రటరీ ఫణి రావు, ప్రెస్ సెక్రటరీ ప్రవీణ్, పూజిత మల్లికార్జున్ రెడ్డి కలిసి జిల్లా కలెక్టర్‌ను కోరుతూ, వెంటనే ఈ రోడ్డు పనులను తనిఖీ చేసి, బాధ్యులైన అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

## అహోబిలం నరసింహస్వామి దర్శించుకున్న టీవీఎస్ చైర్మన్ వేణు శ్రీనివాసన్



**ఆళ్లగడ్డ ప్రతినిధి ఫిబ్రవరి 18 నంది పత్రిక** ప్రముఖ శ్రీ వైష్ణవ పుణ్యక్షేత్రమైన అహోబిలంలో బుధవారం ఉదయం 10 గంటలకు టీవీఎస్ చైర్మన్ వేణు శ్రీనివాసన్ హెలికాప్టర్ ద్వారా దిగువ అహోబిలం చేరుకొని శ్రీ అహోబిలం మఠం లోని శ్రీ మాలోల స్వర్ణ నరసింహ స్వామిని దర్శించుకొని అహోబిలం 46వ పీఠాధిపతి ఆశీర్వదం చేసుకొని దిగువ అహోబిలం శ్రీ లక్ష్మీనరసింహస్వామి సన్నిధిని దర్శించుకున్నారు. అంతకుముందు అహోబిలం చేరుకున్న ఆయనకు టిడిపి యువ నాయకుడు భూమా జగత్ విఖ్యాత్ రెడ్డి ఆలయ ప్రధాన అర్చకులు కిడాంబి వేణు గోపాలన,వి ఎల్ ఎన్ రామానుజన్ టిడిపి నాయకులు పాల్గొన్నారు.



## కొలంబోకు సొంత దుడ్లతోనే వెళ్లా వైకాపా ఆరోపణలను తిప్పికొట్టిన లోకేశ్



ఇటీవల కొలంబోలో జరిగిన భారత్-పాక్ మ్యాచ్‌కు తన సొంత ఖర్చుతో వెళ్లానని ఏపీ మంత్రి నారా లోకేశ్ స్పష్టం చేశారు. ప్రభుత్వ ధనం ఖర్చు చేసి వెళ్లినట్లు వైకాపా సొంత మీడియాలో జరిగిన ప్రచారాన్ని ఆయన ఖండించారు. తనకు అంతటి దుస్థితి పట్టలేదన్నారు. ఇది పూర్తిగా తన వ్యక్తిగతమన్నారు. ఈ మేరకు 'ఎక్స్'లో పోస్ట్ చేశారు. ఫ్లైట్ టికెట్టూ నాదే! మ్యాచ్ టికెట్టూ నాదే! నా దుడ్లతో నేను మ్యాచ్ చూస్తిని.. నీ దుడ్లు ఏమైనా ఖర్చు చేస్తినా జగన్? అని లోకేశ్ తనదైన శైలిలో పేర్కొన్నారు. శాసన మండలిలో వైకాపా పక్ష నేత బొత్స సత్యనారాయణ ఆ పార్టీ సభ్యులపై పట్టు కోల్పోయారని నారా లోకేశ్ అన్నారు. అసెంబ్లీ లాబీలో మీడియాతో ఆయన చిట్‌చాట్ నిర్వహించారు. ఒకే పార్టీ నుంచి ఇద్దరు ఎమ్మెల్సీలు పరస్పర విరుద్ధంగా రెండు వాయిదా తీర్మానాలు ఇచ్చారని చెప్పారు. ఒకరు కల్తీ లడ్డూపై.. మరొకరు ఇందాపూర్ డెయిరీపై చర్చ కోరుతున్నారన్నారు. వారి కొట్లాటలో ఎవరు పైచేయి సాధిస్తారోనని తమకు ఆసక్తిగా ఉందని చెప్పారు. సభలో తమ స్ట్రాటజీ ఏంటో చూస్తారుగా అని లోకేశ్ వ్యాఖ్యానించారు.

## కందిపాటి రాము వైద్య సేవలకు రూ.3లక్షల 75 వేల ఎల్ఓసి అందించిన మార్కెట్ చైర్మన్.





**కేసముద్రం, ఫిబ్రవరి 18(నంది పత్రిక):** కల్వల గ్రామానికి చెందిన కందిపాటి రాము కిడ్నీ ఫెయిల్యూర్, ఊపిరితిత్తుల ఇన్ఫెక్షన్ తో క్రిటికల్ కండిషన్ లో హైదరాబాద్ లోని నిమ్స్ ఆసుపత్రిలో వైద్య చికిత్స పొందుతున్న విషయం తెలుసుకున్న కేసముద్రం వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ గంట సంజీవ రెడ్డి ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి ద్వారా ముఖ్యమంత్రి సహాయనిధి నుండి రూ.3లక్షల 75 వేల ఎల్ఓసి ఇప్పించారు. అత్యవసర సమయంలో ఆదుకుని మెరుగైన చికిత్స పొందేందుకు సహకరించిన మార్కెట్ చైర్మన్ కు రాము తల్లితో పాటు ఇతర కుటుంబ సభ్యులు, గ్రామస్థులు కృతజ్ఞతలు తెలిపారు.

## పశుపోషకులకు తక్కువ ధరల్లో జనరిక్ పశు ఔషధాలు

### - రాష్ట్రవ్యాప్తంగా 150 పశు ఔషధ విక్రయ కేంద్రాలు: మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు వెల్లడి



**అమరావతి, చీఫ్ బ్యూరో ఫిబ్రవరి 18: నంది పత్రిక** రాష్ట్రంలోని పశుపోషకులకు నాణ్యమైన జనరిక్ పశు ఔషధాలను తక్కువ ధరలకు అందుబాటులో ఉంచి పశుసంవర్ధక రంగాన్ని మరింత బలోపేతం చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించినట్లు వ్యవసాయ,పశుసంవర్ధక, డెయిరీ అభివృద్ధి శాఖల మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ఓ ప్రకటనలో తెలిపారు. 2024 ఎన్నికల మ్యానిఫెస్ట్ లో చెప్పిన విధంగా పశుపోశకులకు సబ్సిడీపై మందుల పంపిణీ అందచేసేలా చేసిన హామీని నేడు నేరవేర్చనున్నట్లు మంత్రి తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 150 పశు ఔషధ విక్రయ కేంద్రాలు (్రూాఎఖం)ను మొదటి దశలో ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. ఈ కేంద్రాల ద్వారా పశుపోషకులకు తక్కువ ధరలకు నాణ్యమైన జనరిక్ ఔషధాలు అందించడంతో పాటు జంతువుల చికిత్స ఖర్చులను గణనీయంగా తగ్గించగలమన్నారు. గ్రామ స్థాయి గొర్రెల పెంపక సహకార సంఘాల ద్వారా మాత్రమే ఈ కేంద్రాలు నిర్వహించబడతాయని, మహిళా సభ్యులకు ప్రాధాన్యం ఇస్తామని చెప్పారు. ఆశావహ జిల్లాల్లో ఒక్కో కేంద్రానికి రూ.1.5 లక్షల ప్రత్యేక సహాయం అందిస్తామని వెల్లడించారు. యూనిట్‌కు రూ.3.61 లక్షల వ్యయంతో మొత్తం రూ.5.41 కోట్ల ప్రాజెక్టును అమలు చేస్తున్నామని, కొనుగోలు మరియు నిల్వలపై 20 శాతం ప్రోత్సాహకం, విక్రయాలపై 20 శాతం మార్జిన్ లభిస్తుందని తెలిపారు. ూవీదీ× సమన్వయంతో నాణ్యత నియంత్రణ, సరఫరా నిర్వహణ జరుగుతుందని, ఈ కేంద్రాలు పశు వైద్యశాల ఆవరణలో నిర్వహించబడతాయని, అన్ని లావాదేవీలు ూూూ వ్యవస్థ (పాయింట్ ఆఫ్ సేల్) ద్వారా నిర్వహిస్తామని స్పష్టం చేశారు. ఈ పథకం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలు పెరిగి, పశుసంవర్ధక రంగం ఆర్థికంగా మరింత బలోపేతం అవుతుందని మంత్రి అచ్చెన్నాయుడు పేర్కొన్నారు.

## మల్లికార్జున స్వామి కళ్యాణోత్సవం, వన భోజనాల కార్యక్రమంలో పాల్గొన్న డిసిసి అధ్యక్షురాలు.




**కేసముద్రం, ఫిబ్రవరి 18(నంది పత్రిక):** కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలోని దన్నసరి గ్రామంలో బుధవారం 3వ వార్డు కౌన్సిలర్ దారావత్ కిషోర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శ్రీమల్లికార్జున స్వామి కళ్యాణోత్సవం, వన భోజనాల కార్యక్రమానికి డిసిసి అధ్యక్షురాలు డాక్టర్ ఉమా మురళీ నాయక్, కేసముద్రం మున్సిపల్ చైర్ పర్సన్ బానోత్ సునీత వెంకన్న, వైస్ చైర్మన్ డా.అల్లం రమతో పాటు హాజరై ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా డిసిసి అధ్యక్షురాలు ఉమా మురళీ నాయక్ మున్సిపల్ చైర్ పర్సన్ బానోత్ సునీత వెంకన్న, వైస్ చైర్మన్ అల్లం రమనాగేశ్వర్ రావు, 3వ వార్డు కౌన్సిలర్ ధరావత్ కిషోర్ లను శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు అల్లం నాగేశ్వర్ రావు, ఆర్ టి ఏ సభ్యులు రావుల మురళి, మార్కెట్ డైరెక్టర్ చింతకుంట్ల యాదగిరి, సారంపెల్లి మోహన్ రెడ్డి, అర్చన, విజయ, దయాకర్, దస్రు నాయక్, కొండా సురేష్ యూత్ కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## వేగంగా అదుపుతప్పి చెట్టును ఢీకొన్న కారు ప్రమాదంలో మెదక్ వ్యాపారి మృతి

మెదక్ జిల్లా కొల్చారం గ్రామ శివారులో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. అతివేగంగా వచ్చిన ఓ కారు అదుపుతప్పి రోడ్డు పక్కన ఉన్న చెట్టును ఢీకొట్టి బోల్తా పడింది. ఈ ప్రమాదంలో ఒకరు మృతిచెందగా.. మరొకరు తీవ్రంగా గాయపడ్డారు. మృతుడిని మెదక్ పట్టణానికి చెందిన వీవీ సిల్క్స్ బట్టల షాపు యజమాని వనపర్తి రోహిత్ గుప్తా (50) గా గుర్తించారు. క్షతగాత్రుడిని ఎల్లారెడ్డికి చెందిన విజయ్‌గా గుర్తించారు. వీరు విజయవాడకు వెళ్లి తిరిగొస్తుండగా ప్రమాదం జరిగినట్లు తెలుస్తోంది. యాక్సిడెంట్ గురించి సమాచారం తెలియగానే పోలీసులు ఘటనాస్థలికి వచ్చి పరిశీలించారు. క్షతగాత్రుడిని చికిత్స నిమిత్తం మెదక్ ఏరియా ఆస్పత్రికి తరలించారు.

# మహానంది క్షేత్రంలో మహా పూర్ణాహుతితో ముగిసిన మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు.





## వైభవంగా త్రిశూల స్నానం ..



మహానంది ఫిబ్రవరి 18 (నంది పత్రిక):- మహానంది క్షేత్రంలో మహా పూర్ణాహుతి రోజా అవరోహణంతో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు ఘనంగా బుధవారం ముగిశాయి. ఈవో శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో వేద పండితులు రవిశంకర్ అవధాని, ప్రధాన అర్చకులు మామిళ్ళపల్లి అర్జున శర్మ, రుత్వికులు, అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. బ్రహ్మోత్సవాల్లో చివరి రోజు దీక్షా హోమం,ఔపాసన హోమం,శేషహోమం అనంతరం

ఉత్సవ పూర్ణాహుతి ,అనంతరం కలశ ఉద్వాసన జలాలతో స్వామి అమ్మవార్లకు ఉత్సవాభిషేకం,రుద్ర గుండంలో త్రిశూలస్నానం, ధ్వజ అవరోహణం,నాకబలి కార్యక్రమాలు జరిపించారు . ఈ కార్యక్రమంలో ఏఈఓ మధు, దేవస్థానం అధికారులు సిబ్బంది, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.





# మహానందీశ్వరుని దంపతులకు వైభవంగా తెప్పోత్సవం వేడుక



మహానంది ఫిబ్రవరి 18 (నంది పత్రిక):- నూతన దంపతులైన శ్రీ కామేశ్వరి సహిత మహానందీశ్వర స్వామివార్లకు తెప్పోత్సవ వేడుక వైభవంగా నిర్వహించారు. ఈవో శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో వేదపండితులు,అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం రుద్రగుండం కోనేరులో ప్రత్యేకంగా తయారు చేసిన వేదికలో కొలువుదీర్చారు. అనంతరం ప్రత్యేక పూజలు,హారతి పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పూజాదాతలైన అవ్వరు గౌరీనాథ్,సరస్వతి దంపతులు, అవ్వరు గౌతమ్ దంపతులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ మధు, దేవస్థానం అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.



# రోడ్డు ప్రమాదంలో మా అమ్మ శోభ నాగిరెడ్డి మరణించారు : ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ

### ఆళ్లగడ్డ జాతీయ రహదారిపై ఉంది ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ

### ఆళ్లగడ్డకు వంద పడకల ఆసుపత్రి అవసరం ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ

ఆళ్లగడ్డ ప్రతినిధి ఫిబ్రవరి 18 నంది పత్రిక అసెంబ్లీ సమావేశాల్లో భాగంగా ఆళ్లగడ్డకు 100 పడకల ఆసుపత్రి గురించి ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ మాట్లాడారు బుధవారం ఆమె అసెంబ్లీలో మాట్లాడుతూ కర్నూలు చిత్తూరు జాతీయ రహదారిపై ఆళ్లగడ్డ నియోజకవర్గం సంబంధించి నాలుగు మండలాలు ఉన్నాయని జాతీయ రహదారి కావడంతో ఎక్కువగా ప్రమాదాలు జరుగుతున్నాయని ఈ సందర్భంగా ప్రమాదం జరిగిన వెంటనే సరైన వైద్య సదుపాయాలు లేకపోవడంతో చాలామంది జీవితాలు కోల్పోతున్నారని ఉదాహరణకు మా తల్లి గారైన భూమా శోభనాగిరెడ్డి రోడ్డు ప్రమాదం జరిగిందని ఆ సందర్భంలో సరైన వైద్య సదుపాయాలు లేకపోవడంతో మా తల్లి ని కోల్పోవడం జరిగిందని అలాగే మా తండ్రి భూమా నాగిరెడ్డి మరణించారని మా కుటుంబంలో జరిగినట్లు ఏ కుటుంబంలో జరగకూడదని



ఉద్దేశంతోనే ఆళ్లగడ్డకు వంద పడకల ఆసుపత్రి నిర్మించాలని కోరడం జరుగుతుందని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ తెలిపారు. ఆళ్లగడ్డ ఏరియాలో 30 పడకల హాస్పిటల్ నుంచి 50 పడకల హాస్పిటల్ చేయడం జరిగిందని, ఆళ్లగడ్డకు వంద పడకల హాస్పిటల్ చాలా అవసరమని సంబంధిత మంత్రికి ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ తెలిపారు 100 పడకల హాస్పిటల్ నిర్మించడానికి సమయం పడుతుంది అనుకుంటే ఆళ్లగడ్డకు కనీసం ట్రామా సెంటర్ ఏర్పాటు చేయాలని, ఎందుకంటే ఇటీవల ప్రమాదాలు ఆళ్లగడ్డ ఏరియాలో జరిగాయని, వైద్య పరికరాలు లేకపోవడంతో చాలామంది చనిపోవడం జరిగిందని ఇలా ఎప్పటికీ జరగకుండా ఉండాలంటే కచ్చితంగా ట్రామా సెంటర్ ఏర్పాటు చేయాలని సంబంధిత మంత్రిని కోరిన ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ సంబంధిత మంత్రి మాట్లాడుతూ ఆళ్లగడ్డలో ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ మంత్రిగా ఉన్నప్పుడు 30 పడకల నుంచి 50 పడకల హాస్పిటల్ ను సాంక్షన్ చేయడం జరిగింది, ప్రభుత్వం మారడంతో అదెలాగా ఆగిపోయి మళ్ళీ ఇప్పుడు మన ప్రభుత్వంలో 50 పడకల హాస్పిటల్ నిర్మించడం జరిగిందని, 50 పడకల నుంచి 100 పడకల హాస్పిటల్ గురించి కచ్చితంగా సీఎం చంద్రబాబు నాయుడు తో మాట్లాడి రాబోయే రోజుల్లో నిర్మిస్తామని అలాగే 100 కిలోమీటర్ల కు ఒక ట్రామా సెంటర్ ఉండాలని కచ్చితంగా ఆళ్లగడ్డకు ట్రామా సెంటర్ ను వచ్చేలాగా చూస్తామని సంబంధిత మంత్రి తెలిపారు .

# సర్పంచ్ చొరవతో ఇండ్లపై విద్యుత్ తీగల తొలగింపు



వెల్దండ ఫిబ్రవరి 18 ప్రతినిధి రామానుజన్ ఎట్టకేలకు రాష్ట్ర సర్పంచుల సంఘం ప్రధాన కార్యదర్శి ,పోతేపల్లి సర్పంచ్ తగుళ్ళ కొండల్ యాదవ్ ప్రత్యేక చొరవతో ఏళ్ల తరబడి ప్రమాదకరంగా ఇండ్లపై ఉన్న విద్యుత్ తీగలను బుధవారం విద్యుత్ శాఖ అధికారులు తొలగించారు. వెల్దండ మండలం పరిధిలోని పోతెపల్లి గ్రామంలో ప్రమాదకరంగా ఇండ్లపై ఉన్న విద్యుత్ తీగలను ప్రత్యేక చొరవ తీసుకొని దగ్గరుండి సమస్యను పరిష్కరించారు. ఏళ్ల తరబడి పెండింగ్లో ఉన్న సమస్యను నూతన సర్పంచ్ పరిష్కరించినందున గ్రామస్తులు ఆయనకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని, అభివృద్ధి విషయాలలో రాజీ పడే ప్రసక్తే లేదని చెప్పారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు మార్కండేయుడు, ఎగిరిశెట్టి శివ, ఉడుత బాలస్వామి, వావిళ్ళ కొండల్ యాదవ్ , ఉడుత శివా యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక, ధార్మిక విప్లవకారుడు శివాజీ

ఛత్రపతి శివాజీ మహారాజ్ అనగానే ఓ గొప్ప పోరాట యోధుడు గుర్తుకువస్తారు. శక్తిమంతులైన మొగలాయి రాజులను తన యుద్ధ తంత్రాలతో వణికించిన అద్వితీయమైన యుద్ధ నైపుణ్యమే గుర్తుకొస్తుంది. అయితే, ఆయన భారతీయ సామాజిక ముఖచిత్రాన్ని మార్చిన ఓ గొప్ప విప్లవకారుడిగా కూడా చరిత్రలో నిలిచిపోయారు. ఆయన పాలనలో నెలకొన్న సామాజిక సమానత్వం, రైతు సంక్షేమం, పారదర్శకతను మహాత్మా జ్యోతిబాపూలే, డా. బి.ఆర్.అంబేద్కర్ వంటి మహనీయులు అత్యంత లోతుగా విశ్లేషించారు. శివాజీ మహారాజ్‌లోని బహుముఖ ప్రజ్ఞ, సామాజిక దృక్పథం నేటికీ ఆదర్శంగా ఉంది. చరిత్రను కేవలం యుద్ధాల కోణంలో చూస్తే శివాజీ ఒక వీరుడు. సామాజిక న్యాయం కోణంలో చూస్తే ఆయన ఒక యుగపురుషుడు. అణగారిన వర్గాల ఆత్మగౌరవం, రైతుల శ్రేయస్సు కోసం ఆయన నిర్మించిన 'స్వరాజ్యం' నేటి ఆధునిక ప్రజాస్వామ్యానికి పునాది. 19వ శతాబ్దంలో శివాజీ మహారాజ్ అసలు చరిత్ర మరుగున పడిపోతున్న తరుణంలో, మహాత్మా జ్యోతిబాపూలే దానిని వెలుగులోకి తెచ్చారు. శివాజీ వారసత్వాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లడానికి మొదటిసారిగా జయంత్యుత్సవాలను నిర్వహించారు. రైతులను దోపిడీ చేసే దళారులను (జమీందార్లు) శివాజీ నిర్మూలించారు. వారికి ప్రయోజనం కలిగే విధంగా ప్రభుత్వ విధి విధానాలు రూపొందించి పాలకులకు, దుక్కి దున్నే వారికి అనుసంధానంగా నిలిచారు. రైతులకు విత్తనాలు, ఎద్దులు, రుణాలు అందించారు. కరువు సమయంలో పన్నులను నిలిపివేశారు. అలాగే వ్యవసాయ కార్మికులను, రైతులను ఏకం చేసి, భూస్వామ్య వ్యవస్థను (వతందారీ) వ్యతిరేకించి, సామాన్యుల రాజ్యాన్ని శివాజీ స్థాపించారని పూలే విశ్లేషించారు. శివాజీని ఒక ఆదర్శ పాలకుడిగా, అణగారిన వర్గాల విముక్తి ప్రదాతగా బాబాసాహెబ్ అంబేద్కర్ గౌరవించారు. అంటరానితనానికి వ్యతిరేకంగా 1927లో జరిగిన చరిత్రాత్మక మహద్ సత్యాగ్రహ వేదికపై శివాజీ చిత్రపటాన్ని ఉంచడం ద్వారా, ఈ పోరాటం శివాజీ ఆశయాల కొనసాగింపు అని అంబేద్కర్ చాటి చెప్పారు. తన 'జనతా' పత్రికలో (193040



మధ్య) అంబేద్కర్ రాసిన వ్యాసాల ప్రకారం శివాజీ సైన్యంలో కులవివక్షకు తావు లేదు. మహర్, మాంగ్ వంటి అణగారిన వర్గాలవారు సైన్యంలో, కోటల రక్షణలో కీలక బాధ్యతలు నిర్వహించారని అంబేద్కర్ ఉదాహరణలతో వివరించారు. సైన్యం కోసం కఠినమైన నైతిక నియమాలను శివాజీ ఏర్పాటు చేశారు. మహిళల పట్ల గౌరవంగా వ్యవహరించేటట్టు నిబంధనలు రూపొందించారు. అవినీతికి పాల్పడే వారిని కఠినంగా శిక్షించే వ్యవస్థను ఏర్పాటు చేశారు. రైతులపై భారం పడకుండా శివాజీ అమలుచేసే పన్నుల విధానం ఆధునిక ప్రజాస్వామ్యానికి పునాది అని అంబేద్కర్ భావించారు. అత్యంత శక్తిమంతమైన మొఘల్ సామ్రాజ్యాన్ని శివాజీ ఎదుర్కొన్న తీరు ప్రపంచ యుద్ధ చరిత్రలోనే అద్భుతం. సంఖ్యాబలం తక్కువగా ఉన్నా, భౌగోళిక పరిస్థితులను (కొండలు, అడవులు) ఆయుధాలుగా మార్చుకుని గెరిల్లా యుద్ధ తంత్రంతో మెరుపు దాడులు చేయడం ద్వారా మొఘల్ సైన్యాన్ని బెంబేలెత్తించారు. సుమారు 300 కోటలను నిర్మించి, వాటిని రక్షణ కవచాలుగా మార్చారు. మొఘలుల ఆర్థిక మూలమైన సూరత్ నగరాన్ని రెండుసార్లు ముట్టడించి, ఆ సంపదను స్వరాజ్య నిర్మాణానికి ఉపయోగించారు. విదేశీయుల ముప్పును ముందుగానే పసిగట్టిన శివాజీ, బలమైన నౌకాదళాన్ని నిర్మించి భారత తీర ప్రాంతాన్ని రక్షించారు. ప్రభుత్వాన్ని సామాన్య ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడానికి పర్షియన్ భాషకు బదులుగా మరాఠీ, సంస్కృతం వాడకాన్ని శివాజీ ప్రోత్సహించారు. శత్రువుల మహిళలను కూడా తల్లులుగా గౌరవించిన ఉన్నత సంస్కృతి శివాజీది. 1677లో శివాజీ మహారాజ్ హైదరాబాద్‌ను సందర్శించి అబుల్ హసన్ తానాషాతో సమావేశమయ్యారు. ఇది ఆయన రాజకీయ పరిణతికి నిదర్శనం. పుట్టుక కంటే ప్రతిభ ఆధారంగా వ్యక్తులను ప్రోత్సహించడం, ప్రతిభకు ఉద్యోగ అవకాశాలను అందించడం ద్వారా శివాజీ కుల అడ్డంకులను బద్దలుకొట్టారు. ఆయన పరిపాలన నిష్పాక్షికంగా, న్యాయంగా ఉండేది. మూర్తీభవించిన హిందూ ధర్మానికి, సంస్కృతికి శివాజీ మహారాజ్ ఒక గొప్ప ప్రతీక.

సామాజిక పురోగతిలో విద్య కీలక పాత్ర పోషిస్తుందని అర్థం చేసుకున్న శివాజీ అభ్యాసం, జ్ఞాన వ్యాప్తిని ప్రోత్సహించారు. విద్యా సంస్థలను స్థాపించారు, పండితులను పోషించారు, మేధో వృద్ధికి అనుకూలమైన వాతావరణాన్ని పెంపొందించారు. నిర్ణయాలు తీసుకునే ప్రక్రియలలో సమాజాల చురుకైన ప్రమేయాన్ని శివాజీ విశ్వసించారు. పాలనలో ప్రజల భాగస్వామ్యాన్ని ప్రోత్సహించారు. తద్వారా పౌరులలో యాజమాన్యం, బాధ్యతాభావాన్ని పెంపొందించారు.

# రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన కుటుంబానికి ఆర్థిక సాయం

### వెల్దండ మండల మాదిగల ఐక్యవేదిక

వెల్దండ ఫిబ్రవరి 18 ప్రతినిధి రామాంజనేయులు : నాగర్ కర్నూలు జిల్లా వెల్దండ మండల పరిధిలోని కుప్పగండ్ల గ్రామానికి చెందిన ఊర వెంకటయ్య రాగాయిపల్లి గేటు వద్ద మంగళవారం రాత్రి రోడ్డు ప్రమాదానికి గురై మరణించిన విషయం తెలిసిందే. బుధవారం వెల్దండ మండల మాదిగల ఐక్యవేదిక కమిటీ సభ్యులు మృతుని కుటుంబాన్ని పరామర్శించి అధ్యక్షులు దూళ్ళ సామేల్ ఆధ్వర్యంలో తక్షణ ఆర్థిక సహాయంగా రూ. 3 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అధైర్య పడకూడదు మాదిగల ఐక్యవేదిక తరపున అండగా ఉంటామని మనో ధైర్యాన్ని కల్పించారు. ఈ కార్యక్రమంలో తలారి జంగయ్య, ఐక్యవేదిక వ్యవస్థాపకులు కొయ్యల పుల్లయ్య, గోపాలమిత్ర బాలు, ఉపాధ్యక్షులు మంగళగిరి శ్రీను, ప్రధాన కార్యదర్శి ముంగల్ శెట్టి మల్లేష్, కార్యదర్శి శివప్రసాద్, ప్రచార కార్యదర్శి శ్రీనివాసులు, మీడియా కన్వీనర్ దండు జగన్ మరియు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 GST No:-37ACDFM5465G1Z1 EDITOR; Mahesh Babu RNI No: Aptel/2023/88162 Phone No 9849499960,9059696959 Email id: Nandi patrika @gmail.com